Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.


వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 157 Issue No :157 | శుక్రవారం Friday | ఫిబ్రవరి 6, 2026 6 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు

# మేమే చెల్లిస్తాం



### ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

- సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ ఉండదని కీలక హామీ
- వైసీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా చెల్లిస్తామని భరోసా
- పరుగెత్తే నీటిని నిలిపి భూగర్భ జలాలు పెంచాలని సంఘాలకు సూచన
- ప్రత్యామ్నాయ పంటలతో రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను నీటి వినియోగదారుల సంఘాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించే బాధ్యత తమదేనని ఆయన కీలక హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలో నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నీటి భద్రత అందరికీ అవసరం కానీ, దాని సంరక్షణపై చాలా మందికి శ్రద్ధ లేదు. పరుగెత్తే నీటిని నిలపాలి, నడిచే నీటిని జలాశయంగా మార్చాలి. అప్పుడే భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది" అని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 40 జీవనదుల నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాటే వినిపించదని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న రాష్ట్రాన్ని, ఇప్పుడు రైతులకు అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తున్నామని తెలిపారు. సాగునీటి సంఘాలకు నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగిస్తున్నందున, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత వాటిపైనే ఉందని సీఎం దిశానిర్దేశం చేశారు.

2 పేజీలో..



# హై అలర్ట్

- చెన్నైలో 1,500 కాకులు మృతి...
- చెన్నైలో బర్డ్ ఫ్లూ కలకలం
- మరణించిన కాకుల్లో ఏవియన్ ఇన్ ఫ్లుయెంజా ఉన్నట్లు నిర్ధారించిన ల్యాబ్
- తమిళనాడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం
- చనిపోయిన పక్షులను తాకవద్దంటూ ప్రజలకు అధికారుల హెచ్చరిక
- కేరళ, బీహార్‌లలోనూ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు

2 పేజీలో..



## లొంగిపోయిన 12మంది
# మావోయిస్టులు

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో గురువారం 12మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిపై రూ. 46లక్షల రివార్డు ఉన్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరోకి చెందిన ఎనిమిది మంది మహిళలు సహా 12మంది కేడర్ సభ్యులు ఇక్కడి సీనియర్ పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయారని బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. వారిలో డివిజనల్ కమిటీ సభ్యుడు మరియు కటేకళ్యాణ్ ఏరియా కమిటీ ఇన్‌చార్జ్ సోమదు మడ్కం (42), వివిధ యూనిట్లకు చెందిన పార్టీ సభ్యులు హుంగి కుంజమ్(19), పయకి కుంజమ్(22)లు ఒక్కొక్కరిపై రూ.8లక్షల రివార్డు ప్రకటించారని అన్నారు. మరోముగ్గురు కేడర్లకు ఒక్కొక్కరికీ రూ.5లక్షలు, ఒక కేడర్‌కు రూ.2 లక్షలు, ఐదుగురు కేడర్లకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున రివార్డు ప్రకటించారని చెప్పారు. ఎకె-47 రైఫిల్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్, 250 జిలెటిన్ స్టిక్స్, 400డిటోనేటర్స్, గన్ పౌడర్ నింపిన ఒక ప్లాస్టిక్ డ్రమ్, కార్డెక్స్ వైర్ బండిల్‌ను అప్పగించారని ఆ అధికారి తెలిపారు.



# మేఘాలయ బొగ్గు గనిలో పేలుడు

**నలుగురు కార్మికులు మృతి**

షిల్లాంగ్ : మేఘాలయలోని తూర్పు జైంటియా హిల్స్ జిల్లాలోని ఒక గ్రామంలో అక్రమంగా తవ్వుతున్న బొగ్గుగనిలో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఒకరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటన థాంగ్స్కు ప్రాంతంలో జరిగినట్లు పోలీసు సూపరింటెండెంట్ వికాశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులురాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళంను రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టమని కోరారు.

- మిగతా 2లో..

# జగన్ సిద్ధమా?

- రాయలసీమకు ఎవరు ఏం చేశారో అసెంబ్లీలో చర్చ పెట్టేందుకు సిద్ధం
- దమ్ముంటే 11వ తేదీ 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి
- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకే వైసీపీ దొంగ దీక్షలు
- ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : గత ఐదేళ్లు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. రాయలసీమకు మీ ప్రభుత్వంలో మీరు చేసింది, మా ప్రభుత్వంలో మేం ఏం చేశామో చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే వైసీపీ నేతలు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

2 పేజీలో..



- రైతులకు గిట్టుబాటు ధర...
- కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు హర్షం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి పామాయిల్ రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు

## పామాయిల్‌కు తెలంగాణకన్నా ఏపీలోనే
# అధిక ధర

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : పామాయిల్ పంట సాగు చరిత్రలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అధిక ధర లభించడం రాష్ట్ర రైతుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ చారిత్రాత్మక పరిణామానికి కారణమైన కూటమి ప్రభుత్వ నిర్ణయాల పట్ల పామాయిల్ రైతులు, పామాయిల్ అసోసియేషన్ సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



ఇతర సంప్రదాయ పంటల నుంచి పామాయిల్ సాగు వైపు రైతులు పెద్ద సంఖ్యలో మొగ్గుచూపుతున్నారని, కూటమి ప్రభుత్వ విధానాల వల్ల తొలిసారి పామాయిల్ రైతులు నిజమైన సంతృప్తిని పొందుతున్నారని రైతులు ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా సరైన సమయంలో ఉన్నతమైన గిట్టుబాటు ధరను ప్రకటించడం వల్ల రైతులకు ఆర్థిక భరోసా కలిగిందని,

2 లో..

# సిట్ స్పష్టం చేసినా చంద్రబాబు దుష్ప్రచారమే


### టీటీడీ చైర్మన్‌గా ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు

- స్వామివారి ముందు ప్రమాణానికైనా, సత్యశోధన పరీక్షకైనా సిద్ధమే
- నెయ్యి వ్యవహారంపై చంద్రబాబువన్నీ అబద్ధాలే
- నిజానిజాలు తేల్చాలంటూ సుప్రీంకోర్టుకు వెళ్లింది నేనే
- సీబీఐ సిట్ నివేదికతో అడ్డంగా దొరికిన చంద్రబాబు
- అందుకే మరో కమిటీ పేరుతో రాజకీయ కుట్రకు తెర
- టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

న్యూఢిల్లీ : లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారంతో సీఎం చంద్రబాబు కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని వైయస్సార్‌సీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. సీబీఐ ఆధ్వర్యంలోని సిట్, నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వులు లేవని ఛార్జి షీట్ దాఖలు చేసినా.. ఇంకా దుష్ప్రచారం చేస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. టీటీడీలో తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని.. దీనిపై స్వామి వారి ముందు ప్రమాణం చేయడంతో పాటు, సత్యశోధన పరీక్షకూ సిద్ధమేనని సవాల్ చేశారు. ఎన్‌డీడీబీ రిపోర్టు సహా సీబీఐ కూడా నెయ్యిలో జంతు కొవ్వులు లేవని నివేదికిచ్చినా.. దీనిపై విచారణకు మరో కమిటీ ఏర్పాటు చేయడం రాజకీయ కుట్రేనని ఆయన తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"

వివరాలు 2లో..





## ప్రధాని స్పందన లేకుండానే ధన్యవాద తీర్మానం
# ఆమోదం

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ స్పందన లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ గురువారం ఆమోదించింది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్షాల సవరణలను తిరస్కరించి .. ధన్యవాద తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టారు. జనవరి 28న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానాన్ని స్పీకర్ చదివి వినిపించారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాలు చేపడుతుండగా.. మూజువాణి ఓటుతో తీర్మానాన్ని ఆమోదించారు. ప్రతిపక్ష సభ్యులు 'అసాధారణ రీతిలో నిరసన' తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని 'కచ్చితమైన సమాచారం' ఉన్నందున బుధవారం ప్రధాని మోడీని సభకు రావద్దని సూచించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## రాయలసీమ లిఫ్టును
# పూర్తి చేయాల్సిందే

### ప్రాజెక్టును ఆపేస్తే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం

- రాయలసీమ భవిష్యత్తును అంధకారం చేసే కుట్రలను ఎండగడతాం
- ప్రాజెక్టు ఆవశ్యకతను గ్రామగ్రామాన ప్రతిఒక్కరికీ తెలియజేస్తాం
- కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం
- ప్రభుత్వం దిగిరాకపోతే రాయలసీమలో టీడీపీ సమాధి కావడం తథ్యం
- వైయస్సార్సీపీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి, నందికొట్కూరు : సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ లిఫ్టు పూర్తి చేసేదాకా పోరాటం ఆపకుండా ఉధృతం చేస్తామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే రాయలసీమలో తెలుగుదేశం పార్టీ సమాధి కావడం తథ్యమని వైయస్సార్సీపీ రాయలసీమ నాయకులు హెచ్చరించారు. నందికొట్కూరులో నిర్వహించిన చలో పోతిరెడ్డిపాడు సభ ప్రారంభం మాత్రమేనని.. రాబోయే సభ కడపలో ఉంటుందని స్పష్టం చేశారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోనూ సభలు నిర్వహించి ప్రతి గ్రామంలోనూ ప్రజలకు అవగాహన కల్పిస్తామని వివరించారు. వైయస్సార్సీపీ పిలుపుతో చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి ప్రజా, రైతు సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.



2 లో

ప్రజాభూమి

శుక్రవారం, ఫిబ్రవరి 6, 2026



# సంపాదకీయం

## మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?



నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పొరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

## పామాయిల్‌కు తెలంగాణకన్నా ఏపీలోనే అధిక ధర

పామాయిల్ సాగు విస్తరణ వల్ల రాష్ట్రంలో క్రాప్ డైవర్సిఫికేషన్ విజయవం తంగా అమలవుతోందని రైతులు పేర్కొన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా పామాయిల్ సాగు రైతులకు భరోసాగా మారిందన్నారు. అలాగే సాగు వ్యయాన్ని తగ్గించేలా డ్రిప్ పరికరాలపై సబ్సిడీని సరైన సమయంలో అందించడం ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయమని ప్రశంసించారు. పంట దిగుబడి వచ్చిన వెంటనే సరైన సమయంలో గిట్టుబాటు ధరను కల్పించడం వల్ల మార్కెట్ ఒడిదుడుకులకు భయపడాల్సిన అవసరం లేకుండా రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని తీసుకుంటున్న నిర్ణయాలు పామాయిల్ సాగుకు కొత్త దిశను చూపుతున్నాయని రైతులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఈ దూరదృష్టి గల నిర్ణయాలతో రానున్న రోజుల్లో పామాయిల్ సాగు మరింత విస్తరిస్తుందని, రాష్ట్రం ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలిచిన, సీఎం చంద్రబాబు సారథ్యంలో, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

**రైతులకు రికార్డు ధర... మెట్రిక్ టన్నుకు రూ. 20,680 : మంత్రి అచ్చెన్నాయుడు :** 2025-26 ఆయిల్ ఇయర్ (నూనె సంవత్సరం) కు గాను 20.01% ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (రాజు=) ను ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మన రాష్ట్ర పామ్ ఆయిల్ రైతులకు మెట్రిక్ టన్నుకు రూ. 20,680/- ధర లభించిందని, జనవరి నెలకు గాను తెలంగాణ రాష్ట్ర పామ్ ఆయిల్ రైతులకు మెట్రిక్ టన్నుకు రూ.20,456/- లు లభించగా, మన రైతులకు రూ. 20,680/- ల ధర లభించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తెలంగాణ కన్నా మన రైతులకు మెట్రిక్ టన్నుకు రూ. 224/- అదనంగా లభించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే తొలి స్థానంలో ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తూ, లాభదాయక పంటగా మలుస్తున్నారని అన్నారు. 2024--25 నూనె సంవత్సరానికి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల వల్ల ఆయిల్ పామ్ రైతులకు మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత పదేళ్లలోనే అత్యధికమని మంత్రి వెల్లడించారు. ఈ ధరలతో రైతుల్లో విశ్వాసం పెరిగి ఆయిల్ పామ్ సాగుపై సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 24,535 హెక్టార్లలో కొత్త ఆయిల్ పామ్ తోటల విస్తరణ సాధించామని, ఇది గత దశాబ్దంలోనే రికార్డుగా నిలిచిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.181.28 కోట్ల నిధులు విడుదల చేసి, రూ.137.28 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. జాతీయ నూనె గింజల మిషన్ కింద రైతులకు ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, పరికరాలపై భారీ రాయితీలు అందిస్తూ ఆయిల్ పామ్‌ను రాష్ట్రంలో భవిష్యత్తు పంటగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## సిట్ స్పష్టం చేసినా చంద్రబాబు దుష్ప్రచారమే

లడ్డూ ప్రసాదంలో ఆవునెయ్యికి బదులు జంతుకొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు అత్యంత దారుణంగా కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బ తీశారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆరోపణల మీద సీబీఐతో విచారణ జరిపించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాం. దీంతో కోర్టు సైతం ప్రసాదం అంశం కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కాబట్టి.. విచారణ పూర్తయ్యే వరకు ఎవ్వరూ దీనిపై వ్యాఖ్యానించవద్దని చెప్పడంతో పాటు.. ముఖ్యమంత్రి స్దానంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న చంద్రబాబు ఈ రకమైన వ్యాఖ్యానాలు చేయడం సరి కాదని తప్పు బట్టింది.

2024లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. నెయ్యి నాణ్యతా పరీక్ష నిర్వహించిన 4 ట్యాంకర్లలో జంతుకొవ్వు ఉందా? లేదా? ఉంటే దాన్ని లడ్డూ ప్రసాదం తయారీలో వాడారా? లేదా? అన్నదానిపై సమగ్రంగా దర్యాప్తు చేయమని ఆదేశించారు. తిరుమల లడ్డూల తయారీలో వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని స్వయంగా సీఎం చంద్రబాబు ఆరోపించిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టును ఆశ్రయించాం. కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సీబీఐ సిట్, దర్యాప్తు కూడా పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఆ రిపోర్టు ప్రకారం లడ్డూ ప్రసాదానికి వాడిన నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వులు కలవలేదని చెప్పింది. కానీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో మరలా అవే మాటలు మాట్లాడింది. సుప్రీంకోర్టు ఒకవైపు కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బ తీయొద్దని చెప్పినా.. సీబీఐ ఛార్జిషీట్‌లో సైతం జంతు కొవ్వులు కలవలేదని స్పష్టం చేసినా, కూటమి ప్రభుత్వ పెద్దలు, మంత్రులు భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా గడిచిన పది రోజులుగా దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. అంతే కాకుండా వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జంతుకొవ్వు కలిపిన కల్తీ నెయ్యి వాడి ఇన్ని లక్షల లడ్డూలు తయారు చేశారు. ఇన్ని కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సిట్ జంతుకొవ్వు లేదని చెప్పిన తర్వాత కూడా కేవలం వైయస్సార్సీపీపై దుష్ప్రచారం చేయాలన్న కుట్రతోనే ఆ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ముమ్మాటికీ ప్రభుత్వ పెద్దల కుట్రే. కేబినెట్ సమావేశం పూర్తైన తర్వాత వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌తో పాటు, నా ఫోటో పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తాజా కేబినెట్ సమావేశం తర్వాత కూడా మంత్రులు మాట్లాడుతూ.. 2024లో ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక ప్రకారమే చంద్రబాబు అలా మాట్లాడారని వక్రీకరిస్తున్నారు. నెయ్యి ట్యాంకర్లు సరఫరా చేసింది కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే. రిపోర్టు కూడా కూటమి ప్రభుత్వంలోనే వచ్చింది. 2014--19 వరకు ఉన్న నెయ్యి సరఫరాకు సంబంధించిన టెండర్ నిబంధనలను సడలించారని చెబుతున్నారు. దానికి కారణం 2019లో మా హయాంలో నెయ్యి సరఫరాకు అనుకున్న మేరకు స్పందన రాకపోవడంతో అధికారులు 2017లో నియమించిన నిపుణుల కమిటీ సూచనల మేరకు నిబంధనలు సడలించారు. అయినప్పటికీ నెయ్యి నాణ్యతలో రాజీ లేకుండా చేయడం జరిగింది.

అయితే దాని వల్లే భోలే బాబా వంటి కంపెనీలు వచ్చాయని మంత్రులు ఆరోపిస్తున్నారు. కానీ, నిజానికి ఆ నిబంధనలు సడలించిన తర్వాత కొత్తగా ఏ కంపెనీ రాలేదు. గతంలో చాలా కాలం నుంచి ఉన్నవే. నిపుణులు కమిటీ ఇచ్చిన రిపోర్టుల ప్రకారం నెయ్యి సరఫరాకు చిన్న కంపెనీలు కూడా వస్తున్నాయి. వాళ్లు పాలలో ఫ్యాట్ తీసి నెయ్యి తయారు చేసి అమ్ముతారు. అలాంటి స్టార్టప్ కంపెనీలకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. అది కూడా మా మీద నెపం పెట్టారు. మీకు వేరే దురుద్దేశాలు ఉన్నాయి కాబట్టే మీరు నిబంధనల మార్పు చేశారన్న ఆరోపణ నిరాధారం. నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడకుండా మరింత ఎక్కువ మందికి అవకాశం కల్పించాం. అదే విధంగా టీటీడీ బోర్డులో కొంతమందికి కల్తీ వ్యవహారంతో నాకు సంబంధం ఉందని ఆరోపిస్తున్నారు. దీనిపై గతంలోనే ను నేను స్పష్టం చేశాను. టీటీడీ పర్చేజింగ్‌తో సహా, ఏ కాంట్రాక్టుకు సంబంధించి కూడా అవినీతికి పాల్పడలేదు. దీనిపై నేను సాక్షాత్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఎలాంటి సత్యశోధన పరీక్షకైనా సిద్ధమే.

ఇంకా నా మీద అలాంటి ఆరోపణలు చేస్తే దానిపై న్యాయపరంగా పోరాటం చేస్తాం. చిన్నప్పన్న నా పీఏ అని చెబుతున్నారు. చిన్న అప్పన్న 2014--18 వరకే నా పీఏగా పని చేశాడు. ఆ తర్వాత ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్‌గా పని చేశాడు. ఆ తర్వాత మరికొంత మంది ఎంపీల దగ్గర పీఏగా పని చేశాడని తెలిసింది. సిట్ అధికారులు నాతో సహా భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని విచారించి, మా ప్రమేయం లేదని స్పష్టంగా చెప్పారు. దీంతో మరలా ప్రభుత్వం మరో విచారణ కమిటీ వేయాలని నిర్ణయించింది. అంటే కేవలం కుట్రపూరితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఇన్‌వాల్వ్ చేసి, వారిని దోషులుగా నిలబెట్టి.. మా పార్టీపై రాజకీయ కుట్రకు పాల్పడుతున్నారనడానికి ఇదే నిదర్శనమని "వైవీ సుబ్బారెడ్డి తేల్చి చెప్పారు.

## హై అలర్ట్

**చెన్నై :** చెన్నైలో 1,500కు పైగా కాకులు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇది బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఇన్ ఫ్లుయెంజా) కారణంగానే అని నిర్ధారణ కావడంతో నగరాన్ని హై అలర్ట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగి, వ్యాధి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇటీవలి రోజుల్లో నగరంలోని అడయార్, గాంధీ నగర్, పల్లికరనై, వేలచ్చేరి, ఈస్ట్ కోస్ట్ రోడ్, ఓల్డ్ మహాబలిపురం రోడ్ వంటి పలు ప్రాంతాల్లో కాకులు పెద్ద సంఖ్యలో చనిపోయి కనిపించాయి.

సమాచారం అందుకున్న కాంచీపురం యానిమల్ డిసీజ్ ఇన్వెస్టిగేషన్ బృందం గత నెలలో మరణించిన కాకుల నుంచి శాంపిళ్లను సేకరించి భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ డిసీజ్ కంట్రోల్‌కు పంపింది. పరీక్షల అనంతరం కాకుల మృతికి బర్డ్ ఫ్లూనే కారణమని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ వైరస్ ఇతర జంతువులకు, అరుదుగా మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉండటంతో కేంద్ర పశువైద్య పరిశోధన సంస్థ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. నిఘాను పెంచాలని, ప్రభావిత ప్రాంతాల్లో పక్షుల కదలికలపై ఆంక్షలు విధించాలని సూచించింది. పశు సంవర్ధక శాఖ కూడా ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. ఎక్కడైనా పక్షులు చనిపోయి కనిపిస్తే వెంటనే అధికారులకు తెలపాలని కోరింది. చనిపోయిన పక్షులను నేరుగా చేతులతో తాకవద్దని, వాటి కళేబరాలను కనీసం 8 అడుగుల లోతైన గొయ్యి తీసి పూడ్చివేయాలని హెచ్చరించింది. ప్రజలు భయాందోళనలకు గురికావద్దని, భద్రతా మార్గదర్శకాలను పాటిస్తే సరిపోతుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. చెన్నైలోని పౌల్ట్రీ ఫారాలు, పక్షులు నివసించే ప్రాంతాల్లో నిఘా పెంచారు. ఇదిలా ఉండగా, కేరళ, బీహార్ రాష్ట్రాల్లోనూ బర్డ్ ఫ్లూ కేసులు నమోదైనట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

## మేఘాలయ బొగ్గు గనిలో పేలుడు

అయితే విపత్తు దళం సంఘటనా స్థలానికి చేరుకోలేదని వికాశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ బొగ్గు గనిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్న సమయంలోనే పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు అభిప్రాయపడ్డారు. కాగా, పర్యావరణ భద్రత దృష్ట్యా 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ మేఘాలయలో అక్రమ గనుల తవ్వకంపై నిషేధం విధించింది. అయినప్పటికీ ఆ రాష్ట్రంలో బొగ్గు గనుల్లో అక్రమ తవ్వకాలు జరుగుతూనే ఉండడం గమనార్హం.

## ప్రధాని స్పందన లేకుండానే ధన్యవాద తీర్మానం ఆమోదం

అనంతరం గురువారం సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రపతి ప్రసం గంపై ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో ప్రధాని మోదీ బుధవారం స్పందించాల్సి వుం ది. సాయంత్రం 5గంటలకు కార్యకలా పాలు ప్రారంభమైన అనంతరం సభను నిర్వహిం చడానికి అనుమతించాలని చైర్‌పర్సన్ సంధ్యా రాయ్ ఎంపిలకు విజ్ఞప్తి చేశారు. కానీ నిరస నలు కొనసాగుతుండటంతో ప్రసంగం వాయిదా పడింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన మహిళా ఎంపిలు బ్యానర్లు ప్రదర్శించారు. కాంగ్రెస్ మాజీ ప్రధానులపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే వ్యాఖ్యలను ఖండిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు.

## వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం

నీటి పన్నులు వసూలు చేసుకుని, ఆ నిధులతో కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చని సూచించారు. రాష్ట్రంలో 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సరైన సమయంలో నీరందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, భూగర్భ జలాల పెంపు, కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణలో సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ లిఫ్టును పూర్తి చేయాల్సిందే

పార్టీ సీనియర్ నాయకులంతా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బహిరంగ సభను ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు సభకు పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాలని చూశారని నాయకులు మండిపడ్డారు. అప్పటికప్పుడు సందేశాలు పంపినా రాయలసీమ జిల్లాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారని చెప్పారు. కేవలం 12 గంటల సమయమే ఉన్నా సభకు చకచకా ఏర్పాట్లు చేసిన నంద్యాల జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పార్టీ యుజజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దారా సుధీర్ లను నాయకులు అభినందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీఎం చంద్రబాబు చేసుకున్న చీకటి ఒప్పందంలో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతలను నిర్దాక్షిణ్యంగా ఆపేసి ఈ ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ అనుమతులు లేవనే సాకుతో ఇన్నాళ్లు రాయలసీమకి సంజీవని లాంటి ఈ ప్రాజెక్టును పక్కన పెట్టినందుకు చంద్రబాబుని భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. ఆయన ఎప్పుడు సీఎంగా ఉన్నా రాయలసీమ ప్రాంతానికి అన్యాయమే జరుగుతోందని, ఈ ప్రాంతంలో పుట్టి ఈ ప్రాంతం నుంచి గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నా.. రాయలసీమకు నిత్యం అన్యాయమే చేస్తున్న చంద్రబాబుకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రాజెక్టును పెండింగ్ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేదంటే వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజా రైతు సంఘాల వారు భారీగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సందర్భంగాసజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ" రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఇప్పటికైనా మొదలుపెట్టి పూర్తిచేయకపోతే ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ సమాధి కావడం ఖాయం.

వైయస్సార్సీపీ హయాలోనే పనులు 80 శాతం పూర్తయినా మిగతా పెండింగ్ పనులు పూర్తి చేయకుండా ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవని సాకుచూపుతూ 20 నెలలుగా పక్కనపెట్టేశారు. 20 శాతం పెండింగ్ పనులు పూర్తి చేసి రాయలసీమ లిఫ్టును అందుబాటులోకి తెచ్చే అవకాశం చంద్రబాబుకి దక్కినా పట్టించుకోలేదు. అయితే రేవంత్‌రెడ్డి మాటలతో అసలు వాస్తవం వెలుగులోకి వచ్చింది. తాను చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ లిఫ్టును ఆపేయించానని తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటించడం మాత్రమే కాకుండా అసమరమైతే తన మాటలపై అన్ని పార్టీల నాయకులతో నిజనిర్ధారణ కమిటీకి కూడా సిద్ధమని ప్రకటించాడు. ఇదంతా జరిగి నెలరోజులు పూర్తయినా చంద్రబాబు దానికి సమాధానం చెప్పుకోవడం కానీ లేదా ఆయన మాటలు నిజం కాదని చెప్పడం కానీ చేయలేదు. అసలు ప్రాజెక్టే దండగని టీడీపీ నాయకులతో ప్రచారం చేయిస్తున్నాడు. చంద్రబాబు మరీ దిగజారిపోయి 20 టీఎంసీల కోసం ఎందుకంత పాకులాట అని మాట్లాడుతున్నాడంటే రైతుల సమస్యలపై ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా ఓటుకు కోట్లు కేసుకు భయపడి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాడు. ఆయన సీఎంగా ఉండగా పక్క రాష్ట్రాలు యథేచ్ఛగా అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తూ మనకు దక్కాల్సిన నీటిని తోడేస్తున్నాయి. 40 ఏళ్ల కిందట వైయస్సార్ చేసిన పాదయాత్ర, నిరాహార దీక్ష ఫలితంగానే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకి బీజం పడింది. రాయలసీమ, నెల్లూరుకి వెళ్లే ప్రతి నీటి చుక్క మీద కూడా వైయస్సార్, వైయస్ జగన్‌ల పేరు ఉంటుంది. నీళ్లు, రైతు, వ్యవసాయం ఎక్కడ బాగున్నా రాష్ట్రమంతా బాగుంటుంది. ఈ ఆలోచన ఉంది కాబట్టే వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు సాగునీటి రంగం మీద ప్రత్యేకంగా దృష్టిసారించి ప్రాజెక్టులను పరుగులు పెట్టించారు. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచడమే కాకుండా పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ని కూడా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే.. 2014-19 మధ్య సీఎంగా ఉన్న చంద్రబాబు ఆ పనులను పూర్తి చేయలేదు. 2019లో వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిగా వాడకంలోకి తెచ్చారు. పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి ఇక్కడి నుంచే నాంది పలకాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైయస్ జగన్ చేసిన మేలు ప్రతి ఇంటికీ తెలియాలి. పూర్తయ్యే దశలో ఉన్న ప్రాజెక్టును ఆపేయడం అంటే మహాపాపమే. దీనికి చంద్రబాబు మూల్యం చెల్లించుకోకతప్పదు. చంద్రబాబు ప్రాజెక్టులు మొదలుపెట్టి కమీషన్లు తీసుకుంటాడే కానీ దేన్నీ పూర్తిచేయడు. ఈ ప్రజా ఉద్యమంలో కలిసొచ్చే పార్టీలతో వెళ్లి ఉద్యమిస్తాం. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైయస్ జగన్‌మ సీఎం కావడం తథ్యం. ఈ ప్రాజెక్టును ఖచ్చితంగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని"సజ్జల అన్నారు.

## జగన్ సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.

గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో పెడితే... అందులో కనీసం రూ.2 వేల కోట్లు కూడా రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదు. వర్షాభావం తక్కువగా ఉన్న రాయలసీమలో చంద్రబాబు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కు శ్రీకారం చుడితే... రైతులకు ఎంతో ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ ను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశాడు.

**రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆగింది జగన్ హయాంలోనే:** రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆగిపోయింది. ఇదే విషయాన్ని జగన్ స్నేహితుడు, తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు స్వయంగా చెప్పారు. బీఆర్ఎస్ కేసులు వేసి రాయలసీమ లిఫ్ట్ ఆపేశామని... దానిపై జగన్ ఎందుకు స్పందించడం లేదు. తన హయాంలో ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు నాలుగేళ్లు అధికారంలో ఉన్నా కూడా ఎందుకు జగన్ పట్టించుకోలేదు. ఎందుకు ఎన్జీటీలో ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేయలేదు. అధికారం పోయిన రెండేళ్లకు జగన్ కు రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు గుర్తొచ్చింది. ప్రధాని మోదీని అనేక సార్లు ఢిల్లీలో కలిసి ఎందుకు రాయలసీమ లిఫ్ట్ పై మాట్లాడలేదు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించి ఏ రంగాన్ని పట్టించుకుండా నేడు దీక్షలు చేస్తామంటే ప్రజలు నమ్మరు జగన్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నాడు కర్నూలులో జగన్ దీక్ష చేశాడు. అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రారంభోత్సవానికి వెళ్లి కేసీఆర్ ఇంట్లో బిర్యానీలు తిని వచ్చాడు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకం జగన్‌కు గుర్తుకు రాలేదు. కేసీఆర్ ను రాయలసీమ లిఫ్ట్ కు ఎందుకు ఒప్పించలేకపోయావు?. నేడు అధికారం కోల్పోయి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు దీక్షల పేరుతో డ్రామాలకు తెరతీశారు. రాయలసీమ పేరుతో వైఎస్ఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది. ఆ సొమ్ముతోనే సాక్షి పత్రికా, ఛానెల్ పెట్టారు, ప్యాలెస్ లు కట్టుకున్నారు. జగన్ రాజకీయం ఆస్తులు సంపాదించుకోవడం కోసమే తప్పితే రాయలసీమ ప్రజల కోసం, రాయలసీమ రైతుల కోసం కాదు. అధికారంలో ఉంటే ఒకలా అధికారం లేకపోతే మరోలా డ్రామాలు ఆడుటం జగన్ కే చెల్లింది.

**ముచ్చుమర్రితో 798 అడుగుల నుంచే నీటిని తీసుకోవచ్చు :** సీఎం చంద్రబాబు సారథ్యంలో 2017 లోనే ముచ్చుమర్రి వద్ద 13 పంపులతో నీటిని తరలించేలా ప్రాజెక్టును నిర్మించాం. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 798 అడుగుల నుంచి నీటిని తీసుకునే వెసులుబాటు ఉంది. ముచ్చుమర్రి ద్వారా కేసీ కెనాల్ కు లింకు చేసి తద్వారా తెలుగు గంగ, హెచ్ఎన్ఎస్ఎస్, ఎస్ఆర్ఎస్బీ, హంద్రీనీవాకు నీటిని తరలించే అవకాశం ఉంది. కేవలం చంద్రబాబుకు పేరు వస్తుందనే అక్కసుతోనే జగన్ రాయలసీమ లిఫ్ట్ పేరుతో అనుమతులు లేకున్నా, అనుమతులు రావని తెలిసినా పనులు మొదలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్జీటీ ఫైన్ విధించేలా పనులు చేశారు. కనీస అవగాహన లేకుండా రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.990 కోట్ల మట్టి పనులు చేసుకొని బిల్లులు చెల్లించుకున్నారు. నిజంగా రాయలసీమకు నీరు ఇవ్వాలనే చిత్తశుద్ధి జగన్ కు ఉంటే ఎందుకు హంద్రీనీవా కాలువ విస్తరణ చేయలేదు? ఎందుకు అలగనూరు, గోరుకల్లు, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 60 మంది ప్రాణాలు పోయినా జగన్ పట్టించుకోలేదు. మూడేళ్లు అన్నమయ్య ప్రాజెక్టుకు అతీగతి లేదు.

**ఈ 18 నెలల్లో రాయలసీమకు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు :** రాయలసీమలో వలసలు నివారించి పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు పనిచేస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈ 18 నెలల పాలన. రూ.5 వేల కోట్ల అభివృద్ధి పనులు కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడల్లో పనులు జరుగుతున్నాయి. 18 నెలల్లో రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమలోని నాలుగు జిల్లాలకు వచ్చాయి. 2.5 లక్షల ఉద్యోగాలు ఈ పెట్టుబడుల ద్వారా రాబోతున్నాయి. దేశంలోనే అనంతపురంను హర్టికల్చర్ హబ్ నిలబెట్టిన ఘనత చంద్రబాబుది. 18 నెలల్లోనే రూ.8 వేల కోట్లు రాయలసీమ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. హంద్రీనీవాకు రూ.3,870 కోట్లు ఖర్చు చేశాం. రికార్డ్ టైంలో 190 రోజుల్లోనే 40 టీఎంసీల నీటిని కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు తరలించాం. రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు, డ్యామ్‌లు, చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయి. నేడు కూడా 360 టీఎంసీల నీరు నిల్వ ఉంచాం. జగన్ రెడ్డి రాయలసీమకు ద్రోహం చేస్తే... చంద్రబాబు న్యాయం చేస్తున్నాం. గోరుకల్లు, అలగనూరు, శ్రీశైలం ప్రాజెక్టుల మరమ్మతులకు కూడా జగన్ నిధులు ఇవ్వలేదు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.320 కోట్లు ఈ ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇచ్చింది. రాయలసీమపై మాట్లాడే హక్కు జగన్ కు లేదు. రాయలసీమకు ద్రోహం చేశారు కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పారు. 52 ఎమ్మెల్యే సీట్లల్లో కేవలం 7 సీట్లు ఇచ్చి మీకు బుద్ధి చెప్పారు. అయినా మీ బుద్ధి ఇంకా మారలేదు. రాయలసీమను హర్టికల్చర్ హబ్ గా, డ్రోన్ హబ్ గా కూటమి ప్రభుత్వంలో తీర్చిద్దిదుతున్నాం. కరువు కాటకాలకు, వలసలకు నిలయమైన రాయలసీమలో నేడు అభివృద్ధి సిరులు కురుస్తున్నాయి.

**జగన్‌కు దమ్ముంటే 11 తేదీన 11 మందితో అసెంబ్లీకి రావాలి :** జగన్ నిజంగా రాయలసీమ వాడే అయితే రాయలసీమ అభివృద్ధిపై సాగునీటి ప్రాజెక్టులకు చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. దమ్ముంటే జగన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చకు రావాలి మేం సిద్ధం. ఈ నెల 11వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలతో రండి. చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు వాస్తవాలు ఏమిటో కూడా తెలుస్తాయని మంత్రి జనార్దన్ రెడ్డి అన్నారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ❖ మంత్రి కందుల దుర్గేష్
- ❖ అమరావతిలో ఘనంగా జరిగిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో పాల్గొన్న గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్
- ❖ పడకేసిన నీటిపారుదల రంగానికి సీఎం చంద్రబాబు జవజీవాలు అందించారని వెల్లడి
- ❖ నదుల అనుసంధానంతోనే రాష్ట్ర సస్యశ్యామలం అవుతుందని తెలిపిన మంత్రి దుర్గేష్



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రైతాంగ శ్రేయస్సే ధ్యేయంగా నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర పర్యాటక మంత్రి, గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. గురువారం అమరావతి పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖపై కనీస అవగాహన లేని మంత్రులను చూశామని, నేడు 24 గంటలు కష్టపడే మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో నీటిపారుదల శాఖ పరుగులు పెడుతోందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో 'సోమవారం-పోలవరం' కార్యక్రమం ద్వారా ప్రాజెక్టును పరుగులు పెట్టించిన చంద్రబాబునాయుడు, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి తీరాలన్న పట్టుదలతో ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం నీటిపారుదల వ్యవస్థను గాడిలో పెట్టి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ పూర్తి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలను సుసంపన్నం చేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నదుల అనుసంధానం వల్లే నేడు అనంతపురం జిల్లా కోనసీమను మించిన ప్రగతిని సాధిస్తోందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం అందిస్తూ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా నీటి సరఫరా రంగంలో విశేషమైన ప్రగతిని సాధిస్తున్నారని కొనియా డారు. అనివార్య కారణాల వల్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సభకు రాలేకపోయారని, వారి ప్రతినిధిగా తాను హాజరైనట్లు తెలిపారు.తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ కొట్టుకుపోయినప్పుడు సీఎం చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించి, మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్‌లను పంపించి కేవలం 5 రోజుల్లోనే సమస్యను పరిష్కరించడం అసామాన్యమని కొనియాడారు. 786 కిలోమీటర్ల పొడవైన హంద్రీనీవా కాలువను బాగు చేసే పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 6,047 నీటి సంఘాలు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలు అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నీటి యాజమాన్య నిర్వహణ, చెరువులు నింపడం, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం ప్రకారం పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ మాధవ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నీటి సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట

- చదువు సొంతమైతే స్వప్నాలు సాకారమే
- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ముఖ్యమంత్రి దార్శనికత అయిన స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాల సాధనకు, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని.. చదువు సొంతమైతే స్వప్నాలు సాకారమవుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ అర్బన్ పరిధిలోని కొత్తపేటలో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం సాయంత్రం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలతో ముచ్చటించి, చాలా సరళంగా విద్య ఒంటబట్టేలా అమలుచేస్తున్న బోధనా పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వయోజనులైన దాదాపు 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘ మహిళలను కూడా గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ప్రత్యేక తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతోంద న్నారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, మెప్మా, పంచాయతీరాజ్, మునిసిపల్ వంటి సమన్వయ శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమం అమలవుతోందన్నారు. అక్షరాస్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ చొరవకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరి సమష్టి కృషి కలిస్తే అక్షరాంధ్ర నుంచి స్వర్ణాంధ్రకు నిజమైన వెలుగుబాట సాధ్యమవుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## ఉపాధికి మెడికల్ డిగ్రీ కోర్సులు ఎంతో కీలకం

**-శాంతా విద్యాసంస్థల ప్రొఫెసర్ పవన్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలో మెడికల్ అనుబంధ కోర్సులు ఎంపిక చేసుకుంటే తక్షణ ఉపాధితో పాటు వైద్యరంగంలో స్థిరమైన భవిష్యత్తు సాధ్యమని శాంతా విద్యాసంస్థల కార్డియా కేర్ ప్రొఫెసర్ పవన్ తెలిపారు. గురువారం శాంతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని సువర్ణ భారతి, ఐకాన్, ఎల్.ఆర్.జి జూనియర్ కళాశాలల్లో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మెడికల్ డిగ్రీ కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కళాశాల్లో జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పవన్ మాట్లాడుతూ, విద్యార్థులు డాక్టర్ కావాలనే లక్ష్యంతో బైపీసీ తీసుకుని ఎంతో కష్టపడి నీట్ పరీక్షకు సిద్ధమవుతారని, అయితే ర్యాంకులు ఆశించిన విధంగా రాకపోతే మెడికల్ సీటు సాధ్యం కాక నిరుత్సాహానికి గురవుతారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆశలు వదిలేయాల్సిన అవసరం లేదన్నారు. డిగ్రీ స్థాయిలో అందుబాటులో ఉన్న పలు మెడికల్ కోర్సులను ఆయన వివరించారు. బీఎస్సీ నర్సింగ్, కార్డియాక్ కేర్ టెక్నాలజీ, బి.ఫార్మసీ, అనస్థీషియా టెక్నాలజీ, రేడియాలజీ, ఆప్తమాలజీ, ఎక్స్-రే టెక్నాలజీ, ఎం.ఎల్.టి (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), ఫిజియోథెరపీ వంటి కోర్సులు పూర్తి చేసిన వారికి ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, కార్పొరేట్ హెల్త్ సెక్టార్‌లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా వైద్య సేవల రంగంలో పనిచేస్తున్నామనే గౌరవం కూడా దక్కుతుందని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మంచి అవకాశమయ్యే మార్గమని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ సారథ్యంలో రాజీవ్ గాంధీ విశ్వవిద్యాలయం అనుమతులతో పెరేసంద్ర (హిందూపురం సమీపంలో) శాంతా విద్యాసంస్థలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన వారికి అవసరమైన పలు మెడికల్ కోర్సులు ఒకే వేదికపై అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఈ అవకాశాలను వినియోగించుకుని తమ వైద్య రంగ కలలను నిజం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ లు సాయి, బిందు, బృందా తదితరులు పాల్గొన్నారు.





# స్వీయ రక్షణ విద్యపై దృష్టి సారించాలి.. నేర్చుకోవాలి

**-వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థినులు తమ స్వీయ రక్షణ కోసం రక్షణ విధానాలు నేర్చుకోవడం ద్వారా తమని తాము ఆపద సమయాల్లో రక్షించుకోవచ్చని వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు అన్నారు. పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలలో గత మూడు మాసాలుగా ఇస్తున్న స్వీయ రక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ మహిళలు, విద్యార్థినులకు వారి ఆపద సమయాల్లో ధైర్యంగా సమస్యలు ఎదుర్కొవడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. చైన్ స్నాచింగ్, లైంగిక దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో పట్టు సాంధిచవచ్చని వెల్లడించారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రగతి మాట్లాడుతూ, కరాటే శిక్షకులు రామచంద్ర సహకారంతో గత నాలుగేళ్ళుగా సుమారు 50 70 మందికి పైగా స్వీయ రక్షణలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పి.ఎం.ఉషా పథకం క్రింద రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ సహకారంతో ఈ సంవత్సరం శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు లక్ష్మి సామ్రాజ్యం మాట్లాడుతూ, తమ అకాడమీ తరఫున రెండు తెలుగు రాష్ట్రాలలోను అనేక స్వీయరక్షణ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమని, పాఠశాలలు, కళాశాలల్లో స్వీయ రక్షణపై అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన విద్యార్థినులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేసులు, ఐ.క్యు .ఎ.సి. కో-ఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, పి.ఎం. ఉషా కో-ఆర్డినేటర్ డా. శ్రీధర్, అధ్యాపకులు ఎల్. ఆర్. రమేష్, భోజప్ప, డా. రవి నాయక్, డా. సరస్వతి, అమరేష్, అనూష, వ్యాయామ అధ్యాపకురాలు ఆశా, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల భద్రత మరియు రక్షణే మా ప్రథమ ప్రాధాన్యత

## ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డి

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడలోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ ( సమగ్రశిక్ష ) కార్యాలయంలో పాఠశాలల భద్రత రక్షణ అంశంపై ఈరోజు రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఎస్.సి.ఇ.ఆర్.టి (SCERT) డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సమగ్ర వికాసాన్ని పెంపొందించాలన్నారు. పాఠశాల వాతావరణం ఆనందదాయకంగా సురక్షితంగా ఉన్నప్పుడే పిల్లలు ఉత్సాహంగా చదువుకోగలరని, జాతీయ విద్యా విధానం (NEP) 2020 ప్రకారం, గ్రామీణ ప్రాంత విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, చిన్న పొరపాట్లు కూడా పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.ముఖ్యమైన అంశాలుచట్టాల అమలు పాఠశాల భద్రతా చట్టం 2016, విద్యా హక్కు చట్టం (RTE) 2009లను పటిష్టంగా అమలు చేయాలి.

బోధనా పద్ధతులు విద్యార్థుల కోసం అకడమిక్ క్యాలెండర్లు, వర్క్ షీట్లు, నో-బ్యాగ్ డేస్ (No-Bag Days), హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాలు పాఠశాల భవనాల పటిష్టత, విద్యుత్ సౌకర్యాల తనిఖీ, మరియు పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి.సామాజిక స్పృహ విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పోక్సో (POCSO) చట్టం, బాల్య వివాహాల నిరోధం, మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కల్పించాలి.యూనిసెఫ్ ప్రతినిధులు జెలాలెం బిర్హాను తప్పెసె, డానిష్ అజీజ్ మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో విద్యార్థులపై ఎటువంటి శారీరక, మానసిక వేధింపులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

పాఠశాలల బయట విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పర్యవేక్షించాలని, ఇందులో గ్రామ పంచాయతీలు, ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విజయవాడ ఏసీపీ డి. ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే విధానం చట్టంలో లేదని, అపరిచితుల నుంచి వచ్చే డిజిటల్ కాల్స్ పట్ల భయపడకూడదని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల కేసుల్లో మైనర్ల సమ్మతి అనేది చట్టపరంగా చెల్లదని, నేరస్థులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాల భద్రతా నోడల్ అధికారిణి వి. విజయ దుర్గతో పాటు యూనిసెఫ్, మహిళా శిశు సంక్షేమ శాఖ, అగ్నిమాపక శాఖ, ఆహార భద్రత విభాగం ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.




# మహిళలు పారిశ్రామికంగా రైజ్ కావాలి

- ఆర్థిక స్వావలంబనకు ఈ కేంద్రంతో దిశానిర్దేశం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సమాజ సమగ్రాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ముఖ్యంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగినప్పుడు ఆర్థిక స్వావలంబనతో పాటు కుటుంబ, సమాజ ప్రగతి వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్ర ప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్)ను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. మహిళలను ఆర్థిక సాధికారత దిశగా నడిపించేందుకు ఏర్పాటుచేసిన ఈ కేంద్ర కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని ఆసక్తి ఉన్న మహిళలకు కూడా అవసరమైన శిక్షణ ఇచ్చి పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు ద్వారా తమతో పాటు మరో పదిమందికి ఉపాధి ఇవ్వగలిగే స్థాయికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలు పారిశ్రామిక రంగంలోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా స్థానిక వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని అన్నారు. దీనివల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ దిశగా ప్రభుత్వం మహిళలకు బలమైన చేయూతనందిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు రుణ సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ సహాయం వంటి అనేక ప్రయోజనాలను కల్పిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచార రావు, సీపీవో వై.శ్రీలత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేట ర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా బార్ల కేటాయింపు

- అత్యంత పారదర్శకంగా ప్రక్రియ
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యక్ష పరిశీలన
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఆంధ్రప్రదేశ్ నూతన మద్యం పాలసీ (2025-28) ప్రకారం జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లాటరీ ద్వారా బార్ల కేటాయింపు జరుగుతోందని ప్రొహిబి షన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు తెలిపారు.గురువారం జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బార్ల కేటాయింపునకు లాటరీ ప్రక్రియ జరిగింది. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి ప్రత్యక్ష పరిశీల నలో ఈ ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో మిగిలిపోయిన 55 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజా గా 21 బార్లను లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. విజయవాడ మునిసి పల్ కార్పొ రేషన్‌తో పాటు కొండపల్లి, తిరువూరు మునిసిపాలిటీల పరిధిలోని ఈ బార్లకు నాలుగు లేదా అంతకంటే ఎక్కువగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న వాటికి దరఖాస్తుదారుల సమక్షంలో ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో లాటరీ ద్వారా బార్ల ను కేటాయించినట్లు టి.శ్రీనివాసరావు వివరించారు.కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్‌వీ రామశివ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.


## నిధుల మంజూరుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోండి

**ఉద్యోగుల బకాయిలపై అసెంబ్లీలో చర్చించండి**

**ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్యలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్.టి.ఆర్. జిల్లా తరపున వినతి పత్రం అందజేత**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న రాష్ట్ర రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా అందాల్సిన బకాయిలపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులతో కలిసి విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలను గురువారం స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వలేని పక్షంలో ప్రభుత్వం "బాకీకి భూమి" ప్రతిపాదనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సి.పి.ఎస్. రద్దు చేసి ఓ.పి.ఎస్. పునరుద్ధరించాలన్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపాలన్నారు. తాము అధికారంలోకి వస్తే సి.పి.ఎస్. / జి.పి.ఎస్.లను సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం ఒక సంవత్సర కాలంలో చూపుతామన్న అధికార పక్ష పార్టీల ఎన్నికల హామీని ప్రస్తుత శాసనసభ / శాసన మండలి వేదికగా 2026- 2027 ఆర్థిక సంవత్సరానికి చేసే బడ్జెట్ ప్రతిపాదనలో ప్రభుత్వం స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సంఘం డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యేలను కలిసి వారిలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.కిశోర్ కుమార్, ఇబ్రహీం, బ్రహ్మేశ్వర రావు, జోజి బాబు, పి.వి.రామారావు, మహిళా విభాగం రాష్ట్ర కోశాధికారి కె.ఇందిరా దేవి, ఎన్.టి.ఆర్. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వై.రేణుక, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్. సుధా శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 6, ఫిబ్రవరి 2026

## మెప్మా పీడీగా ఎం.రాజబాబు.





ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పెదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఎం. రాజబాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో గురు వారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ పెదరిక నిర్మూలన సంస్థ ద్వారా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. రాజాబాబు విజయవాడలోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో ఆడిట్ మేనేజర్ గా పనిచేస్తూ ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పెదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఎం. రాజబాబు నియమితులయ్యారు.

## 15 రోజుల్లో అడవిపాలెం -మేడపాడు రహదారి నిర్మాణం పూర్తి

–ఆర్ అండ్ బి డి ఈ రమణ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవి పాలెం గ్రామం నుంచి మేడపాడు గ్రామం వరకు నిర్మిస్తున్న రహదారి నిర్మాణాలు 15 రోజుల్లో పూర్తవుతాయని ఆర్ అండ్ బి పాలకొల్లు సబ్ డివిజన్ డి ఈ బీవీ రమణ తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో రాకపోకలు చేపట్టడానికి అనుమతించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐదు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ఈ రహదారి1.65 కిలోమీటర్లు సిమెంట్ రహదారి, మూడు కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నాణ్యత పరంగా నిర్మాణాలు చేపట్టే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డి ఈ రమణ వివరించారు. ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణించే విధంగా రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు డి ఈ రమణ తెలిపారు.

## సర్వేలో నమోదు చేయించుకోకుంటే ప్రభుత్వ పథకాలకు అనర్హులే

–మున్సిపల్ కమిషనర్ విజయ సారథి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



ప్రస్తుతం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి కుటుంబానికి ప్రత్యేకమైన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ( సమీకృత కుటుంబ సర్వే ) నిర్వహిస్తోందని ఆ సర్వేలో ప్రతి కుటుంబం వారి వివరాలను వెల్లడించి నమోదు చేయించుకోవాలని పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ బి విజయ సారధి వెల్లడించారు. ఈ సర్వేలో నమోదు కాబడని కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు పొందెందుకు అనర్హులవుతారని ఆయన తెలిపారు. పాలకొల్లు పట్టణంలో 20 వేల కుటుంబాలు ఉన్నాయని, ఇంతవరకు 6,600 కుటుంబాలు సర్వేలో నమోదయ్యారని తెలిపారు. వారం రోజుల్లో పాలకొల్లు పట్టణంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తవుతుందని తెలిపారు. పట్టణంలో 14 సచివాలయంల సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారని, వారు ఇంటికి వచ్చినప్పుడు పూర్తి వివరాలు సిబ్బందికి తెలియజేసీ సహకరించాలని కమిషనర్ విజయ సారధి పట్టణ ప్రజలను కోరారు.

## పీఎన్‌జీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో మేఘా గ్యాస్ ఆధ్వర్యంలో పెట్రోలియం నేచురల్ గ్యాస్ డ్రైవ్--2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పీఎన్‌జీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పైపెడ్ నేచురల్ గ్యాస్ వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మేఘా గ్యాస్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్యాస్ వినియోగంలో పారదర్శకత, భద్రతతో పాటు వినియోగదారులకు సౌకర్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఎండీ శ్రీ ద్వారకా తిరుమల రావు పదవీ విరమణ అభినందన సభ..

ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆర్టీసీలో ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ద్వారకా తిరుమల రావు పదవీ విరమణ అభినందన సభ శనివారం విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై ఉద్యోగ విరమణ చేస్తున్న ఎండీ ద్వారకా తిరుమల రావు ఆర్టీసీకి చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అనంతరం ద్వారకా తిరుమల రావుని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. నీతి నిజాయితీతో ఇంతకాలం వారు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు.. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో గడపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

ఫిబ్రవరి 17 నుండి 24వ తేదీ వరకు

# నులిపురుగులు నివారణ మాత్రల పంపిణీ

- జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది పిల్లలకు అల్బెన్డాజోల్ పంపిణీ
- ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం.. నులి పురుగులు నిర్మూలిద్దాం.
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- నులిపురుగులు మాత్రల పంపిణీ కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణ లో భాగంగా ఈనెల 17 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని 1 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవ సందర్భంగా నులిపురుగులు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ మందు పంపిణి కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది 1 నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి ఈనెల 17 నుండి 24 వ తేదీ వరకుక్ అల్బెండజోల్ నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం 4, 08, 012 అల్బెన్డాజోల్ టాబ్లెట్స్ సిద్ధం చేయడం జరిగిందన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాలకు, ఇతర సంస్థలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం, మురుగు చేతుల ద్వారా లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల వీటి సంక్రమణ వల్ల అనారోగ్యంకి గురవుతారని పేర్కొన్నారు. ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీరథ, కడుపు నొప్పి,



వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. అల్బెండో జోల్ మాత్రల తో వీటికి చెక్ పెట్టి ఆరోగ్యం గా ఉండవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటిని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పరీక్షించాలన్నారు. 1-2 సం.రంల వయస్సు గల వారికి 200 గ్రాముల మోతాదు, 2-19 సం.రం. వయస్సు గల వారికి 400 గ్రాముల మోతాదు వేసుకోవాలన్నారు. మాత్రలను సురక్షితమైన త్రాగునీటితో మాత్రమే వేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలోని 2221 అంగన్వాడీ కేంద్రాలలో 70 వేల 625 మంది పిల్లలలకు, 2404 పాఠశాలల్లోని 2,55,207 మంది,184 కళాశాలల్లోని 46,281 విద్యార్థులకు, 1760 మంది చిన్నపిల్లలకు మొత్తం 3 లక్షల 73 వేల 873 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మాత్రలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు నలిపురుగు మాత్రలు వేయించి వారి ఆరోగ్యం పరిరక్షించాలని ఆమె తెలిపారు. దీనిపై అవగాహన పెంచడానికి చర్యలు తీసుతీసుకునేలా కృషి చేయాలన్నారు. నులిపురుగులు వేసిన తరవాత ఏదైనా చిన్నపాటి ఆరోగ్యసమస్యలు ఎదురైతే ఆందోళన చెందకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేలా తల్లితండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. పి .జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం ఆఫీసరు నరేంద్రకృష్ణ, జెడ్పి సిఇఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, , ఐసిడిఎస్ పిడి శారద, ఎస్. వెంకటకృష్ణ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి రామ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ కేటగిరిలో
## 7 మద్యం బార్లు (2026-28) లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపులు

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో నిర్వహించిన లాటరీ ప్రక్రియ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లాలో కేటాయించిన 7 మద్యం బార్లుకు 28 ధరఖాస్తులు రాగా బార్లు కేటాయింపులు పక్రియను అర్జీదారులు సమక్షంలో అత్యంత పారదర్శ కంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు.జిల్లా కలెక్టరేటు గౌతమీ సమా వేశ మందిరంలో గురువారం ఏలూరు జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆధ్వర్యంలో రాష్టం ప్రభుత్వం కేటాయించిన 7 మద్యం బార్లుకు 28 ధరఖాస్తులు రాగా బార్లు కేటాయింపులు పక్రియను అర్జీదారులు సమక్షంలో నిబంధన మేరకు పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు




కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో 6 బార్లు, జంగారెడ్డిగూడెం ప్రోహిబిషన్ ఔ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో 1 బారు మొత్తం 7 బార్లకు 28 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2026-28 మూడు సంవత్సరాలకు సంబంధించి బార్ల కేటాయింపులకు లాటరీ ప్రక్రియ ధరఖాస్తుదారులు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ నియమ, నిబంధనలు మేరకు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలో లాటరీ పద్ధతిలో 7 బార్లును దక్కించుకున్న వారి జాబితా 1,బసు సాంబశివరావు 2, ఎరకల నాగ వెంకట కామాక్షి 3, సుంకర శ్రీదేవి 4, తల్లూరి శివ రామారావు 5, ఎర్రగోగు భాను ప్రకాష్ 6, ఆరేపల్లి సంతోష్ కుమార్ 7, మద్దుల జగదీశ్వర వేణుగోపాల్ లు ఉన్నారు.లాటరీ నిర్వహణ ప్రక్రియలో జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనరు బి.శ్రీలత, జిల్లా ప్రోహిబిషన్ ఔ ఎక్సైజ్ అధికారి ఏ.ఆవులయ్య, ఎక్సైజ్ శాఖ సిఐలు జి.శ్రీకృష్ణ ధనరాజు, కె.శ్రీనుబాబు, ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు, సిబ్బంది, బార్లు దరఖాస్తుదారులు , తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి పనులపై ఎంపీడీవో తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిధిలోని అడవినెక్కలం గొల్లగూడెం గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో బి. భార్గవి సందర్శించి పన్నుల వసూళ్లు, సిబ్బంది హాజరు, వాట్సాప్ పాలన, డోర్ టు డోర్ చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, ఐవిఆర్ఎస్ నివేదికలు, బస్టాండ్ ఆక్రమణల అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్లు 62.2 శాతంగా, ఐవిఆర్ఎస్ నివేదిక 63.5 శాతంగా నమోదైనట్లు అధికారులు వివరించారు. బస్టాండ్ పరిసరాల్లో ఆక్రమణలు తొలగించి పరిశుభ్రత చర్యలు మరింత బలోపేతం చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.ఆర్.ఐ. కళాశాలలో ఎంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్ ప్రారంభం

### విద్యార్థుల్లో పరిశోధన, ఇన్నోవేషన్ దృక్పథం పెంపే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్.ఆర్.ఐ. ఇంజినీరింగ్ కళాశాలలో అకాడమీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్‌ను ప్రముఖ శాస్త్రవేత్త, మాజీ ఐజీకార్ డైరెక్టర్ డా. బి. వెంకట్రామన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేషన్, ఔట్ ఆఫ్ బాక్స్ ఆలోచనలతో పరిశోధనలు చేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డా. ఎన్. కిషోర్ నాథ్ మాట్లాడుతూ స్పేస్ రంగంలో భారత్ అగ్రస్థాయికి చేరేందుకు యువ ఇంజినీర్లు ముందుకు రావాలని తెలిపారు. మరో శాస్త్రవేత్త డా. ఐ.వి. మురళీకృష్ణ, ఏపీఎస్‌సీహెచ్ఈ వైస్



చైర్మన్ డా. విజయభాస్కర్‌లు అకడమిక్స్‌లో రీసెర్చ్, ఇన్నోవేషన్ కీలకమని పేర్కొన్నారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విద్యార్థులు ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్లు, హాకథాన్‌లలో పాల్గొని ప్రతిభ చాటగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ట్రస్ట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో రాకెట్ తయారీ, లాంచింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించి ప్రయోగాత్మక లాంచింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సి. నాగభాస్కర్, సీఈఓ ఎం. తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ డా. జి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### సమీక్ష సమావేశం తీర్మానం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పచ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 12.2.2026 నుండి 16.2. 2026 వరకు జరగబోవు మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా ది.5.2.2026 మహాశివరాత్రి సందర్భంగా పాలకొల్లు తాసిల్దార్ కార్యాలయం నందు ఆర్డీవో ఆదేశాల మేరకు మహాశివరాత్రి పై కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసినారు. ఈ మీటింగ్ నందు పాలకొల్లు తాసిల్దర్ వివిధ డిపార్ట్మెంట్ అధికా



రులకు సూచనలు చేస్తూ భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగ కుండా వారికి సౌకర్యంగా ఉండేటట్టు తొందరగా దర్శనం చేసుకునేటట్టు ఫ్యూ లైన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ వారికి ఫైర్ డిపార్ట్మెంట్ వారికి మున్సిపల్ శాఖ వారికి అందరికీ కూడా భక్తులకు ఇబ్బంది కలువకుండా వారికి మెడిసిన్స్ గాని క్యూ లైన్స్ లో ఆటంకం లేకుండా పోలీస్ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విద్యుత్తు అలంకరణలపై విద్యుత్తు డిపార్ట్మెంట్ వారిని ఎప్పటికప్పుడు పరిరక్షించవలసిందిగా తగు సూచనలు చేస్తున్నారు.

శానిటేషన్ విషయంలో గాని భక్తులకు ఉచిత ప్రసాదము అరేంజ్ చేసినప్పుడు వారికి ఏ ఇబ్బంది తలెత్తకుండా దేవస్థానం వారికి తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ పార్థసారథి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిని కుమార్,డిప్యూటీ ఎంపీడీఓ పద్మాజీరావు,హెల్త్ ఆఫీసర్ గుడాల హరి బాబు,ఫైర్ డిపార్ట్మెంట్ రాజ్ కుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ ఎస్ కె బాబ్జి,ఎల్ శ్రీనివాస్ రావు,శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు మరియు ఆలయ ధర్మకర్తలు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో
## సామూహిక ఎలుకల నివారణ.


వ్యవసాయ అధికారి అశోక్.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



కాజులూరు మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవ సాయ అధికారి వి.అశోక్ తెలియజేశారు.ఈమేరకు ఆయన గురువారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీ పై ఇచ్చే బ్రోమోడోడియోన్ ఎలుకల మందును రైతులకు ఉచి తంగా పంపిణీ చేస్తామని తెలిపారు. కాజులూరు మండలానికి 84 కేజిలులు బ్రోమోడోడియోన్ ఎలుకలు మందును కేటాయించారని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టి పంట నష్టాన్ని నివారించాలని వ్యవసాయ అధికారి అశోక్ తెలిపారు.

## రేకుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సి. రాయవరం గ్రామంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ అయిన సందర్భంగా మొదటిసారి పాఠశాలకు విచ్చేసిన ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరపుల సత్యప్రభ రాజా పాఠశాలలో స్టేజ్ కి సంబంధించి నటువంటి రేకుల షెడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి మండల కూటమి నాయకులు, అధికారులు అందరితో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ మరియు సభ్యులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్యం మెరుగుదలకు పటిష్టమైన చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం




గ్రామ పంచాయతీల్లో , ఐవిఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పారిశుద్ధ్యం మెరుగుదలకు పటిష్టమైన చర్యలు చేపట్టి ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచడంతో పాటు ఇండ్లు కుళాయి పన్నులు వసూళ్ల ద్వారా గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి కీలకంగా వ్యవహరించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ఉప కమిషనర్ వి. నాగార్జున సాగర్ గ్రామ కార్యదర్శు లకు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించి పన్నుల వసూళ్ల ప్రజా సంతృప్తి స్థాయిలను పరిశుభ్రత పరంగా చేరుకునే అంశాలపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా ద్వారా డోర్-టు-డోర్ గార్బేజ్ కలెక్షన్‌పై నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలను సాధించాల న్నారు .డంప్ క్లియరెన్స్ చర్యలను సమాంతరంగా చేపట్టాలన్నారు.డ్రైన్ డీ-సిల్టింగ్‌పై వరద సంభవించే ఏరియాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామపం చాయతీల్లో డైలీ కలెక్షన్ చెత్తాచెదారాలు సేకరణ సమర్థవంతంగా చేపట్టాలన్నారు .సర్వేలు ద్వారా వస్తున్న ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచడంలో క్లాప్ మిత్రాలు, పారిశుద్ధ్య కార్మికులు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఇండ్ల పన్నులు సక్రమంగా విధించి పన్ను వసూలు చర్యలు వేగవంతం చేయాలని తద్వారా పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి పాటుపడాలన్నారు .ఇండ్ల పన్ను, నీటి ఛార్జీల వసూలుకు మొబైల్ యూనిట్లు, డిజిటల్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు .పిజిఆర్ఎస్ ఫిర్యాదుల వేగపరిష్కారం తోపాటుగా, రీ-ఓపెన్ నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మానిటరింగ్ ప్రక్రియ కొరకు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు,, సానిటే షన్ స్టాఫ్ రూట్ రేషనలైజే షన్ వంటి అంశాల ద్వారా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు.గ్రామ సచివాలయాల పై పర్యవేక్షణ వ్యవస్థను, బలోపేతం చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఇండ్ల పన్ను, నీటి కుళాయి పన్ను వసూలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ప్రజాభిప్రాయాలు సేకరించబడుతు న్నాయన్నారు. డిపిఓ శాంత లక్ష్మి ప్రసంగిస్తూ ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దీని ద్వారా పథకాలు, పౌరసేవలపై ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్యం వంటివిపై అసంతృప్తి ఎక్కువగా కనిపిస్తోందనీ దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో వర్మీ కంపోస్ట్, డ్రైడేలు, ట్రైసైకిల్స్‌తో కలెక్షన్ విధానాలను ప్రోత్సహించాలన్నారు. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పారిశుద్ధ్యం, పన్ను వసూలు వంటి గ్రామపంచాయతీ సేవల్లో నిర్దిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిపిఓ శాంత లక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు

రీ సర్వేలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను చింతలపల్లి రైతులకు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గ్రామపంచాయతీ వద్ద పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే వలన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.ప్రజల ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలలో భూ సమస్యలు ఒక ప్రధాన సమస్య అని అన్నారు. డాక్యుమెంట్లలో ఉన్న దానికి వాస్తవంగా ఉన్న దానికి మధ్య వ్యత్యాసం ఉండడం హద్దులకు విస్తీర్ణానికి సంబంధం లేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.వీటన్నిటికి పరిష్కారం చూపుతూ రీ సర్వేలో రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందచేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపల్లి సొసైటీ చైర్ పర్సన్ పిప్పళ్ళ రాము ( రాంబాబు) రాజోలు మండల జనసేన అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు ఎమ్మార్వో సిహెచ్. భాస్కర్ మరియుసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భద్రవరం లో రూ 42 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమం లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నేతలకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. భద్రవరం గ్రామంలో 42 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను నేతలు చేతుల మీదగా ప్రారంభించారు. జలజీవన్ మిషన్ ద్వారా 37 లక్షల రూపాయలతో నూతనముగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను 5 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి సి రోడ్ ను స్థానిక నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు .గ్రామంలో కొత్త లే అవుట్ నందు లక్షా ఇరవై వేల రూపాయలు తో నూతనముగా నిర్మించనున్న చేతి పంపు కి శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల కు సంక్షేమం గా కూటమి పాలన కొనసాగితోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, లింగంపల్లి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, సర్పంచ్ జే కె సుబ్బారావు, టీడీపీ నాయకులు జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జీ, బొదిరెడ్డి గోపి, చిక్కాల లక్ష్మణరావు, నీలి సత్తిబాబు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ - భద్రత,
# భవిష్యత్తు సమావేశానికి సాగునీటి సంఘాల ప్రతినిధులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న "రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ -- భద్రత, భవిష్యత్తు" సమావేశంలో పాల్గొనడానికి గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ పరిధిలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు భారీ కార్ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ, నీటి సంరక్షణ, సాగునీటి భద్రత రైతుల భవిష్యత్తుకు అత్యంత కీలకమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం నీటి వనరుల పరిరక్షణ దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఈ సమావేశం ద్వారా రైతులకు, సాగునీటి సంఘాలకు ఉపయోగపడే కీలక నిర్ణయాలు వెలువడతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నర్సింహారావు, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రావు, గన్నవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రాజు, అమలాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్నాధం తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. అలాగే అల్లవరం, అమలాపురం, అవిడి, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, మురముళ్ళ, అయినవిల్లి, రాజోలు తదితర డిస్ట్రిబ్యూటరీ కమిటీల నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డీసీలు, వైస్ డీసీలు, డబ్ల్యూయూఏ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డ్రైన్స్ అధికారులు పెద్ద సంఖ్యలో సాగునీటి సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్స్ ర్యాలీతో గోదావరి డెల్టా రైతులు నీటి సంరక్షణపై ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నారో స్పష్టంగా కనిపించిందని స్థానికులు వ్యాఖ్యానించారు.

## శ్రీశ్రీశ్రీ కొండరాజులుబాబును దర్శించుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం, రమణయ్యపేట గ్రామంలో కొలివైవున్న శ్రీశ్రీశ్రీ కొండరాజులుబాబు వారి. తీర్థమహోత్సవాలు మూడవ వారం సందర్భంగా స్వామి వారిని. అమ్మవారిని. దర్శించుకుని ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి అమ్మవార్లక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రంలో శాసనసభ్యురాలితో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు. గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు భోదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, నాయకులు చల్లా రాజారావు, బోరా సత్యనారాయణ, ముదర కామరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ నిధులు దుర్వినియోగం చేస్తున్న అధికారులు నాయకులు
# మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆరోపణ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు స్వగ్రామం అయిన లింగంపర్తి లోనీ నూకలమ్మ గుడి వద్ద గతం లో తాను శాసన సభ్యుడిగా పనిచేసినప్పుడు ఒక బోరు కొట్టించి, సబ్మెర్సిబుల్ పంపు మోటార్ కూడా బిగించామని చెప్పారు. ప్రస్తుతం ఆ మోటార్ కూడా పనిచేస్తుందన్నారు. అదే స్థలం లో గ్రామపంచాయితీ కి సంబంధించిన 24 గంటలు వచ్చే పబ్లిక్ ట్యాప్ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.అయితే గురువారం అదే గుడి వద్ద స్థానిక నాయకులు సూచన మేరకు, శాసన సభ్యులు సత్య ప్రభ తో ఒకలక్ష 30 వేల మండల పరిషత్ నిధులతో నూతన హ్యాండ్ పంపు కొరకు శంకుస్థాపన చేసినట్లు , లింగంపర్తి లో నూతన కాలనీ జగనన్న కాలనీ వాసుల, సత్రంపంపు వాసులు కొంతమంది ప్రజలు నా దగ్గరకు వచ్చి, బోరు, పంచాయతి ట్యాప్ ఉన్న నూకలమ్మ గుడి వద్ద నూతన హ్యాండ్ పంపు కొట్టినట్లయితే , ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయి, మా కాలనీలో బోరు కొట్టి హ్యాండ్ పంపు కొట్టినట్లయితే మాకు సద్వినియోగం అవుతుంది అని నాకు విన్నవించారు, నేను వెంటనే ఈ విషయం ఆర్ డబ్ల్యూ ఎస్ డి. ఈ శ్రీదేవి కి , జె ఈ సాయి శ్రీలక్ష్మిల దృష్టికి కూడా తీసుకువెళ్ళి, నూకలమ్మ గుడి వద్ద మానేసి , ప్రజలు కోరిన చోట బోరు కొట్టించ వలసినదిగా తన వంతు ప్రయత్నంగా చెప్పడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తెలిపారు. ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేటట్లు ప్రయత్నించి ప్రభుత్వం నకు, అధికారులకు తెలిపినా ఫలితం లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బోజన శాలకు నూతన షెడ్డు నిర్మాణం

-ఎమ్మెల్యే సత్యప్రభ రాజా చేతుల మీదుగా శంకుస్థాపన

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం, సి. రాయవరం గ్రామం లో,స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో, ఒక లక్ష 40 వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న భోజన శాల కు ప్రత్తిపాడు నియోజకవర్గ, శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లాజరస్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండల పరిషత్ స్కూల్ గా ఉండే సి రాయవరం పాఠశాల ఇప్పుడు జిల్లా పరిషత్ హై స్కూల్‌గా మారడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం. ఇంతకుముందు భోజనశాల అసౌకర్యంగా ఉండడం వలన భోజనశాలకు నూతన షెడ్డు కొరకు ఎమ్మెల్యే ని కోరడమైనది. అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు భోజనశాల కొరకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలపడంతో కూటమి ప్రభు త్వం దయవల్ల, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కృషి వల్ల, వారి కల నెరవేరుతుంది అని, ఎమ్మెల్యే సత్య ప్రభ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎంపీపీ గొల్లపల్లి నర సింహమూర్తి (బుజ్జి), బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి, పెంటకోట మోహన్, పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ మొల్లి కృష్ణ, పలివెల వెంకటేష్,బొట్టా సురేష్, దూలం శ్రీరాంబాబు, దేవర దొరబాబు, ఉమ్మి రమణ, దేవర రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు. కూటమి నాయకులు , కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొడగట్లపల్లి, రావులపాడు గ్రామాల్లో టీడీపీ గ్రామస్థాయి సమావేశాలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట




కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా పొడగట్లపల్లి, రావులపాడు గ్రామాల్లో గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఈ సమావేశాలు జరిగాయి. పొడగట్లపల్లిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అల్లూరి కృష్ణంరాజు, రావులపాడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గత పద్దెనిమిది నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, కూటమిలో భాగస్వామ్యమైన ఇతర పార్టీల నాయకులతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాలు ఎగర వేయాలంటే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందని నేతలు స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నెల ఒకటో తేదీన గ్రామస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల్లోని సమస్యలపై చర్చిస్తామని, స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను మండల, జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే ఎమ్మెల్యే దృష్టికి చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, మాసా బత్తుల ఆనందరావు, కాసా సాగర్, జక్కంపూడి బాలాజీతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాలను విజయవంతం చేశారు.

## తిరుమల లడ్డు కల్తీ నెయ్యి వ్యవహారంపై సంచలన ఆరోపణలు

సిట్ నివేదికలో కల్తీ నిర్ధారణ -- వైసీపీ హయాంలో కోట్ల స్కాం జరిగింది : బండారు శ్రీనివాస్.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పవిత్ర లడ్డు ప్రసాదం తయారీలో వైసీపీ ప్రభుత్వ పాలన కాలంలో కల్తీ నెయ్యి వినియోగం జరిగినట్టు సిట్ దర్యాప్తులో తేలిందని జనసేన పార్టీ అమలా పురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జి బండారు శ్రీని వాస్ తెలిపారు. నో గీ ఇన్ టీటీడీ లడ్డు హ్యాష్‌ట్యాగ్‌తో స్పందించిన ఆయన, కలియుగ ప్రత్యక్ష దైవం ప్రసాదాన్నే కల్తీ చేయడం అత్యంత దారుణమని విమర్శించారు. సిట్‌కు సమర్పించిన ఎన్‌డీడీబీ ల్యాబ్ నివేదిక ప్రకారం నెయ్యి పేరుతో పామాయిల్, పామ్ కర్నెల్ ఆయిల్, పామ్ స్టీరిన్ వంటి పదార్థాలకు రసాయనాలు కలిపి సరఫరా చేసినట్టు వెల్లడైందన్నారు. గత ఐదేళ్లలో సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేసి కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నాయకులు వివాద రాజకీయాలకు పాల్పడుతున్నారని, కులాలు--మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడమే వారి లక్ష్యమని బండారు శ్రీనివాస్ విమర్శించారు. ఈ పంథా కొనసాగితే కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడం వైసీపీ లక్ష్యంగా మారిందని, రాష్ట్ర స్థాయిలో జగన్ రెడ్డి, జిల్లా స్థాయిలో జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఇదే తరహా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పంథా ఇలాగే కొనసాగితే ప్రస్తుతం వచ్చిన 11 సీట్లు కూడా భవిష్యత్తులో వైసీపీకి దక్కవని, పార్టీ పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని బండారు శ్రీనివాస్ హెచ్చరించారు.

# బందనపూడి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

## రూ.49.50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



కాజులూరు మండలం బందనపూడి, మతుకుమిల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయా గ్రామాల సర్పంచులు అధ్యక్షతన శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి . ఈసందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీడీవో జె. రాంబాబు, కూటమి పార్టీ నాయకులు సమక్షంలో వాసంశెట్టి సత్యం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బందనపూడి గ్రామంలో మూడు అభివృద్ధి పనులకు రూ.37 లక్షలు, అదేవిధంగా మతుకుమిల్లి గ్రామంలో రెండు రోడ్డు పనులకు రూ.12.50 లక్షలు మంజూరు చేయగా, మొత్తం రూ.49.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు నిత్యావసర అవసరాలు సులభంగా చేరనున్నాయని వాసంశెట్టి సత్యం తెలిపారు. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో రామచంద్రపురం నియోజకవర్గానికి అనతి కాలంలోనే సుమారు 200 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ, మతుకుమిల్లి సర్పంచ్ పెట్టా వీర నాయుడు,డిడిపి సీనియర్ నేత,నారాలోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి పంచాయతీ రాజ్ జె ఈ శంకర్, దడాల నాగార్జున, పెంకే సాంబశివరావు, బలుసు శివప్రసాద్, తాతబ్బాయి, యర్రంనీడి గోవిందు, సలాది సాయిబాబా, హరి, పెదబాబు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# పాత విధానంలోనే ఉపాధి హామీ పథకం అమలు చేయాలి



## -వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వ హయాంలో గతంలో అమలు చేసిన విధానంలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, జెడ్పీ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో భారతదేశంలో అమలు కావడం జరిగిందని తెలిపారు. అప్పటి ప్రభుత్వం కాంగ్రెస్ కమ్యూనిస్టుల మద్దతుతో 68 ఎంపీ సీట్లున్న కమ్యూనిస్టు పార్టీలు ఎలాంటి మంత్రుల పోస్టులు వద్దనుకొని కూలీల కోసం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని, కూలీల వలసలు ఆపాలని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం మహాత్మాగాంధీ చట్టంగా ఉండేదని, ప్రస్తుతం మహాత్మాగాంధీ పేరును తొలగించి జి రామ్ జి పేరు పెట్టడంగా మార్చడం వెనకాల పెద్ద కుట్ర ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని పూర్తిగా తొలగించి కూలీలను కూటికి లేని వారిగా అరకొర వేతనాలతో పని చేయించాలని ఈ పథకాన్ని స్కీమ్ గా మార్చారని ఆరోపించారు. ఈ స్కీం వల్ల కూలీలు వలసలు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. సమాన వేతనం ఇస్తున్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి సమాన వేతనం లేకుండా చేసే అవకాశాలు ఉంటాయన్నారు. ఉపాధి హామీ చట్టం లేనప్పుడు మహిళలకు అతి తక్కువ వేతనం ఇచ్చేవారని, ఈ చట్టం వచ్చిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీలు రేట్లు పెరిగాయన్నారు. భూస్వాములకు మద్దతుగా కూలీల కడుపు కొట్టే విధంగా చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కూలీలు పక్షాన ఉండే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సందీప్, రామాంజినప్ప, రాము, సరస్వతి, చంద్ర, జ్యోతమ్మ, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించండి

## -చిన్నపిల్లల వైద్యనిపుణులు వెంకటరమణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్


ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి స్థానానికి పోటీ చేస్తున్న తనను గెలిపించాలని హిందూపురానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరమణ కోరారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయనతోపాటు పలువురు వైద్యులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న జరగనున్న మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లా నుండి స్టేట్ కౌన్సిల్ మెంబర్ స్థానానికి తాను పోటీ చేస్తున్నట్లు వెంకటరమణ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆయన ప్యానెల్ నెంబర్ 78 తరఫున బరిలో ఉన్నానని చెప్పారు. ఈ సారి తమ ప్యానెల్ ఎన్నికల్లో గెలిస్తే మరింత అంకితభావంతో, సేవా దృక్పథంతో వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే వైద్యులతో పాటు ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా తనవంతు బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు.వైద్య వృత్తి గౌరవాన్ని పెంచడం, వైద్యుల సమస్యలను మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని వెంకట రమణ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ ప్యానెల్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జీవన, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, సురేఖ దేవి, రోహిల్, గాయత్రి, సు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## -సమ్మె బుక్ లెట్లను విడుదల చేసిన సిఐటియూ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 12వ తేదీన జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ నాయకులు కోరారు. పట్టణంలోని ఇందిరా పార్కులో గురువారం సమ్మెకు సంబంధించిన బుక్ లెట్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్లకు అనుకూలంగా పేదలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేయడం అమలు చేయడం జరుగుతోందన్నారు. ఎలాంటి కనికరం లేకుండా నియంతృతంగా పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా బ్రిటిష్ కాలంలో ప్రాణత్యాగంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు పార్లమెంట్ లో ఎలాంటి చర్చ లేకుండా కరోనా సమయంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. చట్టాలలో ప్రధానంగా కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఈఎస్ఐ చట్టం, సంఘం స్థాపించుకొని చట్టం,ఉద్యోగ భద్రత చట్టం, ఫ్యాక్టరీల చట్టం,శపని గంటల చట్టం, గ్రాట్యూటీ చట్టం,, విఆర్ఎస్ చట్టం,శపింఛన్ చట్టం, బోనస్ చట్టం, సమ్మె చేసే చట్టం ఈ రకంగా అనేక చట్టాలను రద్దుచేస్తూ కార్మికులను కట్టు బానిసలు కింద పనిచేసే విధంగా ఈ చట్టంలో మార్పు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలల క్రితం క్యాబినెట్ లో 8 గంటల పని విధానాన్ని 10 గంటలుగా మార్పు చేయడం బాధాకరం ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గమంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు బాలాజీ, మంజు, సహాయ కార్యదర్శులు రామాంజనప్ప, ప్రతిబ్, శ్రీరాములు, చంద్రశేఖర్, కుమార్, మహిళా నాయకురాలు కవితమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అక్షరాస్యతే అక్షరాంధ్ర లక్ష్యం

## -ఈ ఏడాది 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా జిల్లాలోని నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని మున్నా నగర్ లో ఉన్న వయోజన విద్యా కేంద్రమును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1,25,578 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్డీఏ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా వాలంటరీ టీచర్లను, అభ్యసకులను గుర్తించి, వారికి భోదనాభ్యసన ప్రక్రియను అందిస్తున్నట్లు వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా పరిధిలోని స్వయం సహాయక బృందాల సభ్యుల్లో 37,500 మందిని, డీఆర్‌డీఏ (ఐ=ణూ) ద్వారా 62,500 మందిని, ఉపాధి హామీ పథకం పరిధిలో 25,000 మంది వేజ్ సీకర్స్ ను అక్షరాంధ్ర కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు మొత్తం 100 గంటలపాటు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం (కూడికలు, తీసివేతలు)పై భోదన అభ్యసన ప్రక్రియ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం గుర్తించిన వాలంటరీ టీచర్లు (ఱ) ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అవసరమైన పాఠ్య పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేయడంతో పాటు, వీడియో పాఠ్యాంశాల ద్వారా కూడా బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. భోదనాభ్యసన ప్రక్రియ అనంతరం లబ్ధిదారుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఫిబ్రవరి చివరి వారంలో ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు, అలాగే మార్చి 29వ తేదీన చీఞూ, న్యూ ఢిల్లీ వారిచే ఖీఞచీూ ఫైనల్ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ వయసులో చదువు అవసరమా అనే సందేహాలు పక్కనపెట్టి, అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. తల్లిదండ్రుల చదువు ద్వారా తమ పిల్లల యొక్క చదువు కూడా మెరుగు పడుతుందని, వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచేందుకు అధికారులు, వాలంటరీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అనంతపురము జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు, వయోజన విద్య సిబ్బంది సూర్యనారాయణ, శ్రీధర్, రమణ, లక్ష్మినారాయణ, లక్ష్మి ప్రసన్న మరియు ఆర్.పి.లు రాణి, సునంద, మాధవి, వాలంటరీ టీచర్ రాజ్యలక్ష్మి, అభ్యాసకులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతకు బాధ్యులు ఎవరు....!!!

## -పందుల ఆవాస కేంద్రాలుగా ప్రైవేట్ స్థలాలు -పట్టించుకోని పురపాలక శాఖ

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం పట్టణం అభివృద్ధి దిశగా పరుగెడుతోందని వేదికలపై ప్రసంగాలు జరుగుతుంటే... నేల మీద పరిస్థితి మాత్రం చెత్త గుట్టల మధ్య పందుల సంచారమే. పట్టణంలోని ఖాళీ ప్రైవేట్ స్థలాలు చెత్త డంపింగ్ యార్డులు, పందుల కాలనీలు, నాలుగు గోడల మధ్య స్థలం కొంటే హక్కులు ఉంటాయి. అదే స్థలం చెత్తకుండిగా మారితే బాధ్యత ఉండదా...?. కంచె లేదు, శుభ్రత లేదు, పర్యవేక్షణ లేదు, స్థలం యజమాన్యం అంటే కేవలం రిజిస్ట్రేషన్ పత్రం కాదు. అది సామాజిక బాధ్యత కూడా యజమానులు, మున్సిపల్ అధికారులు బాధ్యతను విస్మరించడంతో ఆ స్థలాలు పందులకు ఆవాస కేంద్రాలుగా మారి పోయాయి. చెత్త గుట్టల్లో పందులు తింటూ, తిరుగుతూ, అక్కడే నివాసం ఏర్పరుచుకున్నాయి. ఇవి గ్రామీణ దృశ్యాలు కావు, ఇది పురపాలక పరిధిలోని పట్టణ దృశ్యం. హిందూపురం పట్టణంలో అపరిశుభ్రత భయంకర స్థాయికి చేరుతోంది. పురపాలక సంఘ పరిధిలోని అనేక ఖాళీ ప్రైవేట్ స్థలాలు చెత్త గుట్టలుగా మారిపోగా, అవి పందుల ఆవాస కేంద్రాలుగా మారడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రజారోగ్యానికి ముప్పు ముంచుకొస్తున్నా బాధ్యత తీసుకోవాల్సిన వారు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పట్టణంలోని 38 వార్డుల్లో సుమారు నాలుగు వేలకు పైగా ఖాళీ ప్రైవేట్ స్థలాలు ఉన్నట్లు అంచనా. వీటిని యజమానులు పూర్తిగా వదిలేసిన పరిస్థితి. కంచెలు లేకుండా, సంరక్షణ లేకుండా ఉన్న ఈ స్థలాల్లో ముళ్లకంపలు, పిచ్చి మొక్కలు పెరిగి చెత్త వేయడానికి అనుకూల ప్రదేశాలుగా మారాయి. గృహ వ్యర్థాలు, ప్లాస్టిక్ సంచులు, ఆహార అవశేషాలు, పాడైన వస్తువులు ఇలా ఏది పడితే అది వేయడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ చెత్త గుట్టల మధ్య పందుల గుంపులు తిరుగుతూ ఉండటం ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తోంది. పందులు ఇక్కడే తింటూ, తిరుగుతూ ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధుల ముప్పు పెరుగుతోంది. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకు పోవడం వల్ల వల్ల దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ వంటి వ్యాధుల ముప్పు పెరుగుతోంది. పందుల సంచారం వల్ల చర్మవ్యాధులు, సంక్రమణ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది చాలదన్నట్లు ఆ స్థల్లాల్లో విష సర్పాలు సైతం సంచరిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ పురపాలక శాఖ నుండి కఠిన చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది.

### యజమానుల నిర్లక్ష్యం..... అధికారుల మౌనం

ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవడం లేదు. మరోవైపు, మున్సిపల్ అధికారులు కూడా పర్యవేక్షణ లేకుండా వదిలేయడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించడం, ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వడం వంటి చర్యలు ఎక్కడా కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. నిబంధనల మేరకు స్థల యజమానుల నుంచి ఖాళీ స్థలాలను గుర్తించి, వాటికి ఖాళీ స్థల పన్నులు విధించడంతో పాటు వాటిని శుభ్రంగా ఉంచుకొనే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అధికారులు బాధ్యతను విస్మరించడంతో పట్టణ వాసులు రోగాల బారిన పడుతున్నారు.

### వార్డు స్థాయి పర్యవేక్షణ ఎక్కడ....?

పురపాలక సంఘ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక సెల్ ను మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో పని చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో సిబ్బంది లేరని అధికారులు చెప్పే వారు. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ రావడంతో వార్డు స్థాయిలో శానిటేషన్ పర్యేక్షణ కోసం కార్యదర్శి, ఖాళీ స్థలాలను గుర్తించడానికి ప్లానింగ్ కార్యదర్శి, వాటికి పన్నులు విధించడానికి అడ్మిన్ కార్యదర్శితో పాటు ఇతర కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికి పర్యవేక్షణ మాత్రం లేదు. వెంటనే ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టాలి. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇచ్చి శుభ్రపరచాలి. చెత్త వేయడంపై జరిమానాలు కఠినంగా అమలు చేయాలి. పందుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే అధికారులు, యజమానులు, ప్రజలు అందరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు స్ప ష్టం చేస్తున్నారు. లేకపోతే ఈ అపరిశుభ్రత రేపటి ఆరోగ్య విపత్తుకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఏప్రిల్-మే నెలల్లో జిల్లాకు కొత్త ఆర్టీసీ బస్సులు

- అనంతపురం నగరానికి 10 ఎలక్ట్రిక్ సిటీ సర్వీస్ బస్సులు
- రూ.2కోట్లతో ఆర్ఎం ఆఫీస్ కు భూమి పూజ చేసిన నాగరాజు, దగ్గుపాటి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఏప్రిల్, మే నెలలో అనంతపురం జిల్లాకు నూతన ఆర్టీసీ బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గురువారం అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రీజినల్ మేనేజర్ కార్యాలయానికి వారు భూమి పూజ చేశారు. రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులను ఛైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎం, పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఆర్ఎం కార్యాలయం పెండింగ్ లో వాటి నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఛైర్మన్ పూల నాగరాజు రెండు కోట్లు నిధులు తీసుకొచ్చారన్నారు. నాగరాజు ఛైర్మన్ అయ్యాక 20 కోట్లతో రీజనల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్టాండ్లలో పరిస్థితులు పూర్తిగా మారాయన్నారు. ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా 10 సిటీ సర్వీసులు తీసుకురాబోతున్నామని.. ఇందుకు పది ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించినట్లు తెలిపారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. ఇప్పుడు శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. అంతే కాకుండా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 20 నెలల్లోని 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 30ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు.



అభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఉద్యోగుల గురించి గానీ ప్రయాణికుల సౌకర్యాలు గురించి పట్టించుకోలేదన్నారు. తమ రీజనల్ పరిధిలో తాను ఛైర్మన్ గా వచ్చినప్పటి నుంచే 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. గుత్తి బస్టాండ్ నిర్మాణాన్ని 6 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించామన్నారు. రాయదుర్గంలో 60 లక్షల రూపాయలతో బస్టాండ్ ఆధునీకరణ చేస్తున్నామని, మడకశిర డిఎం కార్యాలయాన్ని 30 లక్షల రూపాయలతో, హిందూపురం బస్టాండ్ లో 10 లక్షల రూపాయలతో ప్రయాణీకుల సౌకర్యం కోసం పలు నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. కదిరి, ధర్మవరం, పెనుకొండలో కూడా ఆధునీకికరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఆర్ఎం కార్యాలయానికి రెండు కోట్ల రూపాయలతో భూమి పూజ చేసినట్లు ఆయన వివరించారు. ప్రయాణికులు ఎక్కడా ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని అదే సమయంలో ఉద్యోగుల సమస్యలు కూడా దీర్ఘకాలికంగా ఉన్న వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయిస్ మెడికల్ అన్ ఫిట్ విషయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని 2000 కుటుంబాలకు న్యాయం చేశారన్నారు. ప్రమోషన్ల విషయంలో కూడా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏప్రిల్, మే నెలలో కొత్త ఆర్టీసీ బస్సులు రాబోతున్నట్లు ఆయన వివరించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

# యూజీసీ నెట్ ఫలితాల్లో ఆకుల రవి ప్రతిభ

## -ఆలిండియా స్థాయిలో 595వ ర్యాంక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిన్న పట్టణం నుంచి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంటూ హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ అధ్యాపకులు ఆకుల రవి యూజీసీ నెట్ 2025 పరీక్షల్లో ఆలిండియా స్థాయిలో 595వ ర్యాంక్ సాధించడం గర్వకారణంగా మారింది. నేషనల్, స్టేట్ యూనివర్సిటీలలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల కోసం జరిగే ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో ఆయన ఈ విజయాన్ని సాధించారు. మేనేజ్‌మెంట్ విభాగంలో 97.49 శాతం మార్కులు సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆకుల రవి చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంచుకుని అనేక సవాళ్లను ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరుకున్నారు. ఆర్థిక పరిమితులు, పోటీ ఒత్తిడి మధ్య కూడా లక్ష్యాన్ని వదలకుండా క్రమశిక్షణతో చదువుతూ ఈ ఫలితాన్ని సాధించారు. ఈ విజయంపై ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో స్పందిస్తూ, మా కొడుకు కష్టపడతాడని తెలుసు... దేశస్థాయిలో ర్యాంక్ సాధిస్తాడని ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు. సహచర అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు ఆయనను ఆదర్శంగా అభివర్ణిస్తున్నారు. స్థానిక విద్యార్థులకు ఆకుల రవి విజయం ప్రేరణగా నిలుస్తోంది. "చిన్న పట్టణం అనేది అడ్డంకి కాదు, సంకల్పమే ముఖ్యం" అన్న సందేశాన్ని ఆయన విజయగాథ స్పష్టంగా చెబుతోంది. ఆయనకు మరిన్ని ఉన్నత విద్యా అవకాశాలు లభించనున్న నేపథ్యంలో హిందూపురం విద్యా వర్గాలు గర్వంతో అభినందనలు తెలియజేస్తున్నాయి.

## టిడిపి జిల్లా అధ్యక్షునిగా దేవగుడి భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మిద్దె మురళి



ప్రజాభూమి, పులివెందుల

7 వ తేది శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని సున్నం బట్టీల సమీపంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాల యం ఆవరణలో జిల్లా అధ్యక్షునిగా దేవగుడి భూపేష్ రెడ్డి ప్రమాణస్వీకారం జరగనుంది. ఈ సందర్భంగా తొండూరు మండలం మడూరు గ్రామం తన స్వగృహమునందు మిద్దె మురళి మాట్లాడుతూ చదిపిరాళ్ల రాజకీయ వారసుడిగా 2021 సంవత్సరంలో జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి పేదవారి వారి సమస్యలు తీరుస్తూ అండగా ఉంటూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి కడప ఎంపీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపో వడం జరిగింది అయినా కూడ ఎక్కడ జంకకుండా పేదవారి సమస్యలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ యువతీ, యువకులకు ఉపాధి చూపిస్తూ అభివృద్ధి చేస్తూ ఉన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఏవి అప్పజెప్పిన అందరినీ కలుపుకొని విజయవంతం చేస్తూ ఉన్నారు పార్టీ గుర్తించి కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమిం చడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో టీడీపీకి దిశా నిర్దేశం చేసే రాజకీయ ఘట్టంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి కడపలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయంలో ఆవరణలో భూపేష్ రెడ్డి గారితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులంతా కూడా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు కావునకు టిడిపి కుటుంబ సభ్యులు టిడిపి అభిమానులు దేవగుడి కుటుంబ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని వారన్నారు.

## రేకలకుంట జలహారతికి మంత్రిమండిపల్లి



ప్రజాభూమి బ్యూరో, అన్నమయ్య:

రేకులకుంట జలహారతికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చెరువులకు వెలిగిల్లు ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడం సంతోషంగా ఉందని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని చెరువులన్నిటికీ నీటిని అందించడం రైతులు ముఖాలలో ఆనందం వెల్లివిరిసాయని అన్నారు రాబోయే రోజుల్లో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి సాయ శక్తులకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రమ్య మరియు అన్నమయ్య జిల్లా డిస్టిక్ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంపాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## లింగ సమానత్వ భావన కోసం మాస్టర్ చెఫ్ కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (రమణప్ప సత్రం) నందు పి ఎస్ హెచ్ ఎం వి. వరలక్ష్మి ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపదార్థాల తయారు చేసుకుని వచ్చి ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భం గా వరలక్ష్మి మాట్లాడుతూ ఆహారం ఔషదం, ఆహారం అమృతం, ఆహారం ఓ ఆప్యాయత, ఆహారం మన సంస్కృతి, ఆహారం మన ఎమోషన్ అని ఆమె తెలిపారు. అలాంటి ఆహారం వండాలం టే, అది కూడా రుచిగా వండాలంటే ఎంతో ఓర్పు, నేర్పు ఉండాలని ఆమె అన్నారు. ఆహారం వండడం లో లింగ సమానత్వ భావన పెంపొందించడం కోసం, భవిష్యత్ మాస్టర్ చెఫ్ లను రూపు దిద్దడం కోసం కేవలం చిన్న ప్రయత్నం ఈ ఫుడ్ ఫెస్టివల్ అండ్ మాస్టర్ చెఫ్ కాంపిటీషన్ అని తెలియ చేసారు.కార్పొరేట్ పాఠశాలకు ఏమాత్రం తగ్గకుండా ఉపాధ్యాయ బృందం అందరూ చక్కగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి 2 రామానాయుడు పాల్గొని పిల్లలు తయారుచేసిన వంటలను పరిశీలించారు. పాల్గొన్న విద్యార్థులకు రామానాయుడు చేతుల మీదుగా ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమలో సి ఆర్ పి ఓబులేసు , పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి , సుమాంజలి, శిరీష , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి అనుబంధ ఆలయాల్లో హుండీల లెక్కింపు

### - రూ.4.26 లక్షల ఆదాయం

### - ఆలయ కార్యనిర్వహణ అధికారి సుభాష్



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సుభాష్ తెలిపారు. గత 10 నెలల కాలానికి సంబంధించిన హుండీల లెక్కింపు ద్వారా శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి (ఎద్దుల కొండపై) ఆలయంలో రూ. 1,46,303/-, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రూ. 52,892/- మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రూ. 2,27,449/- లు ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. మూడు ఆలయాల ద్వారా మొత్తం రూ. 4,26,644/- లు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ పొద్దుటూరు డివిజన్ తనిఖీదారులు ఏ. కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ దేవస్థానం చైర్మన్ పి.వి. రమణ, సభ్యులు అద్దంకి రామయ్య, జూటూరు జ్యోతి, రాజమ్మ, దేవస్థానం ప్రధాన అర్చకులు హరి ప్రవీణ్, అర్చకులు తిరుమల వేణు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రతినిధి జి. రామకృష్ణతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు




ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

పేద ధనిక తేడా లేకుండా విద్యుత్తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చిత్ర నాయక్ పేర్కొన్నారు గురువారం స్థానిక జడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ చక్రే నాయక్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలుర పాఠశాలలో 60 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యనభ్యసించి గొప్ప గొప్ప పదవులను అలంకరించారని ఆయన గుర్తు చేశారు ఈ పాఠశాలలో చదివిన వారు ఎంతోమంది ఉద్యోగాలు చేసి రిటైర్మెంట్ అయ్యారని ఆయన గుర్తు చేశారు అలాంటి పాఠశాలలు ప్రత్యేక పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించి ముందుకు వెళుతుందని ఈ ఏడాది కూడా మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని వారు అన్నారు లక్కిరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత బాలురు పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని ఆ పేరు నిలబెట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేష్ ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వారాల రమేష్ నర్సింలు కెవి సుబ్బరాయుడు సూర్యుడు నాయక్ పకీరయ్య హెచ్ సి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత - ఏఈ జి. సుబ్బరాయుడు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు జరిపి లైన్ పనులు చేస్తుండటంతో శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ.జీ.సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి ఏరియా, గాంధీ రోడ్డు, జిఎం కాంప్లెక్స్, రంగయ్య హాస్పిటల్ ఏరియా, హైస్కూల్ ఏరియా, పాత జీపుల్ స్టాండ్ ఏరియా, ఆటో స్టాండ్ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి టౌన్ వాస్తవ్యులు యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు సందర్భంగా తండ్రి లయన్ యం.చెన్నకృష్ణ రెడ్డి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులందరికీ పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశామని లయన్ క్లబ్అధ్యక్షులు పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత లయన్ క్లబ్ సభ్యులు యం. చెన్నకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు నా కుమారుడు యం.యతిన్ రెడ్డి రెండవ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు నా వంతుగా పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని ,అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా క్లబ్ తరపున కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్,డా. కోటేశ్వరి,రాజు, హాస్పిటల్ నర్సులు తదితరులు పాల్గొన్నారు .

## రాయలసీమపై వైకాపాది, జగన్ ది కపట ప్రేమ

### ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసి రెడ్డి



ప్రజా భూమి కడప సిటీ

వైకాపా నాయకులు, జగన్మోహన్ రెడ్డి రాయలసీమపై మొసలి కన్నీరు కార్చడం, కపట ప్రేమ ప్రదర్శించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలంటూ వైకాపా నాయకులు నిరసన సభ జరపడం విడ్డూరమన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడే, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవంటూ జాతీయ హరిత ట్రిబ్యునల్ 2021 జూలై 7న స్టే ఉత్తర్వులు ఇచ్చింది. తర్వాత వైకాపా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంది.ఈ మూడు సంవత్సరాలలో స్టే వెకేట్ చేయించి,అనుమతులు తెప్పించి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదో జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు రాయలసీమ ప్రజలకు చెప్పాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## గుడియవాండ్లపల్లి హరిజనవాడలో "అక్షర ఆంధ్ర - ఉల్లాస్" కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



ప్రజాభూమి బ్యూరో
అన్నమయ్య జిల్లా

గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గుడియ వాండ్లపల్లి లోని హరిజనవాడలో జరుగుతున్న అక్షర ఆంధ్ర - ఉల్లాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ "అక్షర ఆంధ్ర - ఉల్లాస్" కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ హెచ్ జి సంఘం సభ్యులతో మాట్లాడుతూ....... స్వయం సహాయక సంఘం ఎప్పుడు ఏర్పాటు అయ్యింది, ఎంత కాలం నుండి అక్షర ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు, కార్యక్రమాన్ని ఏ ఏ రోజులలో నిర్వహిస్తున్నారు, కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ఎస్ హెచ్ జి గ్రూపులోని వారందరికీ చూపిస్తున్నారా లేదా, కార్యక్రమంలో ఎన్ని గంటల పాటు చదువుకుంటున్నారు వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా అయ్యేందుకు ఈ కార్యక్రమంలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో డిఆర్డిఏ మెప్మా వంటి శాఖల సమన్వయంతో 15 సంవత్సరాల పైబడిన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు, ఆయాలు, వంట వండేవారు, వివిధ రకాల సహాయకులు, వివిధ కార్యాలయాల కాపల దారులు, తదితరులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

## మండలంలో పలుచోట్ల ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీలు



ప్రజాభూమి, సిద్దవటం:

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి సిద్దవటం మండలంలోని పలు గ్రామాలల్లో ఆకస్మికంగా పర్యటించి. పలు రేషన్ దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ చేపట్టి పలు రికార్డులు వంటగది, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెనూ, నాణ్యత లోపం లేకుండా చూడాలని, వసతి గృహం ఆవరణంలో ఆహ్లాదమైన పచ్చదనంతో ఉన్నాయని హాస్టల్ వార్డెన్ శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దిగువపేట, గాంధీ వీధిలోని రేషన్ షాపు తనిఖీల్లో భాగంగా వెళ్లగా రేషన్ షాపు మూసి వేశారని ప్రతిరోజు ఉదయం 8 గంటలకు రేషన్ షాప్ తెరచి ఉంచాలని ఎస్సీ హాస్టల్ వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉన్నాయని హాస్టల్ వార్డెన్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డితో పాటు మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు కూడా తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ బాబు హాస్టల్ వార్డెన్, శంకర్, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సెరికల్చర్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభోత్సవం




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ యు.శ్రీనిత ఆధ్వర్యంలో సెరీ కల్చర్ సర్టిఫికెట్ కోర్స్ గురువారం ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించి పట్టు పరిశ్రమ కుటీర పరిశ్రమగా స్థాపించి ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలియజేశారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాలనారాయణ మాట్లాడుతూ పట్టు పరిశ్రమకు అవసరమైన మల్బరీ సాగు గురించి వివరించా రు.డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ పట్టు పురుగు ల జాతులు ఎన్ని రకాలు ఉంటాయి,వాటిని ఎలా సాగు చేయవచ్చు,పట్టు కాయల నుంచి నాణ్యమై న పట్టును సేకరించే విధానాలను,ఒక కోకన్ నుంచి సుమారు 1000 యాడ్స్ సిల్క్ తయారవుతుందని, పట్టు సహజమైన, బలమైన ఫైబర్ దీనిని క్వీన్ ఆఫ్ టెక్స్టైల్ అని పిలుస్తారన్నారు..మల్బరీ పట్టు ఎరిపట్టు మూగ పట్టు టస్సర్ పట్టు అనే రకాలు కలవు అని,పట్టును పట్టు చీరలు,చొక్కాలు సూట్లు,టైలు తయారీలో,సర్జరీలో స్టిచ్చింగ్ కొరకు,అలంకరణ సామాగ్రి తయారు చేయుటలో మొదలైన వాటిలో వినియోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన,ప్రవళిక, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి కి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి రోజు స్వామివారికి విశేష పూజలు నిర్వ హిస్తున్నట్టు ఆలయ అర్చకులు మఠం రుద్రా స్వామి తెలిపారు. ఈనెల 15వ తేదీ తెల్లవారు జామున మూడు గంటల నుండి స్వామివారికి సుప్రభాత సే,వ పూజా కార్యక్రమాలు, రుద్రాభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు సాయంకాలం 06 గంటల 30 నిమిషాల నుండి శ్రీ స్వామి అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమం,రాత్రి 11 గంటల నుండి మహా లింగోద్భ వ పూజా కార్యక్రమాలు పంచామృత అభిషేక పూజా కార్యక్రమాలు,మహా భస్మాభిషేక పూజాకా ర్యక్రమాలు,అన్నాభిషేక పూజా కార్యక్రమం, పుష్పాభిషేక పూజా కార్యక్రమాలు మహా నైవేద్య పూజా అనంతరం మహా మంగళహారతి కార్యక్ర మాలు అత్యంత వైభవముగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తాదులు ఆలయ అర్చకులు రుద్ర మూర్తి స్వామి ఫోన్ -8886169339 సంప్రదించాలని ఆయన కోరారు.

## వాహనదారులు తప్పక లైసెన్స్ లు కలిగి ఉండాలి



ప్రజాభూమి,పులివెందుల

వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాల ని ట్రాఫిక్ సిఐ హాజీవల్లి అన్నారు. గురువారం సిఐ హాజివల్లి సిబ్బందితో కలిసి పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్, పూలంగళ్ల సర్కిల్ తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి రికార్డులు, లైసెన్సులు లు లేనివారికి జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు వాహనాలు రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ లో తప్పక కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ బాలురు లకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్ బాలురు వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాలుర తల్లిదండ్రులపై భారీ జరిమానా లతో పాటు కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ భద్రతా నియమాల ను తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దౌర్జన్యం

- దాడి చేసిన మోహన్ బాబు దిష్టిబొమ్మ దగ్ధం
- మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతిలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూళ్లకు వ్యతిరేకంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను దౌర్జన్యంగా గుండాలతో అపహరించి దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో కేవీబి పురంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు తన యూనివర్సిటీలో విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ అమానుసంగా వ్యవహరిస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ ని గుర్తింపు రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నాగరాజు తెలిపారు. అమాయక విద్యార్థుల వద్ద అన్యాయంగా అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేయడమే కాక ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులను తన బౌన్సర్లతో దారుణంగా కిడ్నాప్ చేయించి దాడి చేయడం జరిగిందని ఈ విషయంపై తిరుచానూరు పోలీస్ స్టేషన్లో కేసు కూడా మోహన్ బాబు ఆయన కుమారుడు విష్ణు వర్ధన్ పై నమోదు చేశారని తెలిపారు ఇంత దారుణాలు జరుగుతున్న జిల్లా కలెక్టర్ పోలీసులు జోకింగ్ చేసుకోకపోవడం దారుణమన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి పార్టీల నాయకులకు కూడా ఇంత జరుగుతున్న ప్రశ్నించకపోవడం దారుణమన్నారు తక్షణమే మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మోహన్ బాబును ఆయన కొడుకు విష్ణు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో ఆఫీస్ వద్ద నిరసన చేపట్టారు. కొత్తగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు దీనివల్ల ప్రజలకు కార్మికులకు నష్టం తప్ప ప్రయోజనం లేదని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా 40 శాతం నిధులు భరించాల్సి వస్తుందని నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు శంకరయ్య లక్ష్మయ్య శీను బతేమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 76 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన పార్టీ నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ,ముని చంద్ర, చందు,రాజా, సాయి, పసల ఎలిసా, తేజ వీర మహిళలు, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత , పేట బత్తెమ్మ,తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్రం విడుదల




ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట

ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ రేణిగుంట మండల పంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు కార్మికుల సమక్షంలో కరపత్రం విడుదల చేయబడింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వై ఎస్ మణి నియోజకవర్గ అధ్యక్షులు వి కార్తీక్‌లు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు, కాంట్రాక్ట్ విధానాల రద్దు, సామాజిక భద్రతా పథకాల అమలు వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అనుకూలంగా విధానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ సుబ్బరాజు రమణ గంగా పెదగంగా గోవిందమ్మ గంగాధరం పెంచలయ్య పలువురు పంచాయితీ కార్మికులు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానం పరకామణి లెక్కింపు

ప్రజా భూమి ప్రతినిధి :ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామం శ్రీ పరుశు రామేశ్వర స్వామి దేవస్థానము లో ఆలయ చైర్మన్ బత్తల గిరినా యుడు సూచనలతో ఆలయ కార్య నిర్వహణాధికారి కే రామచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి పనిరాజ సేన సమక్షమున పరకామని జరిగినది. ఒక నెల రోజులకు వచ్చినటువంటి ఆదాయము నోట్ల రూపాన.4,07,015. రూపాయలు నాణ్యాల రూపన 19,742. రూపాయలు. మొత్తము రూపాయలు 4,26,757. రూపాయలు ఆదాయం వచ్చినది. అన్నదానం ఉండి ద్వారా రూపాయిలు నోట్లు 18,300. రూపాయలు కాయిన్స్ ద్వారా, 1,787. రూపాయలు మొత్తము, 20,0871, రూపాయలు వచ్చినది. ఈ కార్యక్రమంలో, ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్య నిర్వహణాధికారి. రామచంద్రారెడ్డి, ఏర్పేడు పోలీస్ స్టేషన్ నుండి, సి, జయశంకర్ , కానిస్టేబుల్ శరత్ , ఆలయ పూజారులు ఎన్ వంశీకృష్ణ శర్మ, యోగేంద్ర పవన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్లం లో గురుదక్షిణామూర్తి అభిషేకం



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం నందు గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగాఅంగరంగ వైభవంగా పూజా కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమం నందు ఈవో రామచంద్ర చైర్మన్ గిరి నాయుడు. ఆలయ అధికారులు వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన రచ్చబండ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం లోని కోటపోలూరు నందు 07.02.2026 వ తేదీ(శనివారం) ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని తిరుపతి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి తెలియజేశారు.

# శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ని కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం.రాష్ట్ర, జిల్లా, తాలూకా కార్య వర్గ సభ్యులు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. తెలుగు దేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పానబాక లక్ష్మిని ఊరందూరులో ని నివాసంలో కలిశారు. ఆ సందర్భంగా ఉద్యోగ సంఘ నేతలు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు హక్కుగా సంక్రమించి ఇప్పటికే మంజూరుకాబడిన వివిధ రకాల ఆర్థికప్రయోజనాలు దాదాపు 35 వేల కోట్లకుఉంది. ఇంక మంజూరు కావల సిన వేతన సవరణ, 4 విడతల డి.ఎ., సరెండర్ లీవ్‌లు తదితర ప్రయోజనా లు, వాటి అంచనా మరికొన్ని వేలకోట్లు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇన్ని వేలకో ట్ల రూపాయల చెల్లింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారిననేపథ్యంలో ప్రత్యా మ్నాయ పరిష్కార మార్గంగా మన సంఘం “బాకీకి భూమి” అనే ప్రతిపాదనను అటుప్రభుత్వానికి నివేదించి, ఇటు “రండి- టీ తాగుతూ మాట్లాడుకుందాం” అనే కార్యక్రమం ద్వారా చర్చలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లుకు తీవ్ర గందరగోళం, అయోమయం నెలకొని వుంది. కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, ఇంకనూ మంజూరుకావలసిన ఆర్థిక ప్రయోజనాలు, అలాగే సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల వేతన సవరణ కమీషన్ ఏర్పాటుతో పాటు, మధ్యంతర భృతి తదితర ఆర్థికపరమైన అంశాలలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో తగిన కేటాయింపులు ప్రతిపాదించాలని, అలాగే సి.పి.ఎస్. రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండును పరిష్కరించాలని ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేన రాజకీయపార్టీల ఉమ్మడి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్., జి.పి.ఎస్ విధానాలను పునః సమీక్షించి సంవ త్సరంలోగా ఆమోదయో గ్యమైన పరిష్కారం చూపిస్తా మన్న తమ ఎన్నికల హామీ మేరకు ప్రస్తుత బడ్జెట్ సమావేశంలోనే ఈ అంశంపై ప్రభుత్వం తన విధాన నిర్ణయాన్ని ప్రకటించాలని... ఆ మేరకు రాష్ట్ర శాసనసభలో మా ప్రతినిధిగా బలంగా గళం వినిపించాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా చూడాలని అభ్యర్థించడం జరిగింది.దీనికి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి చాలా బాగా స్పందించి తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని సందర్భానుసారంగా సభలో ప్రస్తా విస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపా అధ్యక్షుడు ఎన్. లక్ష్మీపతి, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, తాలూకా అధ్యక్షులు శాంతి దుర్గ, సహా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కమర్షియల్ టాక్స్ పూర్ణ చంద్ర, ఖాజనా శాఖ మధు బాబు, రామచంద్ర, బాలాజీ రెడ్డి, నీరజ, సచివాలయ నేత మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ కుష్టి వ్యాధులపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి: రేణిగుంట



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు క్రొత్త లెప్రసీ కేసులు గుర్తించే స్లాక్ - స్పర్శ కుష్ఠ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని రేణిగుంట మండలంలోని గాజుల మండ్యం గ్రామంలోగల సాయి గణేష్ ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెంచురెడ్డి సందేశంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ కామరాజు ప్రసంగిస్తూ శరీరంపైన స్పర్శలేని రాగి రంగు మచ్చలు, పొడలు,నొప్పి లేని పుండ్లు,కళ్ళు పూర్తిగా మూయలేక పోవడం, కనుబొమల మీది, కనురెప్పల మీది వెంట్రుకలు రాలడం, చెవి,ముక్కు తమ్మెలు మందంగా మారి ఉండడం,నూనె పూసినట్లు నిగనిగ లాడే చర్మం ఉంటే అవి కుష్ఠ వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని పేర్కొన్నారు.కుష్ఠ వ్యాధి మైకో బాక్టీరియం లెప్రే అనే సూక్ష్మక్రిమి వలన వ్యాపిస్తుందని,ఒకరి నుంచి ఒకరికి డ్రాప్లెట్స్ ఇన్ఫెక్షన్, లేదా రోగితో దీర్ఘకాల సంబంధం కల్గి ఉంటే రావచ్చని తెలిపారు. అంతేకానీ కుష్ఠ వ్యాధి ఏ పాపం లేదా శాపం వలన రాదని అది ప్రజలలో ఉన్న అపోహ మాత్రమేనని పేర్కొన్నారు.ఎవరికి వారే స్వయంగా పైన పేర్కొన్న లక్షణాలు తమకు ఉన్నాయేమో పరీక్షించుకోవడం మేలని,స్వీయ పరీక్ష ఎంతో శ్రేష్టం మరియు సులభం అని పేర్కొన్నారు.అలాంటి లక్షణాలు ఉంటే వ్యాధి నిర్ధారణకై ఆశకార్యకర్త, ఏఎన్ఎమ్ లేదా ఎమ్మెఎల్ హెచ్పీల ద్వారా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు.కుష్ఠువ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన బహుళ ఔషధ చికిత్స మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.అంగ వైకల్యం గల కుష్ఠ వ్యాధిగ్రస్తులకు వీజ= చెప్పులు కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. విద్యార్థులకు ఫిబ్రవరి 17వతేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆరోజు ప్రతి విద్యార్థి తప్పక ఆల్బెండజోల్ మాత్రను నమిలి మ్రింగాలని సూచించారు. విద్యార్థులలో రక్తహీనత రూపుమా పడానికి ఈ మాత్ర ఎంతో మేలు చేస్తుందని పాఠశాల యాజమాన్యం పై కార్యక్రమం జయప్రదమయ్యేలా సహకరించాలని సూపర్వైజర్ కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు తిరుపతి జిల్లా కలెక్టర్ సందేశాన్ని విద్యార్థులకు చదివి వినిపిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ లెప్రసీ రోగుల పట్ల ఇచ్చిన నినాదం “వివక్షతను రూపుమాపడం,వారి గౌరవాన్ని కాపాడడం” అనే విషయం గురించి విద్యార్థులకు,గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో హెడ్మాస్టర్ చెంచురెడ్డి , ఉపాధ్యాయులు, ఎఎన్ఎం సుభాషిణి, ఎమ్ఎల్హెచ్పీ తేజ, ఆశాకార్యకర్తలు సరస్వతి, చాముండేశ్వరి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఉదయం 11 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు.





**పరదాలు విరాళం :-** తిరుపతికి చెందిన మణి రెండు పరదాలు, రెండు కురాళాలు ఆలయానికి విరాళంగా అందించారు. రానున్న బ్రహ్మోత్సవాల్లో వీటిని వినియోగించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో గిరిధర్, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ధనశేఖర్, మునికుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు.ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

## మోహన్ బాబు దిష్టి బొమ్మ దగ్ధం - సీపీఎం

- విద్యార్థి నాయకులపై కౌంటర్ కేసులు ఎత్తివేయాలి
- మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలాని డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

స్థానిక సత్యవేడు గాంధీ విగ్రహం సెంటర్ లో ఉదయం 11 గంటలకు సీపీఎం పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దేశాండి అరుణా చలం ఆధ్వర్యంలో మోహన్ బాబు దిష్టి బొమ్మ దగ్ధం చేసినట్లు ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్ వినోద్ లపై నమోదు చేసిన కౌంటర్ కేసులను పోలీసులు ఎత్తివేయాలని, నిందితుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు విష్ణులను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ 26 కోట్లను తక్షణం విద్యార్థుల కుటుంబాలకు చెల్లించాలని, ప్రధాన నిందితులు మోహన్ బాబు, మంచు విష్ణు లతోపాటు ఘటనలో ఉన్న బౌన్సర్లు, ఇతర దోషులను అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేసారు. సీపీఎం పార్టీ నాయకుడు తిరుమలై రెడ్డి మాట్లాడుతూ మోహన్ బాబు విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల వద్ద అక్రమంగా ఫీజులు పేరుతో వసూలు చేయడాన్ని ప్రశ్నిస్తే కిడ్నాప్ చేస్తారా? అని ప్రశ్నించారు. మోహన్ బాబు నీచ సంస్కృతిని మానవతావాదులందరూ కూడా ఖండించాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థలో రౌడీలు, గుండాలు, బౌన్సర్లను పెట్టుకొని ప్రశ్నించిన వారిపై బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి చర్యలుకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కిడ్నాప్ కు పాల్పడిన యూనివర్సిటీ పీఆర్వో సతీష్ ను, బౌన్సర్లను ఈ సంఘటనకు కారకులైన మోహన్ బాబును, కుమారుడు విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వివాదాలకు కారణమవుతున్న మోహన్ బాబు యూనివర్సిటీ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమం లో కేవీపీస్ మండల కార్యదర్శి విజయ భాస్కర్ డప్పు కళాకారుల సంఘము అధ్యక్షులు అరుల్, కుమార్, రత్నయ్య, రామయ్య,అర్జున్, కిష్టయ్య, యలయ్య, బాబు సపంత్, భాస్కర్, కథవారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

- సూర్య ఘర్ ఎన్ మాస్ పవర్ ప్రాజెక్ట్ కంపెనీ వారి సహకారంతో 7 కిలోవాట్ల
- రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసారు - ఆధునిక లాకర్ల ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో టౌన్ బ్యాంక్ చైర్మన్ ఎస్. ఖాదర్ బాష ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనలతో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో బ్యాంక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "7 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్"తో పాటు పెద్ద సైజ్ ఆధునిక "లాకర్లను" ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ,తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ బ్యాంక్ చైర్మన్ ఎస్.ఖాదర్ భాష మాట్లాడుతూ, శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నట్టే, కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌ను కూడా అదే అభివృద్ధి బాటలో నడిపిస్తానని స్పష్టం చేశారు.అలాగే బ్యాంక్‌కు త్వరలోనే ఏటీఎం. ప్రారంభోత్సవం నిర్వహిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బ్యాంక్ ఆధునీకరణ చర్యలు పట్టణ ప్రజలకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడంలో కీలకంగా నిలవనున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, బ్యాంకు సీఈవో ధనంజనేయులు, కూటమి నాయకులు , బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు భారత ప్రభుత్వం సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది

- సతత్ పథకం కింద గ్రీన్ ఎనర్జీ సంస్థ ఆంధ్రప్రదేశ్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది
- పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహద పడనుంది
- దేశంలో ఏర్పాటు చేసిన సి బి జి ప్లాంట్ల వివరాలు కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర పెట్రోలియం, ప్రకృతి వాయువు మంత్రిత్వశాఖ
- కిత పూర్వకంగా సమాధానమిచ్చిన యూనియన్ మినిస్టర్ సురేష్ గోపి

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

ప్రపంచాన్ని వణికిస్తున్న ముప్పులలో కాలుష్య ఒకటని. నేపథ్యంలో భారత ప్రభుత్వం కాలుష్య నివారణకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి,సతత్ పథకం కింద గ్రీన్ ఎనర్జీ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్లో కూడా సతత్ పథకం కింద గ్రీన్ ఎనర్జీ సంస్థ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు నడుంబిగించిందనీ తెలియజేశారాయన. సి బి జి ప్లాంట్ల ఏర్పాటు వల్ల పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు కల్పనకు దోహద పడనుందని వెల్లడించారు.శీతాకాల పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. గురువారం భారత దేశంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి, సతత్ పథకం కింద భారత దేశంలో ఏర్పాటుచేసిన స్థిరమైన ప్రత్యామ్నాయం ఆఫ్ అఫోర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సి బి జి) ప్లాంట్‌ల సంఖ్య ఎంత. సి బి జి ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి ఉద్యోగస్థులకు ఆయిల్ ,గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు జారీ చేసిన ఇంటెంట్ లెటర్‌ల మొత్తం సంఖ్య .2023-24 నాటికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన సి బి జి ప్లాంట్‌ల మొత్తం సంఖ్య ఎంత సి బి జి ప్లాంట్‌ల సంఖ్యను పెంచడానికి పథకాన్ని విస్తరించడానికి ప్రభుత్వం ఏవైనా ప్రణా ళికలను కలిగి ఉందా, అయితే, దాని వివరాలను తెలియజేయాలని కేంద్ర పెట్రోలియం మరియు ప్రకృతి వాయువు మంత్రిత్వశాఖను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర పెట్రోలియం, ప్రకృతి వాయువులు మంత్రిత్వశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి. సి బి జి ప్లాంట్ల సమాచారాన్ని , లిఖిత పూర్వకంగా తమకు అందించినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు తెలిపారు. దేశవ్యాప్తంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ సి బి జి ప్లాంట్‌లను ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించే దృష్టితో, ప్రభుత్వం గోబార్ధన్ చొరవ కింద బహుళ మినిస్ట్రీలు, విభాగాలను కలుపుతూ "హోల్ ఆఫ్ గవర్నమెంట్" విధానాన్ని అనుసరిం చిందని చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా సి బి జి ప్రాజెక్ట్‌లకు సతత్ పథకం మద్దతు ఇస్తోందన్నారు. అంతేకాకుండా సంస్థాగత సౌకర్యాలను అందిస్తోందనీ,.. ఈ సౌకర్యాలలో సతత్ - చొరవ కింద ఓజిఎంసి లతో దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా సి బి జి సేకరణకు హోమీ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మినిస్ట్రీ ద్వారా నేషనల్ బయో ఎనర్జీ ప్రోగ్రామ్ అంబ్రెల్లా స్కీమ్ ద్వారా, కేంద్ర



ఆర్థిక సహాయాన్ని అందిస్తుందిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం, ప్రకృతి వాయువులు మంత్రిత్వశాఖ అందించిన వివరాల ద్వారా తెలుస్తోందని ఆయన తెలియజేశారు.స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కింద మునిసిపల్ సాలిడ్ వేస్ట్-బేస్డ్ సి బి జి ప్రాజెక్ట్‌లకు అదనపు కేంద్ర సహాయం.ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 కింద సి బి జి ప్లాంట్‌ల నుండి ఉత్పత్తి చేయబడిన బయో-మ్యాన్యూర్‌ను ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మ్యాన్యూర్ , లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మ్యాన్యూర్‌గా చేర్చడం.., డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ ద్వారా సి బి జి ప్రాజెక్ట్‌ల నుండి ఉత్పత్తి చేయబడిన ఆర్గానిక్ ఫెర్టిలైజర్‌ను ప్రోత్సహించడానికి మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్.., కేస్ టు కేస్ బేసిస్‌పై సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా సి బి జి ప్రాజెక్ట్‌లను 'వైట్ కేటగిరీ'లో చేర్చడం. ఆర్బిఐ .ద్వారా ప్రియారిటీ సెక్టార్ లెండింగ్ కింద సి బి జి ప్రాజెక్ట్‌ల చేర్చడం.సి బి జి ప్రాజెక్ట్‌ల ఫైనాన్సింగ్ కోసం వివిధ బ్యాంకుల నుండి లోన్ ప్రొడక్ట్స్ పెట్రోలియం , ప్రకృతి వాయువు మంత్రిత్వ శాఖ సిజిడి . నెట్‌వర్క్‌లో సిఎన్జి తో సి వి జి సమకాలీ కరణకు మార్గదర్శకాలు జారీ చేయడం చేస్తోందన్నారు. అదే సమయంలో సిజిడి నెట్‌వర్క్ , జాతీయ గ్యాస్ గ్రిడ్‌లో సి బి జి.ని ఇన్‌జెక్షన్ చేయడానికి పైప్‌లైన్ మౌలిక సదుపాయాల డిపిఐ అభివృద్ధి కోసం బయోమాస్ అగ్రిగేషన్ మెషినరీ బి ఏ ఎం స్కీమ్‌ను సేకరించడానికి సి బి జి.ఉత్పత్తిదారులకు మద్దతు అనే పథకం ద్వారా తోడ్పాటునందిస్తుందన్నారు. సిజిడి నెట్‌వర్క్‌లో సిఎన్జి (టి) , పిఎన్జి (డి) సెగ్మెంట్‌లో సి బి జి దశలవారీగా అమ్మకం వంటి చొరవలను తీసుకుందనీ. సతత్ కింద, కొనసాగుతున్న చొరవ, 1086 క్రియాశీల ఇంటెంట్ లెటర్‌లు (ఎల్ఓఐ) సి బి జి.ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి ఉద్యోగస్థులకు ఆయిల్ , గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు (ఓజిఎంసిలు) జారీ చేశాయని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ పేర్కొన్నారు. సి బి జి ప్లాంట్‌లను ఏర్పాటు చేయడం పార్టీలు వారి స్వతంత్ర సాంకేతిక-వాణిజ్య అంచనా ఆధారంగా నిర్వహిస్తారన్నారు. గోబర్ధన్ పోర్టల్‌లో ఉద్యోగస్థులు నివేదించిన ప్రకారం, 31 డిసెంబర్, 2025 నాటికి, సతత్ చొరవతో సహా గోబర్ధన్ కింద మొత్తం 189 కంప్రెస్డ్ బయోగ్యాస్ సి బి జి ప్లాంట్‌లు ఏర్పాటు చేయబడ్డాయనీ, వీటిలో 7 ప్లాంట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని ఆయన సవివరంగా తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లు మరమ్మత్తులు రూ.2.55 కోట్లు మంజూరు- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి

- పిచ్చాటూరు లో సంక్షేమ హాస్టల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే
- బాధిత కుటుంబాలకు రూ.1.20 లక్షలు చెక్కు పంపిణీ
- శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

సత్యవేడు నియోజకవర్గంలోని 21 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు రూ. 2.55 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే పిచ్చాటూరు లోని బాలికల బీసీ సంక్షేమ హాస్టల్, బాలురు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను ఎమ్మెల్యే ఆదిమూలం పరిశీలించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం లోని మొత్తం 21 సంక్షేమ హాస్టళ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం రూ. 2.55 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా తమ ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం మండలంలోని కారూరు గ్రామానికి చెందిన అనారోగ్య బాధితులు కుప్పయ్య, నాగేశ్వర రావు, ఎం.విష్ణు లకు రూ. 1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ :** మండలంలోని రామగిరి లో వెలసియున్న శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పోస్టర్ లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లవుల కాలం నాటి ప్రాచీన దేవాలయం అయిన శ్రీ వాలీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, బీజేపీ నేత పాల పద్మనాభం, టీడీపీ నేతలు రవి రెడ్డి, వాసు రెడ్డి, మురళి, డిల్లీ బాబు, రవి, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపేడులో రక్షిత మంచినీరు ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి -శ్రీకాళహస్తి రూరల్



శ్రీ కాళహస్తి మండలం లోని ఎంపేడు గ్రామంలోని పీహెచ్ హాస్పిటల్ నందు జూ= ఫండ్ కింద ఇండోస్ కాఫీ వర్క్స్ కంపిని వారిచే రక్షిత మంచినీటి ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి హచ్ సి హాస్పిటల్ ను మరింత అభివృద్ధి చేస్తాను అని తెలియజేశారు. అలాగే హాస్పటల్ కు కావలసిన పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ కాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ కు రెండు లక్షల విలువ చేసే పరికరాలు అందించడానికి ముందుకు వచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్,తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి,యునిట్ ఇంచార్జ రమేష్ నాయుడు,పీహెచ్ హాస్పటల్ సిబ్బంది మరియు ఇండోస్ కాఫీ వర్క్స్ ప్రతినిధులు మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**-14 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, జరిమానా విధించబడింది**
**-చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్**
**-చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ**



ప్రజాభూమి ప్రతినిధి -- చిత్తూరు:

మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ కోరారు. గురువారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో, చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వీరిని 5వ తేదీ చిత్తూరు కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి కావలి నాగరాజు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున, మొత్తం 14 మందికి రూ. 1,40,000/- జరిమానా విధించారన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని హెచ్చరించామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం, మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చన్నారు. రెండవసారి నేరం చేస్తే రూ. 15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చన్నారు. కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు, రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు.

# సూళ్లూరుపేటలో ప్రత్యేక చర్యలు చేపడుతున్న డిఎస్పి చెంచుబాబు



ప్రజా భూమి ప్రతినిధి - సూళ్లూరు

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వద్ద జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి నివారణకు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆదేశాలతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు ఇరువైపుల బారికేడ్స్ ఏర్పాటు చేశారు. చైన్ సహాయంతో హైవే నుంచి సూళ్లూరుపేటలోకి వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గం కల్పించారు. దీంతో అడ్డదారిలో వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేశారు. రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం చేయవద్దని హైవే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు

# సూళ్లూరుపేట హాస్పిటల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం

### ముఖ్యఅతిథిగా కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి - తిరుపతి

జిల్లా సూళ్లూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ ఆధ్వర్యంలో కమిటీ మెంబర్లు, హాస్పిటల్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేం పెద్దది రానా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయశ్రీ కి ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో సిబ్బంది హాజరు తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు తదుపరి శాసన సభ్యురాలు మాట్లాడుతూ హాస్పిటల్ లో వసతులు, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లకు అందించాల్సిన సహాయ సహకారాలను, హాస్పటల్ సిబ్బంది పనితీరు, హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన కార్యాచరణ మొదలగు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. హాస్పిటల్ నందు ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకుని రావాలని, పర్సనల్ గా నాకు ఫోన్ చేసి తెలియపరచాలని, హాస్పటల్ సిబ్బంది వచ్చిన పేషంట్లతో స్నేహభావంతో మెలగాలని తెలిపారు. పై కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నెయ్య, ఏఎంసీ చైర్మన్, తెదేపా టౌన్ అధ్యక్షులు ఆకుతోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కుష్ఠువ్యాధిపై అవగాహనా కార్యక్రమం

### నెరబైలు, చింతగుంట లో అవగాహనా కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ సుమంత్



ప్రజాభూమి ప్రతినిధి :యర్రావారిపాలెం

యర్రావారిపాలెం మండలం నెరబైలు పి హెచ్ సి డాక్టర్ సుమంత్ చింతగుంట నెరబైలు లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ కుష్ఠువ్యాధి అనేది మైకోబ్యాక్టీరియా లెప్రే బ్యాక్టీరియా వల్ల చర్మం నరాలు మరియు కళ్ల ను ప్రభావితం చేసే దీర్ఘకాళిక అంటువ్యాధి. కానీ మన ప్రజల్లో ఉన్న అపోహ లాగా అంటుకునే వ్యాధి కాదు అనితెలిపారు. ప్రాథమిక దశ లో గుర్తిస్తే ఎలాంటి వైకల్యం రాదని తెలిపారు. కుష్ఠువ్యాధి అంటువ్యాది కాదు, తాకడం వల్ల రాదని సుమంత్ తెలిపారు.ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స సకాలంలో తీసుకుంటే కుష్ఠువ్యాది, క్యాన్సర్ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు అని డాక్టర్ సుమంత్ తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు.




# విద్యార్థులను సమాజ సేవలో భాగస్వామ్యం చేయండి

### -శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహామూర్తి



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

సమాజ సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహ పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా స్థానిక ఆర్పీబిఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పీ నరసింహామూర్తి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కృషి చేయాలన్నారు. అలాగే శిక్షణ పొందిన స్కౌట్స్ మాస్టర్లు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ, సేవభావం వంటి ఉన్నత విలువలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. శివరాత్రి ఉత్సవాలకు కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, లీడర్ అఫ్ ద కోర్స్ జి. వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ ఎం వెంకటయ్య జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, రాష్ట్ర పరిశీలకులు డి.ఎల్ నారాయణ, స్కౌట్స్ మాస్టర్లు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 06 ఫిబ్రవరి 2025

# నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- మత్తుకు దూరంగా ఉండండి.
- డ్రగ్స్ వద్దు బ్రో, ఇది నీ జీవన విధానాన్ని చంపుతుంది
- మీ భవిష్యత్తు ప్రకాశవంతంగా మార్చుకోండి
- పుస్తకాలు పట్టుకోవడం మీ భవిష్యత్తు, మత్తు పదార్థాలు మరిచిపోవడం మీ జీవితం

ప్రజాభూమి ప్రతినిధి -- చిత్తూరు:

నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు, కావున యువత మట్టుకు బానిస అవ్వకుండా వుండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కోరారు. గురువారం పి.సి.ఆర్ కళాశాల నందు నిర్వహించిన మత్తు పదార్థాల నివారణ మరియు అక్రమ రావాణపై అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాల బారిన పడితే వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు కుటుంబాలు, సమాజం, దేశం మొత్తం నష్టపోతుందని అన్నారు. మత్తు పదార్థాలు క్షణిక ఆనందం మాత్రమే ఇస్తాయని, కానీ జీవితాంతం వెంటాడే నష్టాన్ని మిగులుస్తాయని స్పష్టం చేశారు. "డ్రగ్స్ వద్దు -- డ్రీమ్స్ కావాలి" అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి తన జీవిత సూత్రంగా మార్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల విషయంలో చాలామంది మొదట "ఒక్కసారి లేదా రెండుసార్లు మాత్రమే" అంటూ ప్రారంభిస్తారని, కానీ కొన్ని రోజుల్లోనే అది అలవాటుగా మారి చివరకు పూర్తిగా బానిసలుగా తయారవుతారని తెలిపారు. ఆ తర్వాత బయటపడటం చాలా కష్టమవుతుందని, ఇది నెమ్మదిగా మన జీవితాన్ని లోపల నుంచే ఖాళీ చేస్తుందని హెచ్చరించారు. అందుకే మొదటి అడుగే వేయకపోవడమే ఉత్తమ మార్గమని విద్యార్థులకు సూచించారు.



ప్రస్తుతం సమాజంలో మత్తు పదార్థాల ప్రభావం పెరుగుతోందని, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని కొంతమంది అక్రమ రవాణాదారులు మోసపూరిత మార్గాల్లో డ్రగ్స్ వ్యాప్తి చేస్తున్నారని చెప్పారు. ఎవరు తెలియని వ్యక్తులు ఏదైనా పదార్థాలు ఇచ్చినా వెంటనే తిరస్కరించాలని, ఇలాంటి ప్రయత్నాలు కనిపిస్తే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని పాఠశాలల తనిఖీల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగ్‌లలో పొగాకు ఉత్పత్తులు బయటపడటం తీవ్ర ఆందోళన కలిగించిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఇలాంటి అలవాట్లు మొదలైతే భవిష్యత్తులో మరింత ప్రమాదకరమైన మత్తు పదార్థాల వైపు వెళ్లే అవకాశం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్ల అధిక వినియోగం కూడా విద్యార్థుల జీవితాల్లో ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. అవసరానికి మించి మొబైల్ వాడకం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిపోతుందని, ఏకాగ్రత కోల్పోతారని వివరించారు. సోషల్ మీడియా, రీల్స్, ఆన్‌లైన్ గేమ్స్‌లో గంటల తరబడి సమయం వృథా చేయకుండా, ఆ సమయాన్ని చదువు, క్రీడలు, యోగా, సృజనాత్మక కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. మొబైల్ మీకు సేవకుడిగా ఉండాలి కానీ యజమానిగా మారకూడదని హితవు పలికారు. విద్యార్థులు పుస్తకాలను తమ మంచి స్నేహితులుగా చేసుకోవాలని, లక్ష్యాన్ని స్పష్టంగా పెట్టుకొని కష్టపడి చదువుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని చెప్పారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల ఉంటే విజయం తప్పకుండా మీ వెంటే వస్తుందని అన్నారు.



మత్తు పదార్థాలు మీ భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తాయని, విద్య మాత్రం మీ జీవితాన్ని వెలుగులోకి తీసుకువస్తుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన "ధైర్య స్పర్శ" కార్యక్రమం గురించి కూడా జిల్లా ఎస్పీ గారు వివరించారు. ప్రజలు సంచరించే ప్రాంతాలలో భయ వాతావరణం నెలకొన్న ప్రదేశాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని తిరిగి ప్రజలు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తిరిగే సురక్షిత ప్రాంతాలుగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిత్తూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా, మీ ప్రాంతంలో కూడా ఇలాంటి ప్రదేశాలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలా తెలియజేస్తే, వాటిని "ధైర్య స్పర్శ -- భయానికి ముగింపు -- భద్రతకు ఆరంభం" ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సహకరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా డ్రగ్స్ సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. సమాజం మొత్తం కలిసి ముందుకు వస్తేనే మత్తు రహిత సమాజాన్ని నిర్మించగలమని అభిప్రాయపడ్డారు. ఈరోజు మీరు తీసుకునే సరైన నిర్ణయాలే రేపటి మీ విజయానికి పునాది. మత్తుకు 'నో' చెప్పండి, జీవితానికి 'యెస్' చెప్పండి. పుస్తకాలను ఆయుధంగా చేసుకొని, లక్ష్యాలను జీవితంగా మార్చుకొని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగండి" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం కళాశాలలో పరీక్షలు మరియు క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ పి ఎస్ డా.తరుణ్ పహ్వా, చిత్తూరు ఎస్ డి పి ఓ టి.సాయినాథ్, చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర, క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరదయ్యపాలెం మండలంలో ఇంటి పన్నులకు డెడ్లయిన్ విధించిన ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి:వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల ప్రజలకు ఈనెల 15 లోపు ఇంటి పన్ను మొత్తం కట్టవలసిందిగా డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తెలిపారులి. వరదయ్యపాలెం మండలం లోని గ్రామ పంచాయతీల ఇంటి పన్నులు ఈనెల 15వ తారీకు లోపు ప్రతి ఒక్కరు కట్టి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ తెలిపారు డిమాండ్ నోటీసులు ప్రతి ఇంటికి ఇదివరకే పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇచ్చియున్నారని ఆయన తెలిపారు డిమాండ్ నోటీసు తీసుకున్న 30 రోజుల్లోపు పన్ను చెల్లింపులు జరిపి ఉండాలని లేనిచో వారికి ఫైనల్ నోటీసులు జారీ చేసి తదుపరి చెల్లించని పక్షంలో జప్తు చేసే అధికారము పంచాయతీ అభివృద్ధి అధికారులు కలిగియున్నారని కావున ప్రజలు అందరూ యు పి ఐ.ఆన్లైన్ చెల్లింపులు ద్వారా పన్నులు చెల్లించాలని ఆయన తెలిపారు.

## బలిజ కుల ఐక్యత రాజకీయ సాధికారత దిశగా ముందుకెళ్లాలి



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నింద్ర రాబోవు రోజులలో బలిజకుల ఐక్యత రాజకీయ సాధికారత దిశగా ముందుకెళ్లాలని ఆర్పిఎఫ్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ అన్నారు గురువారం మండల కేంద్రమైన నింద్రలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కన్నివేలు రాయల్ .బాలాజీ రాయల్ సహకారంతో జరిగిన శ్రీకృష్ణ దేవరాయల బలిజ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ బలిజ కులం రాజ్యాధికారం సాధించే విధంగా అందరూ ఐక్యంగా కలిసి ఉండాలని సూచించారు అదేవిధంగా ప్రతి మండలంలోని బలిజ సంఘం భవన ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు పలువురు ప్రణాళికలు. సూచనలు సంఘం ముందు ఉంచారు బలిజ సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మురళి రాయల్ .ఆంధ్రప్రదేశ్ జాతీయ కాపు సంఘం కార్యదర్శి గోపి రాయల్. నగరి నియోజకవర్గ జాతీయ కాపు సంఘ అధ్యక్షులు ఎంవి బాబు. త్యాగరాజన్ .బాలాజీ .రవి రాయల్. కేశవ రాయల్.శేఖర్ రాయల్, అయ్యప్ప రాయల్, మనీ రాయల్, గాలి గాంధీ, తదితరులు పాల్గొన్నారు

## 2 కేజీల గంజాయి కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్

### -సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మురళి



ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:

సత్యవేడు పోలీసు స్టేషన్లో నమోదు అయిన గంజాయి కేసుకు సంబంధించి పరార్లో ఉన్న మరో నిందితుడు దినకరన్(27)ను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించి ఎస్ఐ సాయినాథ్ చౌదరి కథనం మేరకు వివరాలు ఇలా. సత్యవేడు పట్టణం ఉలవ చేను కాలనీ సమీపంలో గంగ బ్రిడ్జి వద్ద 2025 డిసెంబరు మూడవ తేదీ రెండు కేజీల గంజాయితో యువకుడు మహేష్ పట్టు పడ్డారు.దీంతో పాటు నిందితుడి నుంచి మోటార్ సైకిల్ స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితుడు మహేష్ ఉలవ చేను కాలనీవాసిగా గుర్తించామన్నారు. అయితే దీనిపై కేసు నమోదు చేసి ఇంకా కొందరు ఉన్నట్టు తేల్చారు.ఈ నేపథ్యంలో పరాల్లో ఉన్న మరో నిందితుడు దినకరన్ను గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్ చౌదరి చెప్పారు.పైగా నిందితుడు పట్టణంలోని బీసీ కాలనీ చెందిన బాల సుబ్రమణ్యం కుమారుడుగా గుర్తించామన్నారు. ఇంకా పరార్లో ఉన్న వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మురళి మాట్లాడుతూ మండల పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉచ్చులో యువకులు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. మండలంలో ఎక్కడా కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపలు చోటు చేసుకుంటే సహించేది లేదన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిగా ఉంటుందన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం- ఎమ్మెల్యే పులివర్తి నాని

- గ్రామాల అభివృద్ధి తోనే..... రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- మీ ఊరికి.... మీ పులివర్తి నాని కార్యక్రమానికి విశేష స్పందన.





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలోని సొరకాయల పాల్యం, వెంకట్రామాపురం, కేకేవీ పురం గ్రామపంచాయతీలలో రెండవ రోజు మీ ఊరికి.....మీ పులివర్తి నాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.... ప్రజా సమస్యల పరిష్కరించి.... గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఏడాదిన్నర కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేస్తూ..... చంద్రగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నానని పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మండలంలోని రాయల చెరువు -అనుపల్లి, తిరుపతి కుప్పం బాదురు, వరమాల, గుండోడు కణం రహదారులను నిర్మించారన్నారు.



ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాల ద్వారా నెరవేర్చిందన్నారు. రైతుల, మహిళలు, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఏడాదిన్నర పాలనలో అభివృద్ధిలో చంద్రగిరి నియోజకవర్గం ఐదేళ్లు ముందుకెళ్లిందని పేర్కొన్నారు. అనంతరం మీ ఊరికి.... మీ పులివర్తి నాని సమావేశంలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, స్మశానవాటికల అభివృద్ధి, ఇంటి పట్టాలు, పింఛన్ల మంజూరు కోసం ప్రజలు ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందజేశారు. పల్లెబాట కార్యక్రమానికి గ్రామాలలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సమస్యల పరిష్కారానికి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఎంపీడీవో పులి రాంసింగ్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉపేంద్ర రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, ఈతమాకుల ఉమాపతి నాయుడు, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, కాయం చంద్రశేఖర్ యాదవ్, నీలకంఠ చౌదరి, కే నరసింహారెడ్డి, ఆర్ గిరి నాయుడు, చంగయ్య యాదవ్, రాఘవేంద్ర నాయుడు, ముని కృష్ణయ్య, స్థానిక కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## అధిక దిగుబడికి మామిడిలో సమగ్ర పంట యాజమాన్యం ముఖ్యం : రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం-

మామిడిలో అధిక దిగుబడిన పొందటానికి సమగ్ర పంట యాజమాన్యం రైతన్నలు ముఖ్యంగా చేపట్టాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు.కొకొకోలా ఫౌండేషన్ వారి సౌజన్యంతో చేపట్టిన మామిడి ప్రదర్శన క్షేత్రాలను గురువారం రామచంద్రా పురం మండలంలోని నేత కుప్పం రాయల చెరువు కొత్త వేప కుప్పం పంచాయతీలలో కెవికె శాస్త్రవేత్తలు సందర్శించారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ సమగ్ర పోషక మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించి నట్లయితే చీడపీడలను సమర్థవంతంగా నివారించి అధిక నాణ్యమైన దిగుబడులను పొందవచ్చునని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పూత ఒకేసారి రావడానికి మల్టి-కె 10గ్రాములు, వేపనూనె 3మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఇది వరకే సూచించామని గుర్తు చేసారు.అదే విధంగాహా తేనె మంచు పురుగు నివారించేందుకు మామిడి పచ్చి పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగుల నివారణకు బివిఎం - 1మిలీ మరియు బేసి ఫోర్స్ 1మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి రెండు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు,బూడిద తెగులు నివారణకు వేపనూనె 1మి.లీం సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఇలాంటి మెలుకువలను తెలియ చేయటానికి కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో కోకో కోలా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో మామిడిలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ శిక్షణ సమయంలోనే మల్టి కె,మాంగో స్పెషల్, వేపనూనె వంటిజీవ సంబంధిత జీవన ఎరువులను రామచంద్రాపురం, చిన్నగొటిగల్లు, ఎర్రావారిపాళెం, చంద్రగిరి,పుత్తూరు, వడమాలపేట,పులిచర్ల మరియు రొంపిచర్ల మండలాలకు చెందిన రైతులుకు కెవికె ద్వారా ఉచితంగా పంపిణీ చేసామని చెప్పారు.వాటికి అదనంగా చీడ పీడల నుంచి క్రిముల నుంచి రక్షణ పొందటానికి బయో పెస్టిసైడ్స్ ని రైతులకు వారి వారి గ్రామాలకు వెళ్లి మామిడి పంటలను పరిశీలిస్తూ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే గురువారం రామచంద్రాపురం మండలంలో పలు గ్రామాలను సందర్శించి మామిడి పంటలను పరిశీలించామన్నారు.రైతులు బయో పెస్టిసైడ్స్ ని పిచికారి చేసిన అనంతరం నాలుగైదు రోజులు తర్వాత పంటను ప్రతిరోజు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకను ఏవైనా పురుగులు కనబడితే రెండవసారి కూడా తాము అందించిన బయో పెస్టిసైడ్స్ ని వారం నుంచి 15 రోజులు లోపు తిరిగి నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు.ఇచ్చిన జీవ సంబంధమైన మందుల వాడకంలో ఏమైనా సందేహాలు ఉంటే రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించాలని తెలిపారు.కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, అనిల్ కుమార్ మరియు రాస్ సిబ్బంది సాయి,చంద్ర బాబు, నీరజ్ రైతులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్యం పరిసరాల పరిశుభ్రత పై డ్వాక్రా సంఘు సభ్యులు అవగాహన పొందాలి - సెర్ప్ సహాయ ప్రాజెక్టు అధికారి టి ధనుంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

పారిశుధ్యం,పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు పై ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు అవగాహన పొందాలని పొందాలని సెర్ఫ్ సహాయ ప్రాజెక్టు అధికారికి ధనుంజయ రెడ్డి పిలుపునిచ్చారు. మూడో రోజు గురువారం మండల సమైక్య కార్యాలయంలో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెరిడేషన్ మాడ్యూల్ 3 శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏపీఎం ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు పారిశుధ్యలోపం పై జరిగినష్టాన్ని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత లేకుంటే జరిగే పరిణామాలను తెలుసుకోవాలని కోరారు. అన్ని రంగాలలో మోడల్ క్లస్టర్ లెవెల్ ఫెరిడేషన్ సాధనకు దృష్టి నుంచి బౌద్ధకమైన మార్పు నుంచి సుస్థిరమైన సంస్థలను అభివృద్ధిపరిచే ఒక ఆదర్శ వనరుల సంస్థగా అభివృద్ధి చెందాలని తెలిపారు. వాస్ కార్యక్రమాల లతో ముందుచూపుతో నాణ్యత ప్రమాణాలు శక్తి సామర్థ్యాలు మౌలిక సదుపాయాలు ఆర్థిక వనరులను అందుకొనుటకు కావలసిన మార్గాలను




తెలుసుకోవాలని సూచించారు. పారిశుధ్యంలో మరుగుదొడ్లు 100% వినియోగించుకోవడం, ఏదైనా రిపేర్లు కోసం సంఘాల ద్వారా రుణాలు అవసరమైతే అందజేసే విధంగా ప్రాణాలికలు చేసుకోవాలని తెలిపారు. సంఘాల సమావేశంలో ప్రభుత్వ పథకాలను తెలిపి నీరు, పారిశుద్ధ్యం, పరిశుద్ధ రుణాలను పొందే విధంగా వివోఏలు కృషి చేయాలని కోరారు. గమ్యం చేరుకోవడానికి అన్ని అభివృద్ధి సూచికలను అందుకునేందుకు సభ్యులు, గ్రామ సంఘాలు, మండల సమైక్య పాత్రలపై తగిన శిక్షణ ఇవ్వడం జరిగింది. అవగాహన పొంది అన్ని అంశాలలో అభివృద్ధి సాధించే విధంగా చూడాలన్నారు. ఎం సి ఎల్ ఎఫ్ ఎస్ నుంచి స్వయం సహాయక సంఘాల ద్వారా తయారుచేసిన ప్రణాళికలు అమలు చేసి 37 గ్రామ సమాఖ్యలు అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కి ధనుంజయ రెడ్డి సీసీలు అరుణ్ కుమార్, నిమ్మి, నాగేంద్రరావు, రాజేశ్వరి, ఎం ఎస్ అధ్యక్షురాలు రామ తులసి,కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి,అకౌంటెంట్ మల్లిక,ఎంఎస్సీ మెంబర్లు పాల్గొన్నారు.

# అవిలాల చెరువును తిరుపతికి తలమానికంగా తీర్చిదిద్దుతాం -తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

- అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- క్షేత్రస్థాయి పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్ :



తిరుపతి నగరం చెంతన ఉన్న అవిలాల చెరువును అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతంగా మరియు పర్యావరణ హిత కేంద్రంగా అభివృద్ధి చేయడమే మన లక్ష్యమని తిరుపతి నగరాభివృద్ధి సంస్థ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావుతో కలిసి ఆయన అవిలాల చెరువు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి



ఆశయాల మేరకు తిరుపతిని ఒక స్మార్ట్ సిటీగా మాత్రమే కాకుండా, ఆహ్లాదకరమైన నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అవిలాల చెరువును తిరుపతి ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని,తుడా చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటని తెలిపారు. పేరూరు చెరువు నుండి సప్లై చానల్స్ ద్వారా మంచినీటిని అవిలాల చెరువుకు అనుసంధానిస్తామని అన్నారు. తిరుపతి లో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువు చుట్టూ రివిట్‌మెంట్ బండ్ (గట్టు) బలోపేతం, సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ వంటి చేపట్టవలసిన పనులను చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పరిశీలించారు. రాబోయే వర్షాకాలం లోపు కీలక పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా చెరువు పరిసరాల్లో భారీగా మొక్కలు నాటాలని, 'గ్రీన్ బెల్ట్' అభివృద్ధి చేయాలని సూచించారు. పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ ఏర్పాటుపై చర్చించారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా నిర్మించాల్సిన డైవర్షన్ ఛానల్స్ నిర్మాణాలపై చర్చించారు. రాత్రి సమయంలో సందర్శకులకు ఇబ్బంది కలగకుండా సోలార్ విద్యుత్ దీపాలు మరియు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవిలాల చెరువుకు అభివృద్ధి చెందితే దాదాపు 1000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. నీరు కలుషితం కాకుండా అత్యాధునిక సాంకేతికతను వినియోగించేలా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ బోటింగ్ సౌకర్యం కల్పించే దిశగా కూడా మేము ఆలోచిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నిధుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి రూరల్ తహసీల్దార్ జనార్ధన్ రాజు, తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, ల్యాండ్ ఆఫీసర్ సుజన, రిటైర్ ఆర్డీఓ బాబయ్య, ఎస్ ఈ రవీంద్రయ్య, హార్టికల్చర్ అధికారి మాలతి, సర్వేయర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# స్పర్శ కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

## ప్రధానోపాధ్యాయులు చెంచురెడ్డి సందేశంతో ప్రారంభించారు - హెల్త్ సూపర్వైజర్ కామరాజు

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట:




రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు క్రొత్త లెప్రసీ కేసులు గుర్తించే స్పర్శ కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. రేణిగుంట మండలంలోని గాజుల మండ్యం గ్రామంలోగల శ్రీ సాయి గణేష్ ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెంచురెడ్డి సందేశంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు తిరుపతి జిల్లా కలెక్టర్ సందేశాన్ని విద్యార్థులకు చదివి వినిపిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ లెప్రసీ రోగుల పట్ల ఇచ్చిన నినాదం "వివక్షతను రూపుమాపడం,వారి గౌరవాన్ని కాపాడడం" అనే విషయం గురించి విద్యార్థులకు,గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామరాజు ప్రసంగిస్తూ శరీరంపైన స్పర్శలేని రాగి రంగు మచ్చలు, పొడలు,నొప్పి లేని పుండ్లు,కళ్ళు పూర్తిగా మూయలేక పోవడం, కనుబొమల మీది, కనురెప్పల మీది వెంట్రుకలు



రాలడం, చెవి,ముక్కు తమ్మెలు మందంగా మారి ఉండడం, నూనె పూసినట్లు నిగనిగ లాడే చర్మం ఉంటే అవి కుష్ఠు వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని పేర్కొన్నారు.కుష్ఠ వ్యాధి మైకో బాక్టీరియం లెప్రే అనే సూక్ష్మక్రిమి వలన వ్యాపిస్తుందని,ఒకరి నుంచి ఒకరికి డ్రాప్లెట్స్ ఇన్ఫెక్షన్, లేదా రోగితో దీర్ఘకాల సంబంధం కల్గి ఉంటే రావచ్చని తెలిపారు. అంతేకానీ కుష్ఠు వ్యాధి ఏ పాపం లేదా శాపం వలన రాదని అది ప్రజలలో ఉన్న అపోహ మాత్రమేనని పేర్కొన్నారు.ఎవరికి వారే స్వయంగా పైన పేర్కొన్న లక్షణాలు తమకు ఉన్నాయేమో పరీక్షించుకోవడం మేలని,స్వీయ పరీక్ష ఎంతో శ్రేష్టం మరియు సులభం అని పేర్కొన్నారు.అలాంటి లక్షణాలు ఉంటే వ్యాధి నిర్ధారణకై ఆశకార్యకర్త, ఏఎన్ఎమ్ లేదా ఎమ్మెల్ హెచ్పీల ద్వారా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు.కుష్ఠువ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన బహుళ ఔషధ చికిత్సమందులు ఉచితంగా అందించడం, అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.అంగ వైకల్యం గల కుష్ఠు వ్యాధిగ్రస్తులకు చెప్పులు కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. విద్యార్థులకు ఫిబ్రవరి 17వతేదీన జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆరోజు ప్రతి విద్యార్థి తప్పక ఆల్బెండజోల్ మాత్రను నమిలి మ్రింగాలని సూచించారు. విద్యార్థులలో రక్తహీనత రూపుమాపడానికి ఈ మాత్ర ఎంతో మేలు చేస్తుందని పాఠశాల యాజమాన్యం పై కార్యక్రమం జయప్రదమయ్యేలా సహకరించాలని సూపర్వైజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సుభాషిణి, ఎమ్ఎల్హెచ్పీ తేజ, ఆశాకార్యకర్తలు సరస్వతి, చాముండేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి అభివృద్ధికి జిల్లా అధికారుల కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధి తరహాలో స్వర్ణ చంద్రగిరి సమగ్ర అభివృద్ధి జిల్లా అధికారులు ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పనులు చేపట్టి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి పై తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని శ్రీమతి సుశీల దేవి మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లో భాగంగా వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి దిశగా.. నూతన రకాలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. యూరియా వాడకం తగ్గించేలా ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపేలా చూడాలన్నారు. చిరు ధాన్యాలు మొగ్గు చూపుతూ.. పిఎండిఎస్, కిట్స్ అందజేయాలన్నారు. ఆదాయ వనరులు పెంచేలా పాల దిగుబడికి చర్యలు చేపట్టాలన్నారు. రైతు బజార్లో ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. ఉద్యానవనం పై రైతులు ఆసక్తి చూపేలా మామిడి తోటలకు సంబంధించి మ్యాంగో ఫ్రూట్స్ కవర్స్ అందరికీ అందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చంద్రగిరిలో ఎన్ని చెరువులు ఉన్నాయో గుర్తించి మత్స్య శాఖ ద్వారా ఆధారపడి జీవించే రైతులకు తోడ్పటు నివ్వాలన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్ లో భాగంగా విద్యా శక్తి పథకాన్ని అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పనులు పూర్తి కావాలన్నారు. 100 శాతం పదవ తరగతి ఫలితాలు వచ్చేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో పానెల్ లు ఏర్పాటు, మౌలిక వసతులు అందించేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించే దిశగా నిత్యం హెల్త్ చెకప్, యోగ క్లాసులు నిర్వహించేలా చూడాలన్నారు. స్వర్ణ చంద్రగిరి లో ప్రతి ఒక్కరికి రూఫ్ టాప్ సోలార్ లు ఉండాలని తెలిపారు. అర్హులైన వారికి ఇండ్లు మంజూరా చేసేలా చూడాలని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి నీటి కొళాయి కనెక్షన్ ఉండేలా చూడాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు సంబంధించిన అన్ని ప్రపోజల్స్ పంపాలని తెలిపారు. ఏ బి హెచ్ ఏ 100 శాతం జనరేట్ నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో కొన్ని భవనాలు ప్రారంభ దశలో మిగిలినవి కూడా పూర్తి కావాలని తెలిపారు. పోషణ్ 2.0 పథకం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరికి శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని తెలిపారు. ఎంపీడీవోలు అందరూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తిచేసేలా చూడాలని, ఆధార్, బర్త్ సర్టిఫికెట్ అందరికీ ఉండేలా చూడాలన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఎన్ ఆర్ జి ఎస్ కింద స్వర్ణ చంద్రగిరికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని తెలియజేశారు. జిల్లా అధికారులందరూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విధానంలో స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధి లాగా 99శాతం స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వితరణ

ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:



శ్రీనివాసులు రెడ్డి ,శ్రీమతి అనిత దంపతుల ఆధ్వర్యం లో వారు మాస్టర్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. ఆ ట్రస్ట్ సభ్యులైన శ్యామసుందర్ ( చైనా ), కుమార్ ( టీచర్ ), జిష్ణు కుమార్ ( ముంబయి ), ప్రశాంతి ( బెంగళూరు ), మునికుమార్, నిషితా రెడ్డి ( చైనా ) సహకారంతో మొదటి సారిగా రాజేంద్ర అనే దివ్యాంగుడు కు ఎలెక్ట్రిక్ ట్రై సైకిల్



ను వితరణ గా ఇచ్చారు.భవిష్యత్తు లో కూడా సాయి మాస్టర్ దయ వలన ఇలాంటి కార్యక్రమాలు చేపడుతామని శ్రీనివాసులు రెడ్డి శ్రీమతి అనిత తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సాయి సత్సంగ కమిటీ సభ్యులు భాస్కర్, సుమన్ శాస్త్రి ,శాంతి,మునికుమార్, చారుమతి, లలిత, ప్రసన్న కుమార్, పళని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ ఫౌండేషన్ లో 40 మంది సభ్యులుగా కూడా కొనసాగుతారు. శ్రీనివాసులు రెడ్డి శ్రీమతి అనిత దంపతులకు వారి శ్రేయోభిలాషులు అభినందనలు తెలియచేశారు.

## అభివృద్ధి పథంలో సమన్వయ అడుగులు

### -తుడా చైర్మన్‌ను కలిసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. తుడా కార్యక్రమంలో దివాకర్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ప్రధానంగా తుడా పరిధిలోని నియోజకవర్గాల అభివృద్ధి ,ఉమ్మడి పనుల పురోగతిపై ఇరువురు నేతలు చర్చించారు. తుడా పరిధిలోని అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో పరస్పర సహకారం ఉండాలని వారు ఆకాంక్షించారు. సౌమ్యత కు, కార్యదక్షత కు మారుపేరైన డాలర్స్ దివాకర్ రెడ్డి నాయకత్వంలో తుడా మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి కి తుడా తరుపున సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు

# నగరి విద్యార్థులకు రైసింగ్ స్టార్స్2026 మెరిటోరియస్ అవార్డులు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నందు డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ విభాగము ఆధ్వర్యంలో రైజింగ్ స్టార్స్ 2026 మెరిటోరియల్ అవార్డులను నగరి డిగ్రీకళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్పోర్ట్స్, కల్చరల్, అకడమిక్, ఆల్ రౌండ్ డెవలప్మెంట్, నేషనల్ ఇంటర్నేషనల్ లెవెల్‌లో ప్రతిభ కనబరిచిన వారిలో ప్రతి కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డులకు ప్రభుత్వ అటానమస్ డిగ్రీకళాశాలలో తృతీయ సంవత్సరం బీకాం చదువుతున్న హరిప్రియ, ద్వితీయ సంవత్సరం బీఎస్సీ బోటనీ చదువుతున్న ? జెనిష్, ద్వితీయ సంవత్సరం బీఎస్సీ కెమిస్ట్రీ చదువుతున్న ఎ.రిషిత ఎంపికై మెడల్స్, మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారు. గురువారం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర రాజు ఎన్సీసీ కెప్టెన్ డాక్టర్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ూ కోఆర్డినేటర్ డాక్టర్ గోపి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వాతి, శ్రీకిరణ్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

ప్రజాభూమిప్రతినిధి – నగరి




మండలంలోని బుగ్గ అగ్రహారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గురువారం కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీని వైద్యసిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మోహనరూప కుష్టువ్యాధిపై అవగాహన ఏర్పరిచారు. అవగాహనతో వ్యాధి నిర్మూలన సాధ్యమన్నారు. కుష్ఠు వ్యాధి లక్షణాలున్నవారు పీహెచ్సీ వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే అధునాతన చికిత్సా విధానాల ద్వారా వ్యాధిని నిర్మూలించుకోవచ్చన్నారు. మైక్రో బ్యాక్టీరియా ప్రభావంతో ఈ వ్యాధి సోకుతుందని శరీరంపై రాజరంగు మచ్చలొస్తాయన్నారు. ఆ మచ్చల వద్ద దురద, స్పర్శ, నొప్పి ఉండవన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ఆశ, ఏఎన్ఎంలకు వివరాలు తెలపాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే బహుళ ఔషధ చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎంపీహెచ్ఈవో జనార్థన, హెల్త్ అసిస్టెంట్లు రవిచంద్రన్, శంకర్ రాజు, ఆషాలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘ నాయకుల పై బోన్సర్లతో దాడి చేయించిన మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలి: సి ఐ టి యూ




ప్రజాభూమి ప్రతినిధి నాయుడు పేట రూరల్

మోహన్ బాబు యూనివర్సిటీ, విద్యానికేతన్ కళాశాలలో విద్యార్థుల ఇబ్బందులు అధిక ఫీజులు వసూళ్లు విషయమై తెలుసుకునేందుకు వెళ్లిన విద్యార్థి సంఘ నాయకుల పై బౌన్సర్ లతో దాడి చేయించిన మోహన బాబు విష్ణు లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు శివకవి ముకుంద మాట్లాడుతూ తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ,విద్యా నికేతన్ కళాశాల కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ఉపాధ్యక్షులు వినోద్ పేద విద్యార్థులు చదువుతున్న స్కూల్లో, కాలేజీలలో వసతులు,అధిక ఫీజులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు పరిశీలించడానికి పోయిన విద్యార్థి సంఘ నాయకుల పై మోహన్ బాబు విష్ణు బాన్సర్లు పిడుగులు గుద్ధి, ఫైబర్ లాటితో కొట్టి,బూతులు మాట్లాడి దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించడం అన్యాయం అన్నారు.మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్ లతోపాటు మోహన్ బాబు,విష్ణు లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పోరాటాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు సతీష్ షేక్ అబ్దుల్,ఫయాజ్,మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం.. యమలోకానికి సోపానం

ప్రజాభూమిప్రతినిధి – నగరి




హెల్మెట్ లేని ప్రయాణం.. యమలోకానికి సోపానం అని సీఐ మల్లికార్జునరావు అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి నూతనంగా ప్రవేశపెట్టిన ధైర్య స్పర్శ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పర్యవేక్షణలో గురువారం హెల్మెట్ ప్రాముఖ్యతను వాహన దారులకు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సరిహద్దు ప్రాంతంలోను, ప్రమాదకర మలుపుల వద్ద హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేసే హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. హెల్మెట్ లేని వారిని గుర్తించి, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు హెల్మెట్ ధారణ చేయకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, హెల్మెట్ లేక పోవుట వలన తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి హెల్మెట్ చాలా అవసరమని, ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియ జేస్తు అవగాహన కల్పించారు. ఎస్ఐ విజయ్‌నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, ఫిబ్రవరి 06, 2026



# కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే తరలి వస్తున్న పెట్టుబడులు

**ముంబయి, మహారాష్ట్రలకు ధీటుగా ఏపీ ప్రభుత్వం**

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఆంధ్రప్రదేశ్ నాయకత్వం, కూటమి ప్రభుత్వ పాలన, రాష్ట్రానికి తరలివస్తున్న పెట్టుబడుల గురించే చర్చ జరుగుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. ఇది మాటల ప్రచారం కాదు, దేశవ్యాప్తంగా వచ్చిన సర్వేలు, గణాంకాలే దీనికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఏ సర్వే చూసినా ఆంధ్రప్రదేశ్ సుమారు 25.3 శాతం పెట్టుబడులతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని, పెట్టుబడుల విషయంలో ముంబయి, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలను కూడా వెనక్కి నెట్టిందని చెప్పారు. గతంలో పెట్టుబడిదారులు భయపడి పారిపోయిన రాష్ట్రానికి, ఇప్పుడు పెట్టుబడిదారులు పోటీ పడి రావడం కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి స్పష్టమైన ఉదాహరణ. ఉద్యోగాల విషయానికి వస్తే, మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉద్యోగాలు తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని తెలిపారు. మాటల్లో ఉద్యోగాలు కాదు, చేతల్లో ఉద్యోగాలు చూపించిన నాయకత్వం ఇదేనని అన్నారు. గత పాలనలో నిరుద్యోగ యువతను మోసం చేసిన పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారాయన్నారు. ఆర్థికాభివృద్ధిని చూసినా, జగన్ ప్రభుత్వంతో పోల్చితే కూటమి ప్రభుత్వంలో తలసరి ఆదాయం 12 శాతం పెరిగిందని గణాంకాలతో వెల్లడించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని, ఇది కూటమి ప్రభుత్వ పాలన ఫలితమేనని తెలిపారు. గాజువాకలో స్టీల్ ప్లాంట్‌కు నిధులు విడుదల చేయించి, ఆ ప్రాంత అభివృద్ధికి దిశ చూపడం ద్వారా అక్కడి ప్రజల ఆదాయ స్థాయి పెరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు, రాజకీయ కుతంత్రాలతోనే ఐదేళ్లు గడిచిపోయాయని చింతకాయల విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. మహిళలకు రక్షణ లేకుండా, న్యాయం దొరకకుండా చేసిన పాలన అది అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రం మహిళలను కించపరిచే ముందు నేరస్తులు భయపడే పరిస్థితి ఏర్పడిందని, ఇది చట్టపాలనకు నిదర్శనమన్నారు. నేరాల పరిస్థితిని కూడా పోల్చిచూపుతూ, గత ప్రభుత్వంతో పోల్చితే కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని చెప్పారు. పాలనలో క్రమశిక్షణ ఉంటేనే సమాజంలో భద్రత ఉంటుందని, ఇప్పుడు రాష్ట్రంలో అదే కనిపిస్తోందన్నారు. రాజధాని అమరావతి విషయంలో కూడా చంద్రబాబు నాయుడు చూపించిన నాయకత్వాన్ని గుర్తు చేశారు. అమరావతి కావాలనే ఉద్యమాలు, పోరాటాలు, అరెస్టులు, నిరసన వాతావరణం నుంచి బయటకు తీసుకువచ్చి, సుందరమైన రాజధానిగా అమరావతిని మళ్లీ అభివృద్ధి పథంలో పెట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఒకప్పుడు అమరావతి ఏ స్థితిలో ఉందో, ఇప్పుడు ఏ స్థాయికి చేరుకుందో గూగుల్ మ్యాప్‌లో చూస్తే చాలు స్పష్టంగా తెలుస్తుందన్నారు. అంతేకాకుండా, భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా గుర్తింపు పొందిన గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ప్రధాని చేతుల మీదుగా విశాఖలో శంకుస్థాపన చేయించిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌తో విశాఖ పేరు ప్రపంచ పటంపై మరింత బలంగా నిలిచిందన్నారు. పోర్టు సిటీల అభివృద్ధి ద్వారా తెలుగు ప్రజలు గర్వపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. మొత్తంగా చూస్తే, కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి, భద్రత, పెట్టుబడులు, ఉద్యోగాలు అన్నింటికీ నమ్మకమైన చిరునామాగా మారిందని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. గతంలో విధ్వంసం చూసిన రాష్ట్రం, ఇప్పుడు ప్రపంచం మాట్లాడుకునే స్థాయికి ఎదగడం చంద్రబాబు నాయుడు నాయకత్వానికి నిదర్శనమన్నారు.

# ఎమ్మిగనూరులో నేడు సీఎం చంద్రబాబు పర్యటన

మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. కలుగట్లలో జరిగే మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి 11.30 గంటలకు కలుగట్ల చేరుకుంటారు. గ్రామసభలో పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడతారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు రైతులతో ముఖాముఖి చర్చిస్తారు. చివరిగా కలుగట్లలో జరిగే పార్టీ క్యాడర్ మీటింగ్‌కు హాజరవుతారు. సాయంత్రం 5.30 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ eKYC కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. అయితే, కలుగట్ల గ్రామంలో 1,178 మంది రైతులకు శుక్రవారం కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.

# సిట్ రిపోర్ట్ పై విచారణ పేరుతో కొత్త డ్రామా

**అయినా రక్తికట్టించలేకపోయిన బాబు అండ్ కో**

**మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)చురక**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-



తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన ప్రచారానికి సిట్ రిపోర్ట్ తో చెక్ పడిందని, కథ అడ్డం తిరిగింది కాబట్టి ఇప్పుడు విచారణ కమిటీ అంటున్నారని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రా మయ్య (నాని) తెలిపారు. సిట్ ప్రభుత్వాన్ని తదుపరి చర్యలు తీసుకోమని చెప్పలేదని, దోషులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే చెప్పిందని ఆయన గుర్తుచేశారు. సిట్ రిపోర్ట్ లో జగన్మోహన్ రెడ్డి కానీ, ఇతర వైసీపీ నేతల పేర్లు ఎక్కడైనా ఉన్నాయా అని పేర్ని నాని ప్రశ్నించారు. ఏమీ లేకపో యినా రాజకీయం కోసం వైఎస్సార్సీపీపై మూకుమ్మడిగా విష ప్రచారానికి దిగారని అన్నారు. ప్రెస్ మీట్ లో పేర్ని నాని ఇంకేమన్నారంటే..చంద్రబాబు డ్రామాలకు సుప్రీంకోర్టు చెక్ నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయని అబద్ధాలు చెప్పిన చంద్రబాబు.. తన ప్రభుత్వం ద్వారా సిట్ ను నియమించి వాటినే రిపోర్ట్ లో ఇచ్చేద్దామని అనుకున్నారని, కానీ సుప్రీంకోర్టు సిట్ నియా మకంతో ఆయన ఆటలు సాగలేదన్నారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ కాబట్టి అన్నీ తేలిపోయే సరికి.. చంద్రబాబు తనను తదుపరి చర్యలు తీసుకోమని చెప్పిందంటున్నారు.

కానీ సిట్ చెప్పింది తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోమని. ఈ దోషుల్లో మీరు ఇంతగా విషం చిమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి గారి పేరు ఉందా అని అడుగుతున్నాం. ఈ సిట్ రిపోర్ట్ లో జగన్మో హన్ రెడ్డి గారి పేరు కానీ, అప్పటి దేవాదాయమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేరు కానీ, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, టీటీడీ ఈవో, జేఈవో ఎవరి పేర్లు ఉన్నాయో చెప్పండి. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం సిఫార్సు చేసిన అధికారులే ఇందులో ఉన్నారు. ఈ పాపం జగన్మోహన్ రెడ్డి గారెకి ఆపాదించేందుకు మీరు విశ్వప్రయత్నాలు చేస్తున్నారుజగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ అని, వెంకటేశ్వర స్వామికి హిందూ భక్తుల్ని తగ్గించేయడానికే ఇదంతా చేశారని నిర్లజ్జగా పిచ్చిమాటలాడుతున్న మీకు.. కల్తీ నెయ్యి నాలుగు ట్యాంకర్లు వాడి లడ్డూలు తయారు చేసినా నీచం అనిపించదు. జంతువుల కొవ్వు లేదని ఎవరు చెప్పారని అడుగుతున్న చంద్రబాబుకు ఉందని ఎవరు చెప్పారో బయటపెట్టాలి. చంద్రబాబు, పవన్, లోకేష్, పురందేశ్వరి తప్ప నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఎవరూ చెప్పలేదు. 80 ఏళ్ల వయసులో ఏం మూటగట్టుకుపోదామని చంద్రబాబూ ఈ డ్రామాలు ?, పవన్ కళ్యాణ్ ఒక్కో దశలో ఒకలా క్రిస్టియన్, ముస్లిం, సిక్కు, హిందువు అని మాట్లాడుతుంటారు. పీఏ అప్పన్నకు 4 కోట్ల 65 లక్షలు వచ్చాయని చంద్రబాబు చెప్పారు, ఈడీ మీ పీఏ శ్రీనివాస్ కు 2 వేల కోట్లు వచ్చాయని చెప్పింది మర్చిపోతున్నారు. ఈ ఆరోపణ రాగానే ఆయన విదేశాలకు పారిపోయాడు. మీరు తిరిగి ముఖ్యమంత్రి కాగానే అమెరికా నుంచి తిరిగి ఇక్కడ వాలిపోయాడు. జగన్మోహన్ రెడ్డిని రాజకీయం కోసం దెబ్బతీసి తానూ, తన కొడుకూ కలకాలం అధికారంలో ఉండాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. కాబట్టి రాష్ట్రంలో జరుగుతున్న అపచారాల్ని ప్రశ్నించాలని, కట్టడి చేయాలని అడగమని రాష్ట్రంలో స్వామీజీల్ని, ప్రవచనకారుల్ని, హైందవ వాదుల్ని పేర్ని నాని కోరారు.

# తిరుమల లడ్డూ విషయంలో వైసీపీది మహాపాపం

**శ్రీవారి పవిత్రత దెబ్బతీసేందుకే కుట్ర**

**కల్తీ నెయ్యి సరఫరాపై 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు**

**భగవంతుడు అంటే లెక్క లేదు...హిందూమతం పట్ల విశ్వాసం లేదు**

**ఈ వ్యవహారాన్ని వదిలి పెట్టం..దోషులపై చర్యలు తీసుకుంటాం**

**కల్తీ వ్యవహారంలో తప్పును అంగీకరించకపోగా క్లీన్ చిట్ అంటూ తప్పుడు ప్రచారం**

**కరడు గట్టిన నేరస్తులే అసత్యాన్ని నమ్మించే ప్రయత్నిం చేస్తారు**

**ఎన్డీఏ కూటమి హిందువుల సెంటిమెంట్‌ను పరిరక్షిస్తుంది**

**కూటమి తరపున ప్రజలకు వాస్తవాలు వివరిస్తాం**

**-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంతో డబ్బు దోచుకోవడంతో పాటు శ్రీవారి పవిత్రత దెబ్బతీయాలనేదే అసలైన కుట్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భగవంతుడు అంటే లెక్క లేదు... హిందూమతం అంటే విశ్వాసం లేదని, కల్తీ నెయ్యి వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. తిరుమల లడ్డూ విషయంలో గత పాలకులు మహా పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రులు లోకేష్, సత్యకుమార్, పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి, కేశవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఉమ్మడిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారం ప్రజలు, భక్తుల మనోభావాలకు సంబంధించింది. గత పాలనలో శ్రీవారి ప్రసాదం విషయంలో అపచారం చోటు చేసుకుంది. ఏడు కొండలవాడికి రెండు కొండలు చాలు అని నాడు అన్నారు. గత పాలనలో తిరుమల విషయంలో ఘోర అపచారానికి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ చాలా స్పష్టంగా కల్తీ జరుగుతోందని చెప్పినా పట్టించుకోకుండా యథేచ్ఛగా కొనసాగించారు. లక్షల మంది భక్తులకు అదే కల్తీ నెయ్యిని వాడిన లడ్డూను ప్రసాదంగా ఇచ్చి గత పాలకులు మహా పాపానికి పాల్పడ్డారు. గత ఐదేళ్లలో లడ్డూ ప్రసాదం తినాలంటేనే భక్తులు భయపడిన పరిస్థితి. మానసికంగా ఇబ్బందులు పడ్డారు. 2022లో వచ్చిన నివేదికను తొక్కిపెట్టారు. ఉద్దేశ పూర్వకంగా అక్రమాలు చేయడానికే గత పాలకులు నాటి నివేదికను దాచేశారు. గతంలో పని చేసిన చైర్మన్ పీఏ రూ.4 కోట్ల డబ్బులు లంచంగా తీసుకున్నారు"అని సీఎం వెల్లడించారు.

**నాడు తెలిసే తప్పు చేసి..నేడు ఎదురు దాడి**

అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో ప్రక్షాళన చేయటంలో భాగంగా తిరుమల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకున్నాం. నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిళ్లు తీయించాం. శాంపిళ్లు తీసి ఎన్డీడీబీకి పంపాం. ఇక సిట్ నివేదిక చూస్తే అన్ని రసాయనాలు, పామాయిల్‌తో నెయ్యి తయారు చేసినట్టు వెలుగు చూసింది. భగవంతుడు అంటే లెక్కలేని తనంగా వ్యవహరించారు. హైందవం పట్ల జగన్ కు విశ్వాసం లేదు. తిరుమల లడ్డూ విషయంలో దుర్మార్గం, మహాపాపం చేశారు. చరిత్రలో శ్రీవేంకటేశ్వర స్వామితో ఎవరూ ఆటలాడుకోలేదు. బ్రిటీషర్లు కూడా సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించారు. వాళ్లకంటే హీనంగా గత పాలకులు వ్యవహరించారు. నాడు లడ్డూ కల్తీకి పాల్పడిందే కాక ఇప్పుడు మళ్లీ ఎదురుదాడి చేసి, జరిగిన ఘటనను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ నివేదికలో కల్తీలేదని ఎక్కడా నిర్ధారించలేదు. కరడు గట్టిన నేరస్తులు అసత్యాన్ని ఎలా నమ్మించాలో ప్రయత్నిస్తారు. ఇప్పుడు వైసీపీ అదే పని చేస్తోంది. ఏ ల్యాబ్‌లో అయినా ఒకే తరహా నివేదిక వచ్చింది. టీటీడీ బోర్డు చైర్మన్ కు, పర్చేజ్ కమిటీకి తెలిసే ఈ నిర్ణయాలు జరిగాయి. ఇప్పుడు వాళ్లే ఎదురు దాడి చేస్తున్నారు. దౌర్జన్యం, రౌడీయిజం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. గత పాలనలో అంతర్వేది రథం తగలబెడితే, రామతీర్థంలో విగ్రహం ధ్వంసం చేస్తే చర్యలు తీసుకోకుండా తిరిగి మాపైనే ఆరోపణలు చేశారు. బూతులు తిట్టినా భరించాను. వారు ఏం చేసినా నిస్సహాయంగా మిగిలిపోవాలా? నాడు వివేకానందరెడ్డిని హత్య చేసి నాపై ఆరోపణలు చేశారు. ఇప్పుడు శ్రీవారి ప్రసాదం కల్తీ చేసి మళ్లీ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. భక్తుల విశ్వాసం, నమ్మకంపైనా దాడి చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మండిపడ్డారు.

**పరకామణి చోరీని సెటిల్మెంట్లు చేస్తారా?**

"జగన్ మోహన్ రెడ్డికి వేంకటేశ్వరస్వామిపై భక్తి ఉంటే డిక్లరేషన్ పై ఎందుకు సంతకం పెట్టలేదు.? అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా డిక్లరేషన్ పై సంతకం చేశారు. టీటీడీ నిబంధనల ప్రకారం అన్యమతస్తులు డిక్లరేషన్ పై సంతకం చేయాల్సిందే. డిక్లరేషన్ ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరించిన వ్యక్తులు మాపై నిందారోపణలు వేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన దోషులు ఎవరైనా, ప్రజల మనోభావాలతో ఆడుకున్న వారిని ఉపేక్షించే సమస్యే లేదు. మానవ సేవే..మాధవ సేవ అంటాం. అలాంటి ఆ భగవంతుడి ప్రసాదాన్నే కల్తీ చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీయడానికి కావాలనే చేసిన పనిగా మేం భావిస్తున్నాం. పామాయిల్, లాక్టిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్ లాంటి రసాయనాలు ప్రసాదంలో ఉన్నప్పుడు మహాపాపం కాదా? ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడానికి వీళ్లెవరు. ప్రశ్నిస్తే ఎదురు దాడి చేస్తారా.? ఇష్టప్రకారం చేస్తాను అనే వ్యక్తులకు ప్రజలే సమాధానం చెబుతారు. 219 ఆలయాలపై గత పాలకులు దాడి చేసి అపవిత్రం చేసే ప్రయత్నం చేశారు. శ్రీవారి పరకామణిలో చోరీ కేసులో సెటిల్మెంట్ చేసే ప్రయత్నం చేస్తారా.? ఇదెక్కడి విడ్డూరం? జరిగిన తప్పును సమర్థించేసి సెటిల్ చేయాలని ప్రయత్నం చేసే వ్యక్తులను ఏమనాలి..? నెయ్యి కల్తీ జరగలేదని సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని నివేదికలో ఎక్కడుంది..? ఏమైనా కలకన్నారా.? క్షమించరాని మహాపాపం చేశారు. ఈ మహాపాపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించలేం. ఉద్దేశపూర్వకంగానే శ్రీవేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయడానికి కుట్ర చేశారు. అన్ని నివేదికలనూ ప్రజల ముందే ఉంచుతాం. తిరుమల శ్రీవారి పవిత్రతను కాపాడుకోవటం మనందరి బాధ్యత. ఈ తరహా విషయాలను ముక్తకంఠంతో ఖండించాలి. తిరిగి ఈ తరహా మహాపచారం చేయాలంటే భయపడాలి. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని వదిలిపెట్టబోం. దోషులను కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడతాం, అదే మాధవ సేవ. ఈ అంశంపై పీఠాధిపతులలోనూ చర్చించి ముందుకు వెళ్తాం."అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**బూతులు తిడితే సహించాలా?**

ఇష్టానుసారంగా బూతులు మాట్లాడితే సహించాలా.? అసెంబ్లీలో నా కుటుంబంపై మాట్లాడిన బూతుల కారణంగా జీవితంలో తొలిసారి నేను కన్నీళ్లు పెట్టుకున్నాను. ఇప్పుడు మళ్లీ అదే తరహా నన్ను విమర్శిస్తున్నారు. బూతులు తిట్టిన వారిని వెనకేసుకొస్తున్నారు. ఇదీ వారి నైజం. నేను శ్రీ వారి భక్తుడ్ని. శ్రీ వేంకటేశ్వర స్వామి మా ఇంటి కులదైవం. 2003లో టీటీడీలో ప్రాణదానం కార్యక్రమం చేపట్టాం. శ్రీవారి కృపతోనే 23 క్లైమోర్ మైన్స్ దాడి నుంచి బయపడ్డాను. శ్రీ వేంకటేశ్వర స్వామి నాకు పునర్జన్మ ఇచ్చారు"అని సీఎం చంద్రబాబు చెప్పారు.



# అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ

**కార్మికులకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ**

**సంజీవనితో అనుసంధానించి వైద్య పరీక్షలు**

**కార్మిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం కార్మికశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలను, జీవన ప్రమాణాలను పెంచే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలు ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మిట్టల్ సహా వేర్వేరు సంస్థల సహకారంతో వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు దేశ విదేశాల్లోని ఉపాధి అవకాశాలను దక్కించుకుని అధిక ఆదాయాన్ని ఆర్జించేలా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ ను రూపొందించాలని.. వారిలో నైపుణ్యాల స్థాయిని అంచనా వేయాలని ముఖ్యమంత్రి కార్మిక శాఖకు నిర్దేశించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటా బేస్ ను అనుసంధానించటంతో పాటు కార్మికులు లేటరల్ ఎంట్రీ ద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు గణనీయంగా పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సిమ్యులేషన్ ల్యాబ్స్ సహా ఆధునిక శిక్షణ నైపుణ్యాల ద్వారా ఉత్పాదకత పెంచే అంశంపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ రంగాలకు అవసరమైన ఆధునిక పనిముట్లను కూడా కార్మికులకు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఏపీలో ఉన్న కార్మికుల్లో సాంకేతిక పరమైన నైపుణ్యాలు పెరిగితే అధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో స్కిల్డ్ లేబర్ ను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న వివిధ భారీ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కూడా మన యువతకు అవసరమని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను మైక్రో ఎంట్రప్రెన్యూర్లగానూ ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తో పాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్సలు ఆపై ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలని స్పష్టం చేశారు. గతంలో కార్మికుల సంక్షేమం కోసం కనస్ట్రక్షన్ వర్కర్ వెల్ఫేర్ ఫండ్‌ను టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కార్మికుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆ శాఖ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ మినహాయింపు

**సాగునీటి సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సాగు నీటి సంఘాలు చేసే పనులకు జీఎస్టీ లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న ఏపీని సమర్థ పాలన, నిర్దిష్ట ప్రణాళికలతో రైతు సానుకూల రాష్ట్రంగా మార్చామని స్పష్టం చేశారు. గురువారం అమరావతిలోని నేలపాడు వద్ద ఉన్న పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన నీరు-ప్రగతి, జల హారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా సమావేశ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ...."మన జీవన విధానంలో నీరు చాలా ముఖ్యం. రాయలసీమలో ఊట కాల్వలు ఉండేవి. వాటిలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు పండేవి. కాలక్రమంలో నీటిపై నిర్లక్ష్యంతో సమస్యలు వచ్చాయి. సీమ ఎడారిగా మారుతుందని చాలామంది అనేవారు. సీమను రతనాల సీమ చేయాలని ఎన్టీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి నాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నీరు-చెట్టు వంటి కార్యక్రమాలు చేపట్టాం. భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు సహా అనేక కార్యక్రమాలు చేపట్టాం. దేశంలోనే తక్కువ వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లాగా ఉన్న అనంతపురం నేడు పండ్ల తోటల వనంగా మారిందంటే అందుకు ప్రభుత్వ దూరదృష్టే కారణం. ఒక్క ఏడాదిలోనే 10 లక్షల ఇంకుడు గుంతలు తవ్వాం. మైక్రో ఇరిగేషన్ కింద 90 శాతం సబ్సిడీ ఇచ్చి పండ్ల తోటలకు శ్రీకారం చుట్టాం. రాయలసీమను రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది. భవిష్యత్ లో సీమకు బంగారు భవిష్యత్ ఉంటుంది. హార్టికల్చర్ పై శ్రద్ధ పెట్టాం. నీటిని మనం సమర్థవంతంగా ఉపయోగించుకుంటే కరువు అనే మాటే వినపడదు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలి. పరిగెత్తే నీటిని నడిపించాలి. నడిచే నీటిని నిలబెట్టాలి. నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి. ఒకప్పుడు సీమ అంటే నీరు లేని ప్రాంతం. ఇప్పుడు కోస్తాంధ్రతో పోటీ పడి నీటి వృద్ధి చెందుతోంది."అని సీఎం చెప్పారు.

ప్రతి ఎకరాకు నీరివ్వడమే నిజమైన జల హారతి

నదుల అనుసంధానం జరిగి, ప్రతి ఎకరాకు నీరు ఇవ్వగలిగితే అదే నిజమైన జల హారతి. 2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. సాగునీటిపైనే రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. వ్యవసాయానికి 900 టీఎంసీలు, పరిశ్రమలకు 40 టీఎంసీలు, తాగు నీటి కోసం 200 టీఎంసీల నీరు అవసరం. ప్రతీ ఏటా 1300 టీఎంసీల నీటితో మన రాష్ట్ర అవసరాలు తీరతాయి. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయి. వీటన్నిటిలో 1300 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలం. ఈ ఏడాది 862 టీఎంసీల నీళ్లు మన జలాశయాల్లో ఉంది. మన ప్రాజెక్టులను ఈ ఏడాది గరిష్టంగా 91 శాతం మేర నింపాం. ప్రస్తుతం మన జలాశయాల్లో రూ. 846 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయి. ఏపీ జీవ నాడి పోలవరాన్ని గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసింది. దుర్మార్గపు పాలనలో నిర్లక్ష్యం వల్ల డయాఫ్రాం వాల్ దెబ్బతిని అదనంగా రూ.1000 కోట్లు ఖర్చు అయ్యింది. సమయం కూడా వృథా అయ్యింది.కేంద్ర ప్రభుత్వ సహకారంతో 2027 జూన్ కంటే ముందే పోలవరం కల సాకారమై జాతికి అంకితం చేస్తాం. పోలవరం పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతాం. పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాం. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ మార్చి లోగా పూర్తి చేసి అనకాపల్లి, విశాఖకు నీరు అందిస్తాం. తారక రామ తీర్థసాగర్ సహా అన్ని ప్రాజెక్టులు రాబోయే మూడేళ్లలో పూర్తి చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. గోదావరి నీళ్లు వంశ ధారకు అనుసంధానం చేస్తాం. పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్ కు తీసుకెళ్తాం. గత పాలకులు వెలిగొండ పూర్తి చేసినట్టు భ్రమ కల్పించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్టును పూర్తి చేసి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

రాయలసీమ ఎత్తిపోతలతో మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నాలు

"ఈ ఏడాది గోదావరి నుంచి 5000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయింది. 200 టీఎంసీల వరద జలాలు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకొస్తాం. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మిస్తుంటే మేము ఏనాడు అడ్డు చెప్పలేదు. ఇదే తరహా స్పందనను తెలంగాణ నుంచి కోరుకుంటున్నాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు చిత్తూరు, మడకశిరకు తీసుకొచ్చాం. రాష్ట్రంలోని అన్ని చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయి. అప్పుడు కరువు అనే మాట వినపడదు. మొన్నటి వరకూ ఇంజనీర్లే ప్రణాళికలు తయారు చేసేవారు. నేడు మన సాగునీటి సంఘాల అధ్యక్షులు ఇంజనీర్లు కావాలి. వినూత్న ఆలోచనలతో నీటి సమస్యలు పరిష్కారం చేయాలి. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ చేసి మహాపాపం చేశారు. ఘోర అపచారం చేశారు. రసాయనాలతో నెయ్యి తయారు చేసి ప్రసాదంలో వినియోగించారని తేలింది. వారు చేసిన అపచారం క్షమార్హం కాదు. కూటమి అధికారంలోకి వచ్చాక 20 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ప్రధాని మోదీ, మిత్రుడు పవన్ కళ్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. ఇతరులపై బురద చల్లటం వైసీపీకి అలవాటైంది అని ధ్వజమెత్తారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677



**మన నీరు - మన భవిష్యత్తు కార్యక్రమానికి ఆగిరిపల్లి నుంచి భారీగా తరలింపు**

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

అమరావతిలో గురువారం నిర్వహించిన "మన నీరు - మన భవిష్యత్తు" కార్యక్రమానికి ఆగిరిపల్లి గ్రామం నుంచి అధిక సంఖ్యలో నీటి సంఘాల నాయకులు బస్సుల ద్వారా తరలి వెళ్లారు. ముందుగా ఆగిరిపల్లి బస్టాండ్ వద్ద బయలుదేరిన బస్సును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మైనర్ ఇరిగేషన్ ఏఈఈ జి.రాజు, మండల తహసిల్దార్ పి.ఎన్.వి.ప్రసాద్, ఆర్ఐ యూనస్, వీఆర్వో పుష్ప, లక్ష్మీ తేజ, ఎర్ర వెంకట శ్రీనివాసరావు, కొత్త ఈదర సర్పంచి బెక్కం గోపి(రాజ గోపాల్) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పాత్రికేయవృత్తి

## రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

పాత్రికేయ వృత్తి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి లాంటిదని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం గాయత్రి రిసార్ట్స్ లో గురువారం జరిగిన పోలవరం జర్నలిస్ట్ యూనియన్ ప్రథమ సమావేశానికి బొరగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తుందని కితాబుని ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే కీలక బాధ్యత మీడియా భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టులు తమకు ఎదురయ్యే సమస్యలను ఐకమత్యంగా ఎదుర్కోవడానికి జర్నలిస్ట్ యూనియన్ల అవసరం ఉందన్నారు. విశ్వ విజేత ఎడిటర్ మధ్యాహ్నపు శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము లాంటిదని, ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ విధి నిర్వహణ చేయవలసి ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి సమాజం నుండి జర్నలిస్టులకు సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ సమావేశంలో పోలవరం జర్నలిస్ట్ యూనియన్ కు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పోలవరం జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షునిగా వంకే వీరబాబు, ఉపాధ్యక్షునిగా మొడియం ప్రసాద్, కార్యదర్శిగా నూకల క్రాంతినాథ్, కోశాధికారిగా బదిరెడ్డి బాబి, సంయుక్త కార్యదర్శులుగా చింతపల్లి వెంకటేశ్వరావు, మన్నే




దుర్గ, ప్రచార కార్యదర్శిగా కడిమి సాయి, కార్యవర్గ సభ్యులు ముచ్చిక శివ, కొణతాల సురేష్, బొంతు రాంబాబు,కూరాకుల రామాంజనేయులు, పసుపులేటి అనిల్, బత్తుల వెంకటేశ్వర్లు,ప్రేమ్ నాయుడు లను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన అధ్యక్షుడు గుణపర్తి చిన్ని, టిడిపి అధ్యక్షుడు మంగిన వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టర్ మామిడిపల్లి స్వాతి, చిర్రి సురేంద్ర, తదితరులు హాజరయ్యారు.

# ఎలుకల నివారణకు సమర్ధవంతమైన సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

## ఎలుకల నివారణకు సమర్ధవంతమైన సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

ప్రజా ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం గురువారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రబా రాజా హాజరవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి ఏ వి రాజేష్ మాట్లాడుతూ ఎలుకల నివారణకు ఎలుకలను సమర్ధవంతముగా నివారించుటకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఓర్పుల సత్య ప్రభ అన్నారు. ప్రస్తుతము కాకినాడ జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్రోమోడయోలోన్ మందును ఉచితంగా సరఫరా చేయుచున్నారు. హెక్టారుకు 10 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును వాడాలని . 100 గ్రాముల విషపు ఎర తయారీకి 2 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును 96 గ్రాముల నూకలు, 2 గ్రాముల నూనె కలిపి సజీవ బొరియకు 10 గ్రాముల చొప్పున పొట్లాలు (బూంది పొట్లాలలాగా) పెట్టాలి. రైతులకు మందు మిశ్రమం తయారీ విధానం గూర్చి డెమో రూపంలో వ్యవసాయ శాఖ అధికారులు వివరించడం జరిగింది.



అనంతరం శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా తయారు చేసిన విషపు ఎర పొట్లాలను రైతులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) గ్రామ సర్పంచ్ చంద్రలేఖ రాజా చౌదరి చిక్కాల లక్ష్మణరావు లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ అర్బన్ టీడీపీ నాయకులు బోదిరెడ్డి గోపిటీడీపీ నాయకులు పెంటకోట శ్రీధర్ నూకతాటి ఈశ్వరరావు వడ్డి నాగదుర్గ గ్రామ పెద్దలు, రైతు సేవా కేంద్ర సిబ్బంది జి .నానిబాబు, ఎం.రాజకుమార్ మరియు అధిక మొత్తంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# తిరుమల లడ్డు పవిత్రతపై రాజకీయం కాదు - భక్తుల విశ్వాసాల ప్రశ్న

## ముత్యాల బాబ్జి

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డు పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఇది రాజకీయ అంశం కాదని దేశవ్యాప్తంగా కోట్లాది భక్తుల విశ్వాసాలకు సంబంధించిన అంశమని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి స్పష్టం చేశారు. లడ్డులో జంతు కొవ్వు కలిసిందా, నెయ్యి కల్తీ జరిగిందా అన్నదానికన్నా ముందు, ఆవు పాల నుంచి తీసిన స్వచ్ఛమైన నెయ్యినే ఉపయోగించారా లేదా అన్నదే అసలు ప్రశ్న అని అన్నారు. శతాబ్దాలుగా తిరుమల లడ్డు తయారీలో శనగ పిండి, చక్కెర, ఆవు నెయ్యి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం వంటివే వినియోగిస్తున్నారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆవు నెయ్యి ధర చెల్లిస్తూ కూడా సింథటిక్ ఆయిల్, పామాయిల్ ఎందుకు కలపాల్సి వచ్చిందో ముందుగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వికృత ఆలోచన వెనుక పాత్రధారులు, సూత్రధారులు ఎవరో బయటకు రావాలని, 2022లోనే కల్తీ విషయం



తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బ్లాక్‌లిస్టులో ఉన్న డెయిరీని చివరి వరకు కొనసాగించడమే కాక, ఎన్నేళ్లపాటు నిరాటంకంగా కల్తీ జరిగేందుకు అవకాశం కల్పించారని విమర్శించారు. ఇది కేవలం రూ.240 కోట్ల కుంభకోణం మాత్రమే కాదని, స్వామివారి భక్తుల మనోభావాలపై జరిగిన తీవ్రమైన దాడిగా ఆయన అభివర్ణించారు. 2019 నుంచే కల్తీ ప్రారంభమై లడ్డు రుచి, నాణ్యత దెబ్బతిన్నాయని, నిబంధనలు మార్చి, ల్యాబ్ రిపోర్టులు మేనేజ్ చేసి తక్కువ ధర టెండర్ల ద్వారా ఈ అక్రమం జరిగిందని ఆరోపించారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా తమ తప్పులను ఒప్పుకుని, స్వామివారి ముందు క్షమాపణ చెప్పి, చట్టప్రకారం శిక్షలు అనుభవించాలని ముత్యాల బాబ్జి డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పథకం కొనసాగించాలి



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి వ్యవసాయ కార్మికుల వలసలను నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు సత్తు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో బి. భార్గవి, ఏపీఓ ఖాజావలికి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జహంగీర్ బాషా, అర్జున్‌రావు, మోహన్‌రావు, సుశీల, మరియమ్మ, శకుంతల దేవి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్లు మంటలను అగ్నిమాపక సిబ్బంది.



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని చూచిరేవుల గూడెం పంచాయతీ పరిధిలో గల యుపిఎస్ స్కూల్ సమీపంలోని తాటి చెట్లు ఎవరో తెలియని వ్యక్తి నిప్పు అంటించడంతో ఆ చెట్లు అమాంతం మంటలు చెలరేగి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైపు వెళుతూ ఉంటే పక్కనే ఉన్న స్కూల్ పిల్లలు అది గమనించి వారికి అందిన గిన్నెలు బకెట్లతో నీళ్లను చల్లి కొంత అదుపు చేయగలిగారు ఈ లోగా అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

నేటి బాలలే రేపటి పౌరులు సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత బాల బాలికలపై ఉందని ఇంటర్నేషనల్ నిమ్ బుల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ విజయ మోహన్ రావు పేర్కొన్నారు గురువారం నేషనల్ నిమ్బుల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో కుక్కునూరు మండలంలోని ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల ,చీరవల్లి జడ్పీ హైస్కూల్ నందు, రాజీవ్ నగర్ జడ్పీ హైస్కూల్ లో ,సే డ్రగ్స్ ,నో టు సే కరప్షన్ అనే అంశాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు .అన్ని ప్రాంతాలవారీగా విద్యావంతులు ఆసక్తి




కలిగినటువంటి యువకులు ఆయా శాఖ వారు సహకరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేసినారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ బాల్యం నుంచే విద్యార్థులు ఈ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అందుకే ఇటువంటి కార్యక్రమాలను చేపట్టినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడితే వచ్చే దుష్ప్రయోజనాలు గురించి ఆయన విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ బి నాగేశ్వరరావు ఏలూరు జిల్లా చీఫ్ అడ్వైజర్ మంత్రి గోపాలకృష్ణ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బి తరుణ్ మునగాల సాయి కే సాంబశివరావు రాజీవ్ నగర్ హెచ్ఎం, కుకునూరు బాలికల ఆశ్రమం పాఠశాల హెచ్ఎం మంగమ్మ చీరవల్లి హై స్కూల్ హెచ్ఎం రాధా తదితరులు పాల్గొన్నారు

# జీజీహెచ్‌లో బి ఈ జి ఎన్ ఎం నర్సింగ్ పరీక్షలు ప్రారంభం

- మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- జిజి హెచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రి (జీజీహెచ్), రాజమహేంద్రవరం నందు బి ఈ జి ఎన్ ఎం నర్సింగ్ పరీక్షలు ఫిబ్రవరి 5వ తేదీన ప్రారంభమయ్యాయని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా పివివి సత్యనారాయణ



తెలిపారు.ఈ పరీక్షలు ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగ నున్నాయన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలోని సుమారు 20 ప్రైవేటు నర్సింగ్ కాలేజీలకు చెందిన దాదాపు 900 మంది నర్సింగ్ విద్యార్థులు (ఫస్ట్, సెకండ్ ఓ థర్డ్ ఇయర్) హాజరవు తున్నారని పేర్కొన్నారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌కు ఎలాంటి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మొత్తం పరీక్షల నిర్వహణ పరీక్షల సూపరింటెండెంట్ పి.వి.వి. సత్యనారాయణ పర్యవేక్షణలో జరుగుతున్నట్లు తెలిపారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సిఐ గోపాలకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ అన్నారు. సెల్ ఫోన్ లో డబ్బులు వస్తాయని అకౌంట్ నెంబరు, ఆధార్ కార్డు, ఓటీపీ నెంబర్ చెప్పాలని కొంతమంది సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలోని డబ్బులను కొల్లగొడతారని వారి పట్ల అప్రమత్తంగా ఉండి, ఏమైనా జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే



మహిళలపై జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, భద్రతా నియమాలు తెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కుమ్మూరు గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు

## అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన - అధికారుల మౌనంపై విమర్శలు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని బొద్దనపల్లి, ఈదర, సింగన్నగూడెం గ్రామాల శివార్లలో అక్రమ ఇటుక బట్టీలు యథేచ్ఛగా కొనసాగుతుండటంతో జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ లేబర్ లైసెన్సులు, మైనింగ్ అనుమతులు లేకుండానే ఇటుక తయారీ జరుగుతుండగా, అక్రమ మట్టి తవ్వకం, తరలింపులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ శాఖ అనుమతులు లేకుండా అడవుల నుంచి కర్రలు, ఇంధన సామగ్రిని భారీగా తరలించి బట్టీల్లో వినియోగిస్తున్నట్లు సమాచారం, దీంతో అటవీ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇటుకల విక్రయాల్లో జీఎస్టీ సహా ప్రభుత్వ సుంకాలు చెల్లించకుండా వ్యాపారం సాగుతుండటంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్, అటవీ, లేబర్ శాఖల నుంచి చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రతా చర్యలు లేకపోవడం వల్ల వారి ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశాలున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా అక్రమ వ్యాపారులు నిర్భయంగా కార్యకలాపాలు సాగిస్తుండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.




## మండవ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామ పశు వైద్యశాల ఆవరణలో మండవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండవ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ బెల్లం సుబ్బారావు, నూజివీడు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ జి. రమేష్, నూజివీడు ప్రాంతీయ అశోక్ పశు వైద్యశాల సహాయక సంచాలకులు డాక్టర్ కె. నరసింహారావు హాజరయ్యారు. శిబిరంలో ఆగిరిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ సి. హనుమంతరావు పశువులను పరీక్షించి రైతులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మొత్తం 70 గేదెలకు, 7శీశీ గొర్రెలు-మేకలకు డీ-వార్మింగ్ మందులు పంపిణీ చేశారు. గ్రామీణ రైతుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న మండవ ఫౌండేషన్ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో పశు పోషక రైతులకు అండగా నిలుస్తున్న మండవ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది పాల్గొని సేవలందించారు.

## చింతూరు తెలుగుదేశం పార్టీమండల కమిటీ సభ్యులు ప్రకటన.

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశానుసారం రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి సూచనలతో గురువారం ఈ క్రింది కమిటీలను ప్రకటించడం అయినది. మండల ప్రధాన కార్యదర్శి గా మల్లెల వెంకటేశ్వరరావు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తుర్రం చిన్న ముత్తయ్య. ప్రధాన కార్యదర్శి కరణం లక్ష్మయ్య. తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగ మంగవేణి. ప్రధాన కార్యదర్శి పోడియం సావిత్రి. బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీరామ్. ప్రధాన కార్యదర్శి జటపాటి అంజి. మండల తెలుగు యువత అధ్యక్షులు మహమ్మద్ రియాజ్, ప్రధాన కార్యదర్శిగా నాగ జగదీష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జాఫర్, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ జి ఆజంలను అధికారికంగా చింతూరు టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ప్రకటించడమైనది.

## పాత్రికేయులు ను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

హార్ట్ ఎటాక్‌తో బాధపడుతు అమలాపురంలోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఉప్పల గుప్తం అమలాపురం మండలం సీనియర్ పాత్రికేయులు వాకపల్లి వెంకన్న (లాడెన్) పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ అనురాధ వెంట మోటూరి సత్యం కాపు , అంబికా శ్రీను అమలాపురం ప్రజాభూమి స్టాప్ రిపోర్టర్ మిత్రా తదితరులు ఉన్నారు.



## రామచంద్రపురం ఎంఈఓ గా ఎం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

పదవ తరగతి ఎస్ ఎ 1 పరీక్ష పేపర్ లీకైన కారణంగా సస్పెండ్ అయి 13 నెలలుగా విధులకు ఆయన దూరమయ్యారు. కాగా తిరిగి రామచంద్రపురం అదే పోస్ట్ లో ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఎపియుఎస్)అభినందనలు తెలియజేసింది. దుస్సాలువా పుష్పగుచ్చాలతో సత్కరించి ఎపియుఎస్ డైరీ, క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి యుఎస్ జిల్లా అధ్యక్షుడు వాడ్రేవు శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలిశెట్టి మూర్తి, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాకినీడి సత్యనారాయణ, రేఖ రామలక్ష్మి, సిహెచ్ ముత్తయ్య, కవల వీరన్న, మణికంత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.